మ్యాగజైన్
నెట్ వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 358, పేజీలు : 10+6 వెల : 6.50

**సింధు జలాల ఒప్పందం సవరిద్దాం**
**పాక్ భారత్ నోటీసు**

**మహారాష్ట్ర గవర్నర్‌గా కెప్టెన్ అమరేంద్ర సింగ్!**

## బహుభాషా నటి జమున కన్నుమూత



**హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** అలనాటి సినీనటి జమున (86) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. తెలుగుతో సహా ఎన్నో దక్షిణాది భాషల్లో నటించిన ఆమె మరణంతో టాలీవుడ్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో ఆమె నటించారు. 1936 ఆగస్టు 30న హంపిలో జమున జన్మించారు. ఆమె తండ్రి పేరు నిప్పణి శ్రీనివాసరావు, తల్లి కౌసల్యాదేవి, సినిమాల్లోకి రాకముందు ఆమె పేరు జానాభాయి. జ్యోతిషుల సూచనతో ఆమె తల్లిదండ్రులు జమునకు పేరు మార్చారు. గుంటూరులోని దుగ్గిరాల బాలికల పాఠశాలలో ఆమె చదువుకున్నారు. తల్లి దగ్గరే గాత్ర సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. 1965లో జూలూరి రమణారావును జమున వివాహం చేసుకున్నారు. ఆయన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జమున రమణారావు దంపతులకు కుమారుడు వంశీకృష్ణ, కూతురు స్రవంతి ఉన్నారు. 2014 నవంబరు 10లో రమణారావు గుండెపోటుతో మరణించారు. కాగా, ఖిల్జీరాజుపతనం' నాటకంలోని ఓ పాత్రకు సీనియర్ నటుడు జగ్గయ్య ఆమెను ఎంపిక చేశారు. 'మా భూమి' నాటకం చూసి డాక్టర్ గరికిపాటి రాజారావు ఆమెకు మొదటి సినీ అవకాశాన్నిచ్చారు. అలా జమున మొదటిసారి 1952లో విడుదలైన 'పుట్టిల్లు' సినిమా కోసం పనిచేశారు. ఈ సినిమాతోనే ఆమె సినీ ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. గడుసైన పాత్రలు, ముఖ్యంగా సత్యభామ పాత్రకు కేరాఫ్ అడ్రస్‌గా ఆమె నిలిచారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీ రంగారావు, జగ్గయ్య, కృష్ణ సహా పలువురు దిగ్గజ నటులతో ఆమె నటించి సినీ ప్రియులను అలరించారు. అలా అంచలంచెలుగా ఎదిగి తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో కలిపి ఆమె 198 సినిమాల్లో నటించారు. 2008లో ఎన్టీఆర్ నేషనల్ అవార్డును అందుకున్నారు. 1964, 1968లో ఉత్తమ సహాయ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డులు గెలుపొందారు. నటిగానే కాకుండా రాజకీయాల్లోనూ జమున రాణించారు. జమున 1980లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున రాజమహేంద్రవరం నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజకీయాల నుండి తప్పుకున్నా..1990లో భారతీయ జనతా పార్టీ తరపున ప్రచారం చేశారు.

**ముగిసిన అంత్యక్రియలు:** సినీనటి జమున అంత్యక్రియలు అభిమానుల అశ్రునయనాల మధ్య శుక్రవారం ముగిశాయి. ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానంలో ఆమె అంత్యక్రియలు పూర్తయ్యాయి. ≫2



మొబైల్ యాప్‌ను ప్రారంభిస్తున్న వైవి. ఇఒ

## భక్తుల చేతిలోనే వెంకన్న దర్శనం

2లో

# మార్చి 1 నుంచి ఫ్యామిలీ డాక్టర్

గోరుముద్దలో రాగి మాల్ట్ పంపిణీ

ఉద్దానంలో రూ.700కోట్లు, పాలకొండలో రూ.265కోట్లు కిడ్నీ వ్యాధుల నివారణకు వ్యయం

పేపరు రహిత వైద్యసేవలకు ఐదు అవార్డులు అందుకున్న అధికారులకు అభినందనలు: సిఎం జగన్



పేపరు రహిత వైద్యసేవలకు జాతీయ అవార్డు అందుకున్న వైద్యఆరోగ్యశాఖాధికారులను అభినందిస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి రజని

**విజయవాడ, జనవరి27ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం వైద్య రంగంలో చేపట్టిన మార్పులు, సదుపాయాలపట్ల జాతీయ స్థాయిలో ఆసక్తి వ్యక్తమవుతుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం కచ్చిమైన ప్రణాళికతో అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారన్నారు. మనం అనుకున్నట్లుగానే కుటుంబ వైద్యవిధానం పద్ధతి పైలెట్ ప్రాజెక్ట్‌గా గుర్తింపు వచ్చిందన్నారు. ఇక మార్చి నుంచి ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకంతో పాటుగా మార్చి నుంచే విద్యార్థులు గోరుముద్దలో భాగంగా రాగి మాల్ట్‌ను వారానికి మూడు సార్లు అందజేస్తామన్నారు. ఇప్పటికే ఉన్న టీచింగ్ ఆస్పత్రులతో సహా కొత్తగా నిర్మిస్తున్న అన్ని బోధనాస్పత్రుల్లో క్యాన్సర్ నివారణ పరికరాలు, చికిత్సలతో పాటుగా క్యాథ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తారు. మార్చి 1 నుంచే ప్రతి ఆస్పత్రిని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు, గోరుముద్దలో రాగిమాల్ట్ ఇచ్చే అంశంపై ఎఎంఎల్, ఎంఎల్‌సీ, ఇతర ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధుల నియంత్రణకు చర్యలు పూర్తయ్యాయన్నారు. ఇందుకు రూ.700కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పలాస నిర్మిస్తున్న కిడ్నీ రిసెర్చ్ సెంటర్, 200 పడకల ≫2

# మమ్మల్ని ఆపలేరు, అడ్డొస్తే తొక్కేస్తాం



శుక్రవారం కుప్పం బహిరంగసభలో ప్రసంగిస్తున్న నారా లోకేష్, సభకు హాజరైన నేతలు, కార్యకర్తలు

వారాహి ఆగదు.. యువగళం ఆగదు

యువత కోసం ప్రత్యేక మేనిఫెస్టో

యేటా డిఎస్సీ నిర్వహిస్తాం

అధికారంలోకి వస్తే రాయలసీమ రైతులకు ఉచిత డ్రిప్

కుప్పం బహిరంగసభలో నారా లోకేష్

**కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త:** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన సిఎం జగన్‌రెడ్డి, జాదూరెడ్డి అని ఆయన రాష్ట్రాన్ని నాశనంచేశారని తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ≫2

MARUTI SUZUKI ARENA

MAKE A FRESH START
WITH NEW EXPERIENCES
Take home your favorite Maruti Suzuki Arena car with exciting new offers



BIG SAVINGS
ALTO ₹61 100*
CELERIO ₹60 100*
S-PRESSO ₹70 100*
ALTO K10 ₹73 100*
WAGONR ₹53 100*

Scan to know more.
SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
▸ Pre-approved loans ▸ Multiple financiers
▸ Custom generated loans ▸ Loan status tracking

ALTO S-PRESSO WAGONR CELERIO ALTO K10

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. *Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above shown offers are applicable on MY-2022 models only. Above offers are valid till 31st January 2023.

28-01Pg2exHMNWJQE:Layout 1 1/28/23 12:38 AM Page 1






నటుడు తారకరత్నను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం. పక్కన తారకరత్న (ఫైల్)

## లోకేష్ పాదయాత్రలో తారకరత్నకు గుండెపోటు

### కుప్పం పిఇఎస్‌లో ఏంజియోగ్రామ్, చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలింపు

**కుప్పంరూరల్, జనవరి 27 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో సినీ నటుడు నందమూరి తారకరత్న గుండెపోటుకు గురయ్యారు. హుటాహుటిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, దేశం శ్రేణులు కెసి ఆస్పత్రికి తరలించగా అక్కడ ప్రాథమిక వైద్యం అనంతరం కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో ఏంజియోగ్రామ్ చికిత్స అత్యవసరంగా చేసి స్టంట్ ఏర్పాటుచేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా శుక్రవారం ఉదయం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నటుడు నందమూరి తారకరత్నలు స్థానిక శ్రీ వరదరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలుల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ నుంచి స్థానికంగా ఉన్న మసీదుకు చేరుకుని ప్రార్థనలు చేసి బయటకు వచ్చారు. ఈసమయంలో తోపులాట జరగడంతో పాటు ఒక్కసారిగా తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురై కింద పడ్డారు. ఇది గమనించిన బాలకృష్ణ, స్థానిక నేతలు తారకరత్నను కెసి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే తారకరత్న స్పృహ కోల్పోయి ఉన్నారు. అక్కడ ఎంఎంటి చికిత్స నిర్వహించిన అనంతరం హుటాహుటిన పిఇఎస్ వైద్య కళాశాలకు తరలించారు. అక్కడ ఏంజియోగ్రామ్ చికిత్సనిర్వహించారు. కాగా తారకరత్న గుండెపోటుకు గురైన విషయం తెలుసుకున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఫోన్‌లో బాలకృష్ణతో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించాలని సూచించారు. కాగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తారకరత్న కోలుకుంటున్నాడని గుండెలో ఎడమవైపు 90శాతం రక్తనాళాలు బ్లాక్ అయినట్లు వైద్యులు తెలిపారన్నారు. మరింత మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలి

### పరీక్షాపే చర్చా వేదికలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 27: సమాజం నుంచి వచ్చే ఒత్తిడి దృష్టిలోపెట్టుకుని తల్లిదండ్రులు పిల్లలపై భారీ అంచనాలుపెట్టుకుంటే అది పెద్ద సమస్య అని మేం రాజకీయాల్లో ఉన్నాయని, విజయం కోసం మాపై కూడా భారీ స్థాయిలో ఒత్తిడి ఉంటుందని అయితే లక్ష్యసాధనలో విద్యార్థులు ఒత్తిడిని దూరంచేసుకోవాలని ప్రధానిమోడీ పేర్కొన్నారు. శుక్రవారం పరీక్షాపే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఐదవ ఢిల్లీలోని తల్కటోరా ఇండోర్ స్టేడియం వేదికగా నిలిచింది. విద్యార్థులతో సమయపాలనపై ఎక్కువ మాట్లాడారు. రోజూ ఇంట్లో అమ్మనుచూస్తే సమయపాలన ఎలా నిర్వహించుకోవాలో మనకు తెలుస్తున్నారు. ఇక ఈ కార్యక్రమంపై ఇంతకుముందు ప్రధాని తన ట్విట్టర్‌లో స్పందించారు. ఈరోజు ఇలా చిన్నారులమధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఒక క్రికెటర్‌మైదానంలోకి వెళ్లాక గ్యాలరీలో ఉన్న ప్రేక్షకులపై కాకుండా బంతిపైనే దృష్టిపెడతాడు. మనం మన సామర్థ్యాన్ని అర్థంచేసుకోవాలని, ఎప్పుడూ లక్ష్యం సాధించే దిశగానే ఫోకస్ ఉండాలన్నారు. ఇక్కడ మీకు మన అమ్మలపైనే చెప్పాల్సి ఉందన్నారు. రోజూ అమ్మ తన ఇంట్లోచేసే పనిని భారంగా భావించదని మీ అమ్మను గమనిస్తే సమయాన్ని ఎలా సమర్థవంతంగా వాడుకోవాలో మీకు అర్థమవుతుందని ఇంటినుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. జీవితంలో షార్ట్‌కట్స్ వెతుక్కోకూడదని తమ సృజనను పరీక్షల్లో చీటింగ్‌కోసం వాడుతుంటారని, అదే సమయాన్ని మంచి మార్గంలోపెడితే వారు గొప్ప విజయాలేసాధిస్తారన్నారు.

## మార్చి1 నుంచి ఫ్యామిలీ డాక్టర్

≫ ఆస్పత్రికి అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. పాలకొండ కూడా మరో కిడ్నీ సమస్యల పరిష్కారానికి రూ.265 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్లు స్థాయి వరకు కూడా ట్యాబులు/సెల్ ఫోన్లు ఇవ్వాలన్నారు.ఇందులో ఆరోగ్యశాఖకు సంబంధించిన అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్,ఆరోగ్యశ్రీ సహా వివిధ కార్యక్రమాలకు సంబంధించి యాప్‌లో ఉండాలన్నారు.ఆరోగ్యశ్రీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో జరిగిన ఏవైనా తప్పులుంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు.డయాలసిస్ రోగులకు 108 అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పేపర్ రహిత వైద్యసేవలకుగాను జాతీయస్థాయిలో ఐదు అవార్డులను గెలుచుకున్న వైద్యఆరోగ్యశాఖ అధికారులను సీఎం జగన్ అభినందించారు..అక్టోబరు21 నుంచి రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పథకం అమలును సీఎం జగన్ సమీక్షించారు.ఇప్పటి వరకు ఈ పైలెట్ ప్రాజెక్టుపరంగా సాధించిన ప్రగతి నివేదికను అడిగి తీసుకున్నారు.26జిల్లాల్లో,నెలరోజుల్లో వ్యవధిలో 7166 విలేజ్ క్లినిక్‌లో రెండు సార్లు చొప్పున,2866 విలేజ్ క్లినిక్‌లలో ఒక సారి చొప్పున ఫ్యామిలీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ది చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడికక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.భారతిసహా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న క్యాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.మన రాష్ట్రంలోను క్యాన్సర్ మరణాలు అధికంగా ఉన్నాయన్నారు.ఒక్క 2020లోనే 34వేలమంది క్యాన్సర్ మరణాలు సంభవించాయన్నారు. విలేజ్ క్లినిక్ నుంచి క్యాన్సర్‌ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు.విశాఖ,తిరుపతి,గుంటూరులో క్యాన్సర్ నివారణకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలన్నారు. ఈ నెలాఖరు నాటికి 104 సంచార వైద్యవాహనాలు మరో260 అందుబాటులోకి వస్తాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో 7,86,226 మందికి సేవలను అందించినట్లు అధికారులు సీఎంకు వెల్లడించారు.హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారిని 1,78,387 మందిని గుర్తించామన్నారు.1,25,948 మంది మధుమేహంతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు సంబంధించిన పర్యవేక్షణ కోసం సమర్థవంతంగా ఉండాలన్నారు.రాష్ట్ర,జిల్లా,అసెంబ్లీ, మండల స్థాయిలో ఈ అధికార యంత్రాంగానికి సంబంధించి అధికారులుండాలన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఉండాలన్నారు.ఆరోగ్యరంగంలో ఏలాంటి ఫిర్యాదైనా 104 ద్వారా స్వీకరించాలన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌కు సంబంధించిన సమగ్ర సమాచారం ఎఎన్ఎం,ఆశావర్కర్ల దగ్గర అందుబాటులో ఉండాలన్నారు.ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచికిత్సల సంఖ్య 1059గా ఉంది. జనవరి 2020లో 2059కి పెంచుతూ సీఎం జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.వైద్యం ఖర్చు రూ.1000కుమించితే ఆ బిల్లులను ఆరోగ్యశ్రీ పరిధిలో తెల్చుకుని నిర్ణయించారు. ఆస్పత్రుల్లో నాడు, నేడు కార్యక్రమం కింద మరుల చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పైలెట్‌ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్నామన్నారు. విలేజ్ క్లినిక్‌లో మందులకు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో విలేజ్ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. ఆస్పత్రుల్లో జరిగే ఏ ప్రసవమైనా తక్షణ రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇవ్వాలన్నారు.సహజ ప్రసవమైనా,సిజేరియన్‌నా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు.రక్తహీనత సమస్య ఉన్న యువతులు.బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్‌లెట్లు ఇస్తామన్నారు.ఈ సమీక్షా సమావేశానికి వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్, ఏపీఎంఎస్ఐడీసీ అండ్ ఎండీ డి,మురళీధర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరీంద్ర ప్రసాద్,ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబశివరెడ్డి, ఏపీఎంఎస్ఐడీ డాక్టర్ బి.చంద్రశేఖరరెడ్డి, ఆరి ్దకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, వైద్యఆరోగ్యశాఖ సీఇవో రవిశంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



శుక్రవారం జమున భౌతిక కాయానికి అంతిమసంస్కారాలు నిర్వహిస్తున్న కుమార్తె స్రవంతి

## బహుభాషా నటి జమున కన్నుమూత

≫ జమున కుమార్తె స్రవంతి ఆమెకు దహన సంస్కారాలు నిర్వహించారు. హిందూ సంప్రదాయాలను అనుకరిస్తూ ఆమె తల్లి చితికి నిప్పు అంటించారు. జమున కుమారుడు వంశీకృష్ణ విదేశాల్లో ఉండటంతో రావడానికి ఆలస్యం అవుతుందని తెలియడంతో కుమార్తె స్రసంతి దహన సంస్కారాలు నిర్వహించారు. 'మా' అసోసియేషన్ సభ్యులు మాదాల రవి, కరాటే కల్యాణి, జీవిత తదితరులు అంత్యక్రియలకు హాజరయ్యారు. మంత్రి రోజా కూడా చివరి క్షణంలో వచ్చి నివాళులు అలర్పించారు.

### జమున మృతిపై సినీ ప్రముఖుల సంతాపం...

జమున మరణవార్త తెలిసిన పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమెతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆ నటిని గుర్తుచేసుకున్నారు.ప్రముఖ సినీనటుడు చిరంజీవి తన సంతాప సందేశంలో..'జమున స్వర్గస్తులయ్యారనే వార్త ఎంతో విచారకరం. ఆవిడ బహుభాషా నటి. మాతృభాష కన్నడం అయినా ఎన్నో విజయవంతమైన చిత్రాలతో తెలుగు వారి మనసుల్లో చెరగని ముద్ర వేశారు. మహానటి సావిత్రి గారితో ఆవిడ అనుబంధం ఎంతో గొప్పది. ఆవిడ కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం' అంటూ తెలియజేశారు.

### తెలుగు ప్రేక్షకులకు సత్యభామగా గుర్తిండిపోయారు: పవన్‌కల్యాణ్

'ప్రముఖ నటి, మాజీ ఎంపి జమున మృతి బాధాకరం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అలనాటి తరానికి ప్రతినిధిగా ఉన్నారు. వెండి తెరపై విభిన్న పాత్రలు పోషించిన ఆమె తెలుగు ప్రేక్షకులకు సత్యభామగానే గుర్తిండిపోయారు. ఆ పౌరాణిక పాత్రకు జీవం పోశారు. ఠీవీ, గడుసుతనం కనిపించే పాత్రలోనే కాకుండా అమాయకత్వం ఉట్టిపడే పాత్రల్లోనూ నటించి ప్రేక్షకుల మెప్పు పొందారని పేర్కొన్నారు.

### నటనకే ఆభరణం జమున: బాలకృష్ణ

అల్లరి పిల్లగా, ఉక్రోషంతో ఊగిపోయే మరదలిగా, ఉత్తమ ఇల్లాలిగా, అన్నిటికీ మించి తెలుగు వారి సత్యభామగా మనల్ని జమున గారు ఎంతో మెప్పించారు. చిన్ననాటి నుంచే నాటకా ల్లో అనుభవం ఉండటంతో నటనకే ఆభరణంగా మారారు. 195కిపైగా సినిమాల్లో నటించి నవరసనటనా సామర్థ్యం చూపారు. కేవలం దక్షిణాది సినిమాలకే పరిమితం కాకుండా ఆరోజుల్లోనే పలు హిందీ సినిమాల్లోనూ నటించి ఔరా అనిపించి అందరి ప్రశంసలు పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి.జమున కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి'అని తెలియజేశారు.

### తెలుగువారు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు: మహేశ్‌బాబు

జమునగారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆమె చేసిన అన్ని ఐకానిక్ పాత్రలు, పరిశ్రమకు ఆమె చేసిన సేవలు తెలుగువారు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. ఆమె కుటుంబసభ్యులకు, ఆత్మీయులకు నా ప్రగాఢ అనుభూతి' అని తెలిపారు.

### ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి: విజయశాంతి

అలనాటి నటి, మాజీ ఎంపి జమున మరణించడంతో చాలా బాధగా ఉంది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను'.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:27/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 239463
2nd Prize Rs.7000/- 13621
3rd Prize Rs.3500/-
31191 32641 41236 41329 41371
42441 47244 77749 87636 90368
4th Prize Rs.200/-
0246 0929 1396 2533 5238 5607 5860
7874 8318 9853
5th Prize Rs.100/-
0055 0983 1262 2233 2861 5511 6043
7342 7461 8756
6th Prize Rs.50/-
0132 1619 3594 4881 6502 8090 9397
0145 1647 3665 4970 6522 8123 9445
0249 1873 3710 5096 6555 8132 9493
0342 1930 3774 5307 6578 8176 9558
0470 1998 3966 5401 6917 8203 9649
0593 2021 3971 5541 7037 8345 9670
0693 2401 4010 5606 7085 8349 9717
0703 2471 4113 5658 7563 8399 9728
0758 2574 4118 5892 7569 8401 9826
1116 2845 4330 5971 7732 8458 9979
1168 2846 4459 6026 7743 8568
1311 3008 4490 6207 7883 8572
1397 3161 4576 6274 7911 8939
1412 3258 4742 6276 8035 9099
1465 3397 4767 6374 8083 9183

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 947435
2nd Prize Rs.7000/- 42836
3rd Prize Rs.3500/-
14545 24563 32112 34128 45526
70087 72345 79864 80841 97892
4th Prize Rs.200/-
3293 3725 6894 7406 7542 7881 8354
8607 8675 8693
5th Prize Rs.100/-
0832 1233 2386 2855 4043 5147 5449
5926 6551 7757
6th Prize Rs.50/-
0299 1458 3199 4431 5476 7328 8657
0376 1806 3307 4482 5565 7427 8671
0442 1957 3315 4624 5691 7489 9019
0526 1975 3325 4866 5771 7680 9195
0558 1994 3404 4874 5794 7692 9647
0710 2042 3481 4975 5831 7714 9734
0734 2166 3492 5042 5904 7737 9779
0762 2190 3724 5054 6062 7985 9883
0970 2429 3794 5122 6479 8126 9901
0978 2521 3867 5123 6564 8191 9998
1025 2567 3934 5201 6660 8209
1110 2683 4032 5208 6771 8212
1217 3046 4121 5223 6786 8222
1352 3153 4228 5368 6794 8258
1390 3161 4367 5475 7228 8393

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:27/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 172398
2nd Prize Rs.7000/- 42592
3rd Prize Rs.3500/-
14884 19962 48632 54102 54235
64487 71070 73008 79558 91488
4th Prize Rs.200/-
0909 0945 3478 4614 5069 5776 8152
8166 9034 9845
5th Prize Rs.100/-
0049 0682 2827 3351 4309 5240 5922
6596 6772 9850
6th Prize Rs.50/-
0097 1836 3366 5448 6978 8275 9195
0181 1878 3564 5523 7090 8406 9204
0340 2012 3668 5574 7132 8444 9452
0342 2161 3710 5644 7201 8452 9561
0439 2257 3756 5654 7278 8518 9642
0631 2292 3828 5947 7393 8639 9735
0649 2355 3897 6015 7417 8708 9755
0914 2443 3969 6031 7461 8734 9846
0966 2600 4021 6102 7539 8819 9896
1095 2684 4164 6460 7584 8829 9970
1115 2704 4226 6507 7599 8999
1378 2869 4387 6514 7717 9009
1693 3083 4942 6679 7922 9058
1708 3144 5315 6859 8101 9072
1718 3215 5334 6931 8250 9117

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 827779
2nd Prize Rs.7000/- 74884
3rd Prize Rs.3500/-
12082 50980 60346 61759 69263
72243 75856 80601 86376 97842
4th Prize Rs.200/-
0133 2813 4307 5359 5369 5558 6666
7259 7299 8897
5th Prize Rs.100/-
0042 0061 1134 2565 2837 3556 3650
8550 8607 9647
6th Prize Rs.50/-
0007 2110 3371 4718 6538 7966 9480
0142 2225 3546 4722 6600 8166 9502
0190 2287 3552 5094 6712 8167 9542
0473 2454 3769 5330 6838 8177 9543
0620 2557 3887 5544 7076 8397 9560
0757 2700 4032 5665 7091 8440 9575
0919 2765 4080 5835 7120 8506 9757
0972 2906 4198 5912 7142 8511 9806
1253 2975 4296 5920 7173 8742 9834
1377 3045 4362 5922 7440 9119 9904
1505 3063 4368 5978 7499 9148
1618 3098 4580 6038 7515 9273
1926 3203 4680 6108 7821 9274
1972 3245 4695 6268 7826 9384
1982 3315 4701 6494 7840 9434

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:27/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 428352
2nd Prize Rs.7000/- 88318
3rd Prize Rs.3500/-
12315 18664 21093 22411 31259
45081 49089 54544 74633 96417
4th Prize Rs.200/-
0058 0711 1367 2795 2942 3474 4888
6823 7176 9235
5th Prize Rs.100/-
0524 0685 1203 2446 2448 4101 4772
6559 8375 9128
6th Prize Rs.50/-
0004 1497 2973 4024 5512 6548 9099
0166 1697 3166 4252 5585 6731 9190
0218 1823 3190 4495 5699 6873 9226
0245 1833 3231 4498 5750 6924 9242
0416 1889 3270 4578 5800 6981 9306
0501 1908 3437 4667 5904 7140 9369
0534 2184 3446 4756 5935 7414 9535
0655 2234 3468 4798 5942 7661 9622
0864 2433 3562 4992 6064 7715 9626
0922 2457 3570 5002 6081 7840 9923
0940 2565 3618 5142 6155 8273
0954 2639 3710 5287 6163 8326
1202 2774 3775 5320 6241 8439
1226 2832 3816 5383 6454 8712
1248 2932 3857 5396 6533 8946

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 373726
2nd Prize Rs.7000/- 99376
3rd Prize Rs.3500/-
06079 15134 21608 36608 38992
48295 57992 69459 74008 84809
4th Prize Rs.200/-
2314 2982 3428 4396 4644 5883 6847
7751 9098 9438
5th Prize Rs.100/-
0354 2374 3803 4966 5114 5856 6382
6522 8473 9208
6th Prize Rs.50/-
0026 1285 3318 4435 5779 7209 8969
0059 1436 3547 4449 5944 7233 8985
0072 2099 3693 4472 5954 7471 9071
0084 2103 3798 4701 6019 7558 9162
0383 2161 3811 4799 6098 7732 9555
0575 2183 3848 4968 6125 8068 9621
0645 2190 3925 5235 6311 8237 9672
0648 2194 3987 5282 6384 8238 9720
0865 2211 4095 5308 6648 8311 9928
0901 2506 4202 5433 6794 8312 9998
1069 2537 4204 5479 6905 8520
1212 2717 4276 5553 6908 8593
1219 2912 4313 5584 6954 8706
1230 3144 4363 5633 7084 8823
1266 3145 4416 5671 7166 8845

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:27/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 455620
2nd Prize Rs.7000/- 00998
3rd Prize Rs.3500/-
12247 23329 28305 43699 66512
70728 78009 81775 82225 82337
4th Prize Rs.200/-
0408 0462 1709 2402 5381 6864 8819
8892 9152 9959
5th Prize Rs.100/-
0078 1407 1469 1813 2374 3963 4918
7716 8123 8266
6th Prize Rs.50/-
0049 1858 2810 4135 5651 7398 8878
0099 1871 2819 4328 6003 7489 8923
0119 1966 2848 4645 6098 7560 9256
0192 1968 2950 4814 6174 7818 9565
0293 1973 3047 4957 6306 8101 9638
0792 2019 3453 4967 6703 8179 9643
0808 2103 3522 4975 6733 8237 9678
0822 2144 3539 5038 6761 8273 9766
0875 2181 3707 5048 6772 8326 9809
1028 2257 3726 5050 6823 8463 9988
1033 2264 3782 5154 6878 8474
1096 2454 3862 5459 7115 8600
1503 2465 4027 5512 7166 8745
1575 2516 4058 5552 7267 8763
1802 2520 4134 5570 7323 8869

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 788996
2nd Prize Rs.7000/- 12105
3rd Prize Rs.3500/-
03721 06090 07858 13869 30616
30651 48091 83666 90227 99166
4th Prize Rs.200/-
0714 1069 1133 1467 1713 3217 3408
4615 5177 9750
5th Prize Rs.100/-
0977 1001 2806 3541 3585 3917 4979
5802 8908 8974
6th Prize Rs.50/-
0088 1921 3073 4373 6288 7455 8867
0136 2046 3081 4466 6323 7554 9096
0375 2047 3085 4711 6592 7568 9145
0467 2058 3108 4720 6663 7595 9295
0481 2146 3111 5212 6705 7708 9486
0606 2222 3684 5231 6726 7937 9530
0625 2317 3703 5547 6798 7960 9572
0682 2385 3774 5744 6926 7985 9719
0925 2675 3838 5920 7028 8104 9878
0998 2695 3943 5921 7040 8122 9946
1007 2730 4030 5937 7042 8262
1450 2821 4129 5972 7063 8399
1552 2839 4131 6027 7126 8462
1598 2840 4232 6050 7281 8780
1732 2863 4300 6101 7393 8855

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:27/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 934208
2nd Prize Rs.7000/- 46929
3rd Prize Rs.3500/-
17859 37557 43017 49754 51138
53495 61197 81246 82243 98693
4th Prize Rs.200/-
1853 2343 3623 4740 5966 6272 7952
8002 9170 9859
5th Prize Rs.100/-
0115 0161 1792 3722 4107 7168 7366
8298 8929 9945
6th Prize Rs.50/-
0054 1387 2783 4043 5754 6923 9082
0346 1405 2785 4073 5798 7034 9096
0382 1415 2806 4330 5799 7149 9331
0435 1527 2838 4371 5901 7217 9456
0515 1587 2935 4473 5908 7414 9502
0576 1655 3001 4496 5923 7777 9616
0623 1662 3003 4892 5931 7864 9714
0789 1665 3073 4978 6055 8020 9738
0884 1699 3131 5011 6077 8319 9781
1046 1918 3279 5045 6102 8503 9789
1124 1962 3533 5125 6202 8594
1209 2081 3639 5222 6402 8664
1271 2157 3894 5366 6462 8773
1274 2161 3896 5491 6567 8831
1360 2454 4023 5620 6596 8953

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 638487
2nd Prize Rs.7000/- 74644
3rd Prize Rs.3500/-
06350 06866 24997 31180 36446
47026 54668 79024 84137 93789
4th Prize Rs.200/-
0387 2485 3868 4283 4336 5433 6231
6409 6648 7844
5th Prize Rs.100/-
2087 2791 3727 4586 4588 6298 6568
6990 9758 9800
6th Prize Rs.50/-
0171 1819 3696 5683 6857 7682 9178
0248 2064 3820 5728 6891 7700 9245
0450 2145 3853 5835 6998 7733 9349
0538 2201 4162 5883 7075 7935 9359
0588 2228 4334 5935 7147 8000 9468
0664 2691 4392 5959 7156 8011 9522
0782 2857 4484 6088 7253 8013 9778
0907 2860 4881 6124 7267 8225 9890
1304 2864 5083 6217 7293 8229 9891
1415 3181 5093 6237 7338 8294 9948
1437 3302 5095 6264 7372 8768
1562 3431 5473 6320 7511 8830
1641 3479 5482 6583 7537 8854
1646 3568 5552 6639 7606 8972
1711 3602 5575 6656 7641 9019

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:27/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 347832
2nd Prize Rs.7000/- 58973
3rd Prize Rs.3500/-
14770 25211 36656 47409 58112
69328 69826 71510 82616 93735
4th Prize Rs.200/-
1035 1915 3158 4856 4894 7636 7878
8015 8978 9415
5th Prize Rs.100/-
0881 1056 4051 5331 5351 5917 7012
7735 8270 8639
6th Prize Rs.50/-
0055 2011 3777 5742 7075 7975 9147
0084 2257 3978 5871 7156 8000 9256
0154 2428 4417 5981 7205 8034 9426
0286 2462 4486 6011 7355 8164 9698
0377 2589 4530 6053 7508 8217 9716
0714 2654 4719 6174 7509 8246 9733
0780 2749 4720 6243 7571 8288 9803
0819 2765 4795 6252 7702 8340 9808
1182 2848 4873 6442 7773 8434 9922
1185 2854 5337 6515 7791 8605 9942
1330 3361 5352 6629 7820 8800
1365 3370 5443 6891 7853 8835
1621 3445 5528 6932 7894 8938
1829 3535 5570 6958 7899 9017
1952 3611 5708 6969 7969 9109

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 479468
2nd Prize Rs.7000/- 81879
3rd Prize Rs.3500/-
13528 24151 35539 46175 57247
68907 79943 81577 92228 92849
4th Prize Rs.200/-
1236 1320 2224 3182 3399 3431 5163
6135 6276 8409
5th Prize Rs.100/-
0113 5484 5508 6101 8385 8667 8698
8765 8844 9949
6th Prize Rs.50/-
0190 1615 2992 4746 6343 7372 9168
0259 1668 3036 4780 6365 7411 9339
0370 1680 3086 4845 6413 7457 9367
0614 2016 3237 5099 6510 7523 9437
0744 2194 3302 5354 6549 7558 9477
0847 2261 3624 5577 6649 7617 9516
0904 2391 4117 5677 6672 7631 9688
0934 2409 4161 5691 6696 7701 9768
0941 2575 4175 5719 6793 8128 9787
1075 2576 4252 5857 6835 8203 9849
1079 2577 4394 5942 6883 8210
1145 2641 4427 6198 6997 8428
1305 2722 4528 6201 7030 8492
1316 2853 4603 6208 7203 8808
1475 2944 4641 6329 7223 8854

## మమ్మల్ని ఆపలేరు, అడ్డొస్తే తొక్కేస్తాం

≫ విమర్శించారు. శుక్రవారం కుప్పంలో యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టిన నారా లోకేష్ పాదయాత్ర తొలిరోజు కుప్పంలో జరిగిన బహిరంగసభలో ప్రజలు, కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం 67ఏళ్ల వెనక్కువెళ్లిందన్నారు. మూడున్నర ఏళ్లలో యువత,మహిళలు, రైతులు, ఉద్యోగులు ప్రభుత్వ బాధితులుగా మారారన్నారు. తన పాదయాత్ర యువత పోరాటానికి అవకాశం అన్నారు. అధికారంలో రాగానే 2.50లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ, జాబ్ కేలండర్ ఏమయ్యాయని ప్రశ్నించారు. 6500పోలీసు ఉద్యోగాల భర్తీ అని ఒక్కటి కూడా భర్తీ చేయలేదని డిఎస్సీ నిర్వహించలేదన్నారు. వైకాపా పాలనలో 300మంది యువతీయువకులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో జె ట్యాక్సులు ఫుల్ జాబులు సున్నాగా మారాయని విమర్శించారు.

**వారాహి ఆగదు.. యువగళం ఆగదు:** జిఓ నెం 1 ద్వారా ఎవరూ ప్రభుత్వంపై పోరాటం చేయరాదని, పవన్ కళ్యాణ్ కూడా రాకూడదట.. వారాహికి ఎపిలో పర్మిషన్ లేదంట.. జిఓ నెం 1 ఎక్కడ మడత పెట్టుకుంటారో పెట్టుకోండి..వారాహి, యువగళం ఆగదు, మమ్మల్ని ఆపలేరు, అడ్డొస్తే తొక్కుకుపోతామని నారా లోకేష్ పేర్కొన్నారు. మంచి కోసం పోరాడే దమ్ము తనలో ఉందన్నారు. ప్రజలు తనను దీవించాలని, రాష్ట్రంలో సైకోపాలన పోయి సైకిల్ పాలన రావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా కేంద్రం మెడలు వంచి తెస్తానన్న సిఎం జగన్‌రెడ్డి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో కేసుల కోసం తాకట్టుపెట్టారని ఆరోపించారు. తాను పాదయాత్ర ప్రకటించాక వైకాపా నేతల ఫ్యాంట్లు తడిచాయని 10మంది మంత్రులు ఏ అర్హతతో పాదయాత్ర చేస్తావని ప్రశ్నించారన్నారు. తాను రెండేళ్లు మంత్రిగా పనిచేశానని 25వేల కి.మీ.లు సిసి రోడ్లు, 25లక్షల వీధి దీపాలు, 25వేల కోట్లతో ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందించే చర్యలు చేపట్టానన్నారు. ఐటి మంత్రిగా 40వేలు,ఎలక్ట్రానిక్స్‌లో 40వేల ఉద్యోగాలు తెచ్చామన్నారు. మంత్రులు మూడున్నర ఏళ్లలో ఏ ం పీకారని ప్రశ్నించారు. కేసినోలు పెడితే రాష్ట్రానికి పరిశ్రమలు రావన్నారు. రాష్ట్రానికి వచ్చిన రిలయన్స్, టెంపుల్టన్, లూలూ గ్రూప్ చివరకు అమరరాజా సంస్థ కూడా బైబై ఆంధ్రప్రదేశ్ అంటూ వెళ్లిపోయాయన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణ మాదే:** మూడు రాజధానులన్న ముఖ్యమంత్రి వాటిలో ఒక్క ఇటుకైనా వేశారా.. ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా అని నారా లోకేష్ ప్రశ్నించారు. అనంతపురంకు కియా, జాకీ, బర్జర్ పరిశ్రమలు, కడప జిల్లాకు స్టీల్, చిత్తూరు జిల్లాకు డిక్సన్, ఫాక్స్‌కాన్, వైజాగ్‌కు అదానీ డేటా సెంటర్ ఏర్పాటుచేసి ఇలా తమ హయాంలో 5.13లక్షల ఉద్యోగాలు తెచ్చామన్నారు.

**యువతకు ప్రత్యేక మేనిఫెస్టో:** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రత్యేక మేనిఫెస్టో తెస్తామని నారా లోకేష్ ప్రకటించారు. అలాగే అధికారంలో రాగానే ప్రతి ఏటా డిఎస్సీ నిర్వహిస్తామన్నారు. అధికారంలో వస్తే రాయలసీమలోని ప్రతి రైతులకు ఉచితంగా డ్రిప్ సౌకర్యం కల్పిస్తామన్నారు. వైకాపా పాలనలో పడుకోబెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేసి గోదావరి, కృష్ణాజలాలను ప్రతి ఎకరాకు అందిస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, కౌలు రైతుల్ని ఆదుకుంటామన్నారు. మరలా రాష్ట్రంలో పాత ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని రైతులు లేని రాజ్యం చేశారన్నారు. రైతు భరోసా, ఆర్‌బికె కేంద్రాలు, విత్తనాలు, ఎరువులు అంతా జాదూ అన్నారు. 3500కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు.

**పేదరికం లేని రాష్ట్రం కోసమే పాదయాత్ర:** పేదరికం లేని రాష్ట్రం కోసమే తాను పాదయాత్ర చేపట్టానట్లు నారా లోకేష్ పేర్కొన్నారు. వైకాపా పాలనలో దళితులు, మైనార్టీలను హతమార్చారన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల్లో ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సైకిల్ పాలనకు సైకో పాలనకు తేడా ఎంతో ఉందన్నారు. తాము అధికారంలో వస్తే పేదలకు కండీషన్ లేకుండా రేషన్‌కార్డులు, పథకాలు అమలు చేస్తామని ప్రకటించారు. అంతకుముందు స్థానిక శ్రీ వరదరాజస్వామి ఆలయంలో నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎం.పి. రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, కళా వెంకట్రావు, వర్లరామయ్య, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని, స్థానిక నేతలు పిఎస్ మునిరత్నం, గౌనివారి శ్రీనివాసులు, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల చేతిలోనే వెంకన్న దర్శనం

### 'టిటిదేవస్థానమ్స్' కొత్త మొబైల్ యాప్

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపైకి చేరుకునే లక్షలాదిమంది భక్తుల కోసం "టిటిదేవస్థానమ్స్" పేరుతో తిరుమలతిరుపతిదేవస్థానం కొత్త మొబైల్‌యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్‌ను ఆధునీకరించి మరిన్ని అప్లికేషన్లు పొందుపరిచారు. ఈ మొబైల్‌యాప్‌ద్వారా భక్తులు తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం, సేవలు, వసతి, అంగప్రదక్షిణ, సర్వదర్శనం,శ్రీవారి సేవ బుక్‌చేసుకోవచ్చు. టిటిదేవస్థానమ్స్ పేరుతో రూపొందించిన కొత్త మొబైల్‌యాప్‌ను శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మంతో కలిసి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేసే భక్తుల కోసం ఇప్పటివరకు గోవింద మొబైల్ యాప్ ఉండేదని, దీన్ని మరింత ఆధునీకరించి మరిన్ని అప్లికేషన్లు ఇందులో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ మొబైల్ యాప్‌ద్వారానే దర్శనం, వసతి సౌకర్యాలతో బాటు విరాళాలు కూడా అందించవచ్చని వివరించారు. నూతన యాప్ సేవలపై భక్తుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి అవసరమైతే మరిన్ని పొందుపరుస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.

**భక్తులకు డిజిటల్ గేట్‌వే: ఇఓ ధర్మారెడ్డి:** తిరుమలకు వచ్చే భక్తులకు సంబంధించిన అన్ని అవసరాల కోసం డిజిటల్ గేట్‌వేగా ఈ యాప్ ఉపయోగపడుతుందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి వివరించారు. భక్తులు లాగిన్ కావడానికి యూజర్ నేమ్‌తోబాటు ఓటిపి ఎంటర్‌చేస్తే చాలని, పాస్‌వర్డ్ అవసరం లేదని చెప్పారు. కంప్యూటర్ వాడటం తెలియని వారు కూడా వినియోగించేందుకు వీలుగా ఈ ప్రపంచస్థాయి యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ అధ్యక్షుడు,చీఫ్ ఆపరేటింగ్ అధికారి అనీష్ షా, ఐటిసలహాదారు అమర్, ఐటి జిఎం సందీప్, యాప్ రూపొందించిన బృందం పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

28-1-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, శార్తి శ్రవణం
సప్తమి మ.02-17; అశ్విని రా.12-13
వర్జ్యం రా.08-15 ల 09-50
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వాహన యోగం.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు తీరుతాయి. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. చిరకాల కోరిక తీరుతుంది.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. స్త్రీలకు స్థిరాస్తి యోగం.

**కన్య:** విదేశీ ప్రయాణ సూచనలున్నాయి. శత్రువులు మిత్రులవుతారు. గృహ ప్రాప్తి.

**తుల:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**వృశ్చికం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. పెట్టుబడులు లాభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. తీర్థ యాత్రలు చేస్తారు.

**మకరం:** ఆలోచనలు ఫలిస్తాయి. ఉమ్మడి కుటుంబాల విలువ తెలిసొస్తుంది.

**కుంభం:** చేజారిపోయాయనుకున్న వస్తువులు తిరిగి లభిస్తాయి.చర్చలు వాయిదా.

**మీనం:** దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది. వ్యాపారులకు పోటీ అధికం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



కంజెన్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న విసి ఆచార్య రాజశేఖర్

## ఎఎన్‌యు విద్యార్థులకు అత్యుత్తమ సేవలు

### ఆరోగ్య సంరక్షణలో భాగంగా కంజెన్ వాటర్

### ఆల్కలైన్ వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన విసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి27, ప్రభాతవార్త:** విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించేక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కంజెన్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ వాటర్ ద్వారా ఊబకాయం తగ్గడం, పిహెచ్ బ్యాలెన్స్, ఎముకల పుష్టి, హైడ్రేషన్, గుండె ఆరోగ్యం, కిడ్నీ, బ్రెయిన్, శరీరంలో ఆక్సిజన్ శాతం పెరగడం వంటి ఎన్నో ప్రయోజనకరమైన ఉపయోగాలుంటాయి. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తుంది. ఈ సందర్భంగా వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాలుగా మంచి చేయాలనే ఉద్దేశ్యంతో వర్శిటీ పనిచేస్తున్నదన్నారు. బోధన, పరిశోధన, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ఉన్నతస్థితి చేరుకునే విద్యార్థులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన తాగునీరు అందించేందుకు కంజెన్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశామన్నారు. ఈ తాగునీటితో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్‌కు సంబంధించిన వివరాలను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు మాట్లాడుతూ రూ.4లక్షల (యూనిట్)ఖర్చుతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. బాలుర వసతిగృహాల్లోని శాతవాహనలో సైంట్రలైజ్డ్ సిస్టం ఏర్పాటుచేశామన్నారు. బాలుర వసతిగృహాలన్నింటికి ఈ తాగునీరు అందుబాటులో ఉంటుందన్నారు. గంటకు 300లీ. సామర్థ్యంతో ఈ ప్లాంట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి ఆచార్య సునీతలు ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ వార్డెన్ ఆచార్య నాగరాజు, అడిషినల్ వార్డెన్ బాలమురళి, రవిశంకర్ రెడ్డి, ఇంజనీర్ కుమార్‌రాజా, సిబ్బంది వనమా రవిబాబు,ఇతర వార్డెన్‌లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌కు ఆర్థిక చేయూత

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆటోడ్రైవరు కృష్ణా జిల్లా నెప్పలి గ్రామానికి చెందిన ఖమ్మం సాంబయ్యకు చలసాని నాగమణి, అమ్మాజీ చారిటబుల్ ట్రస్టులు రూ.10వేల ఆర్థిక చేయూతను అందించాయి.ఇవే ట్రస్టులు వ్యవసాయ కూలీలు తాళూరి భాస్కరరావు, కోసూరు శ్రీనివాసరావు, చావలి అశోక్‌కుమార్‌ల పిల్లల చదువు నిమిత్తం రూ. 30వేల ఆర్థిక సహకారం అందించారు. ట్రస్టు అధినేత చలసాని అరుణ్ ప్రసాద్,సభ్యులు దేవిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, నెప్పలి ఎంపీటీసీ కొలుసు గోవిందరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జమున మృతికి గవర్నర్, సిఎం సంతాపం

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వవిఖ్యాత నటి జమున ఆకస్మిక మృతి పట్ల ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు. దేశం గర్వించదగిన ఈ బహుభాషానటి నట విశిష్టత మరువలేనిదన్నారు.సామాజిక సేవకురాలిగా, పార్లమెంటేరియన్‌గా ఆమె వ్యవహరించిన తీరు, సామాజిక సేవకురాలి ఆమె నిస్వార్ధ సేవలు మరువలేనివన్నారు.ఆ మేరకు రాజ్‌భవన్‌నుంచి గవర్నర్ ఒక ప్రకటన విడుదల చేసారు.ట్విటరు వేదికగా అపర సత్యభామగా ప్రసిద్ధురాలైన నటి జమున నిస్వార్ధపరురాలని సీఎం జగన్ ట్విటరు వేదికగాను, సీఎంవోనుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.సామాజిక సేవకురాలిగా ఆమె ఎంతో ప్రశంసనీయ పాత్రను నిర్వహించారన్నారు.ఎంపీగా ఆమె సేవలు మరువలేని వన్నారు.

## అహోబిలం మఠం కేసులో
## ప్రభుత్వ పిటిషన్ కొట్టివేసిన సుప్రీం కోర్టు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** అహోబిలం మఠం కేసులో ఏపీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో చుక్కెదరైంది.ఈ కేసులో ఏపీ హైకోర్టు తీర్పు విషయంలో కల్పించుకోమని సుప్రీం కోర్టు తెలిపింది.ఆ తీర్పు కొన సాగుతుందని వ్యాఖ్యానించింది.మఠం సాధారణ కార్యకలాపాలతో ఏపీ ప్రభుత్వానికి సంబంధమేమిటని దేశ అత్యున్నత న్యాయ స్థానం వ్యాఖ్యానించింది. మఠాన్ని ఎందుకు స్వాధీనం చేసుకోవాలని భావించారని ధర్మాసనం ప్రశ్నించింది. ఆలయాలు.ధార్మిక క్షేత్రాలను ధర్మకర్తలకే వదిలేయాలని, అందులో జోక్యం చేసుకోవడం మంచిది కాదని వ్యాఖ్యానించింది.ఈ కేసు వ్యవహారానికి సంబంధించి గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది.హైకోర్టు తీర్పుపై తాము విచారణ జరపమంటూ కేసును తోసిపుచ్చింది. అహోబిల మఠంలో ఈవో నియామకాన్ని తప్పుపడుత హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టు తీర్పును సమర్ధించింది.

## కౌన్సెలింగ్ గడువు పెంచాలంటూ
## హైకోర్టు ఆశ్రయించిన బిఇడి అభ్యర్థులు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** బీఈడీ కళాశాలల్లో కౌన్సెలింగ్ గడువు పెంచాలని కోరుతూ ఆ కోర్సు అభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ నెల 25 నుంచి 27వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థులకు ముందు రోజే తెలిపారని పిటిషనర్లు హైకోర్టుకు తెలిపారు.వారి తరపు న్యాయవాది విజయ్ విద్యార్థులు హైకోర్టులో వాదనలు విన్పించారు.సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన హైకోర్టుకు వివరించారు.ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం శుక్రవారం ముగియ వలసి ఉండగా, హైకోర్టు ఆ అవకాశాన్ని ఈనెల 31 వరకు పొడిగిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

### రైళ్లపై పంజా విసిరిన దొంగలు

## కర్ణాటక బీదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో భారీ చోరీలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 27 ప్రభాతవార్త:** గత కొంత కాలంగా స్తబ్దతగా ఉన్న రైలు దొంగలు శుక్రవారం కర్ణాటక, బీదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై తమ పంజాను విసిరి రైల్వేకు విసిరారు.ఈ రైలు దోపిడీలు గుంతకల్లురైల్వే డివిజనల్ కేంద్రంలోనే జరగడం గమనార్హం. బెంగుళూరు నుంచి న్యూఢిల్లీ వెళ్లే నెంబర్ 12627 కర్ణాటక ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఎస్-3 బోగీలో 73వ బెర్త్‌లో బెంగుళూరు నుంచి కోపర్‌గావ్ వెళ్తున్న జగదాంబ అనే మహిళ ప్రయాణికురాలికి సంబంధించిన మంగళసూత్రాన్ని (తాళి బొట్టు)ను, ఇదే రైలులో, ఎస్-6 బోగీలో 72వ బెర్త్‌లో బెంగుళూరు నుంచి కాలబుర్గి (గుల్బర్గా) వెళ్తున్న విజయలక్ష్మి అనే మహిళ ప్రయాణికురాలి మెడలోని 30 గ్రాముల బంగారు ఆభరణాలను లాక్కెళ్లారు. ఈ సంఘటనలు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోనే జరగడం గమనార్హం. అలాగే యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16571 బీదర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన బి-4 బోగీలో 71వ బెర్త్‌లో యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్తున్న ప్రవీణ్‌కుమార్ అనే ప్రయాణికుడికి చెందిన 200 తులాల బంగారు ఆభరణాలు, స్మార్ట్ ఫోన్‌గల బ్యాగును రైలు గుంతకల్లు రైల్వే స్టేషన్ బయలు దేరిన కొద్ది సేపికే తీసుకెళ్లారు. ఈ చోరీలకు సంబంధించి బాధిత ప్రయాణికులు రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బందికి ఫిర్యాదు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

## కెమికల్ కర్మాగార కాలుష్యంతో గొర్రెలకు ప్రాణహాని

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ శివార్లలోగల వివాదాస్పద కెమికల్ కర్మాగారం నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పలు సంఘటనల్లో జీవాలు మృత్యువాత పడుతుండగా, నివాసిత ప్రాంత వాసులు తీవ్ర అనారోగ్యాలకు లోనవుతున్నారు. రామచంద్రునిపేట రోడ్డులోగల గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యంతో భూగర్భ జలాలు కూడా కలుషితమవుతూ గతంలో ఈనీటిని తాగిన 9 గొర్రెలు మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం అలాగే కొన్ని గొర్రెలు నీటి కుంటలోని నీటిని తాగి అస్వస్థతకు లోనయ్యాయి. గొర్రెల కాపరులు పోటు భాస్కరరావుకు చెందిన 100 గొర్రెలు, వంకా శ్రీనుకు చెందిన 30 మేకలు కళ్ళు తేలేసి, పారుకుంటూ నీరసించి పడిపోయాయి. రైతు సంఘ నాయకులు కాకనబోయిన లింగారావు సమాచారం తెలుసుకుని వెళ్ళి పరిశీలించారు. తక్షణమే ఫ్యాక్టరీని మూసివేసి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆనందనిలయం బంగారుతాపడం పనులు వాయిదా!

## ఆరునెలల అనంతరం పనులకు శ్రీకారం: టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయం బంగారుతాపడం చేపట్టేందుకు నిర్ణయించిన పనులను వాయిదావేస్తున్నట్లు టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. ఈ పనులను ఏకంగా ఆరునెలలు వాయిదా వేస్తున్నామన్నారు, త్వరలోనే మరోతేదీని నిర్ణయం స్తామన్నారు. ఇప్పటికే నిర్ణయించిన మేరకు ఫిబ్రవరి 22నుంచి 28వరకు బాలాలయం పనులు చేపట్టి ఆ తరువాత ఆనందనిలయం బంగారుతాపడం పనులను ఆరునెలల్లోపు పూర్తిచేయాలనే నిర్ణయించారు. అయితే తాజాగా తిరుమల ఆలయం ఆనంద నిలయం బంగారుతాపడం చేపట్టే పనులను మరో ఆరునెలల వరకు వాయిదావేస్తున్నట్లు చైర్మన్ సుబ్బారెడ్డి శుక్రవారం ప్రకటించారు. దీనివెనుక బంగారుతాపడం చేపట్టే పనుల కాంట్రాక్టర్ నిర్ధేశిత వ్యవధిలో చేయలేకపోతాడనే కారణమని తెలిపారు. శుక్రవారం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో కలసి చైర్మన్ సుబ్బారెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శ్రీవారి ఆలయం బంగారుతాపడం పను లను ఆరునెలలు వరకు వాయిదావేసునామని సంచలన ప్రకటన చేశారు. ఇప్పటికే తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయం విమానగోపురం బంగారు తాపడం పనులను స్థానిక కాంట్రాక్టర్ నిర్ధేశిత వ్యవధిలో పూర్తి చేయలేక ఆలస్యం అవుతోందని చెప్పారు. తిరుమలలో ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా నిర్ధేశిత వ్యవధిలో ఆనందనిలయం బంగారుతాపడం పనులు పూర్తిచేసేందుకు వీలుగా గ్లోబల్ టెండర్లకువెళుతున్నామని, ఈ ప్రక్రియకు సమయం పడుతుండటం తో తాపడం పనులను వాయిదా వేశామని వైవి తెలిపారు. భక్తులకు అసౌ కర్యం కలగకుండా శ్రీవారి ఆలయంలో తాపడం పనులు పూర్తిచేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కాగా బంగారుతాపడం పనులు చేపట్టే సమయంలో కూడా భక్తులను అనుమతి నిస్తామని, 1957-58 సంవత్సరంలో అనుసరించిన విధానాన్ని అమలు చేస్తామని ఇప్పటికే పాలకమండలి ప్రకటించిన విషయం విదితమే.



# యుద్ధ ప్రాతిపదికపై భూగర్భ విద్యుత్ కేబుల్ ఏర్పాటు

### శివరాత్రి లోపు పూర్తికి చర్యలు



అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటుకు చేపట్టిన పనులు

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ను రూ.7.5కోట్లతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రతిపాదన యేళ్ళ తరబడి ప్రతిపాదనలు, ప్రకటనలకే పరిమితమైంది.అయితే గత ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ శాఖలతో జరిపిన సమీక్ష సందర్భంగా హాజరైన విద్యుత్ ఎస్ఇని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అండర్ గ్రౌండ్ విద్యుత్‌కేబుల్‌ను ఏర్పాటుచేయాలని' ఇందుకు దేవస్థానం కూడా నిధులు సమకూరుస్తుందని అభ్యర్థించారు.అయితే ఈ ప్రతిపాదన అమలుకు సుమారు పది నెలలు పట్టింది. ఎట్టకేలకు ఎంఎల్‌ఏ మధుసూదనరెడ్డి పట్టుబట్టి రూ.7.5కోట్లు నిధులతో టెండర్లు పిలిచారు.ఈ శివరాత్రి నాటికి పనులు పూర్తి చేయాలని పట్టుబట్టారు.

**యుద్ధ ప్రాతిపదికపై పనులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గత ఏడాది రథోత్సవం సందర్భంగా విద్యుత్ స్థంభాలు తగిలి రథం మీద గొడుగు వాలింది.దాంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నాలుగుమాడావీధుల్లో విద్యుత్ స్థంభాలు తొలగించాలని విద్యుత్‌శాఖను కోరారు. విద్యుత్‌శాఖ అధికారులు దీనికి అండర్ గ్రౌండ్ కేబుల్ ఒక్కటే మార్గమని నిర్ణయించారు. దాంతో నిధులు సమకూర్చగా టెండర్లు పిలిచి పనులు చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికపై పనులు నిర్వహిస్తున్నారు.నగరి వీధిలో పనులు పూర్తి చేసారు. ప్రస్తుతం తేరువీధిలో పనులు చేపట్టారు.అయితే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఈ పనుల నిర్వహణకు ప్రత్యేకంగా నాగరాజు అనే ఎఇకి బాధ్యతలు అప్పగించారు. ఆయన ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఎఇఇ నాయకుల సూచనల మేరకు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా అంతరాయం కల్గకుండా సాధ్యమైనంత వరకు ఎవ్వరి ఇళ్లను తొలగించకుండా చర్యలు తీసుకుంటున్నారు.ముఖ్యంగా తేరువీధిలో వ్యాపార సంస్థలు, లాడ్జిలు, నివాస గృహస్తులు, హోటళ్ళకు ఇబ్బంది లేకుండా కేబుల్‌ఏర్పాటుకు గాడులు తవ్వుతున్నారు.మహాశివరాత్రి నాటికి పనులు పూర్తి చేయటానికి రేయింబవళ్ళు పనులు నిర్వహిస్తున్నారు.





శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రమ్మాణ్య స్వామి వారల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చక స్వాములు, ఆశీర్వచన మండపంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్

## వైభవంగా శ్రీ వల్లీదేవసేన సుబ్రమ్మాణ్య స్వామివార్ల కల్యాణోత్సవం

**ఇంద్రకీలాద్రి, జనవరి 27, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రమ్మాణ్య స్వామి వారలకు ప్రతి నెల షష్టి రోజున నిర్వహించే కళ్యాణోత్సవం వేద పండితులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు.అలాగే ధర్మపథం కార్యక్రమంలో వరవీణ మ్యూజిక్ అకాడమి, హైదరాబాద్ కళాకారులు శాంతి చంద్రిక, దుర్గ ఐశ్వర్య, శ్రియ, రాధశ్రీ ఆలపించిన భక్తిగీతాలు భక్తులను అలరించాయి. **ఆలయంలో ప్రముఖులు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ రాగా, వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి వేదశీర్వచనం చేసి, స్వామి అమ్మవార్ల ప్రసాదము,అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం అందచేశారు.

# ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

### ఉక్కు ప్రజాగర్జనకు మద్దతుగా
### గాజువాకలో భారీ ర్యాలీ
### మద్దతు తెలిపిన ఎమ్మెల్యే తిప్పల, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి
### ర్యాలీలో పాల్గొన్న వివిధ కార్మిక, ప్రజా, వ్యాపార, రాజకీయ నాయకులు




ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఇతర అఖిలపక్ష నాయకులు

**గాజువాక (విశాఖపట్నం), జనవరి 27, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలైన ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయుటకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ప్రజలు, కార్మిక వర్గం ఐక్యంతో ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ఉద్యమించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ అన్నారు. ఈనెల 30న స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న ప్రజాగర్జనకు మద్దతుగా శుక్రవారం గాజువాకలో ర్యాలీ నిర్వహించారు. వంటిల్లు జంక్షన్ నుంచి మార్కెట్ మీదుగా కొత్తగాజువాక అక్కడ నుంచి సినిమాహాల్ మీదుగా పాత గాజువాక వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద ప్రభుత్వరంగ సంస్థ అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి అమ్మాలని చూడటం దుర్మార్గమన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించి కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలు చేయాలని ఆకాంక్షించారు. మరో చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంకు సెగ తగితలేలా గర్జన నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆస్తిని కార్పొరేట్‌లకు దారాదత్తం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడే వారికి పాలించే అర్హత లేదన్నారు. కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ లక్షల కోట్ల విలువైన ప్లాంట్‌ను కారుచౌకగా తమ తాబేదార్లకు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి ప్రైవేటీకరణకు పూనుకుందన్నారు. పోరాట కమిటీ కన్వీనర్ కెఎస్ఎన్‌రావు మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగ ఫలితంగా ఏర్పడిన ప్లాంట్‌ను రక్షించుకునేందుకు ఎంతటి పోరాటాలకైన సిద్ధమన్నారు. గర్జనను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రాంబాబు, అచ్చిబాబు, సత్యనారాయణ, నాగేశ్వ రరావు, వెంకట అప్పారావు, ఉక్కు కార్మిక సంఘ నాయకులు, టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వైసీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, బొడ్డు నరసింహపాత్రుడు పాల్గొన్నారు. దీక్షకు మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామ్యః స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు గాను చేపట్టనున్న గర్జనకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మద్దతు తెలిపి పాత గాజువాక ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు చేస్తున్న పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్లాంట్ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారని అటువంటి ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే ఉంచాలని అన్నారు.

# జగ్గయ్యపేటలో యువగళం సంఘీభావ పాదయాత్ర

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో కుప్పం వద్ద మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), రాష్ట్ర అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు ఆచంట సునీత పాల్గొనగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం వరకు లోకేష్ సంఘీభావ పాదయాత్రను శుక్రవారం టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు చేపట్టారు. తొలుత బంగారం కొట్ల కూడలిలో స్వామివారికి ప్రత్యేక పూజలుచేసి పాదయాత్ర మొదలుపెట్టారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, యువనేతలు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ ఆధ్వర్యంలో చేపట్టిన ఈసంఘీభావ పాదయాత్ర యువతతో దద్ధరిల్లింది. ఎన్‌టిఆర్ విగ్రహ సర్కిల్‌వద్ద విగ్రహా నికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిం చారు. ముస్లిం పెద్దలు, క్రైస్తవ పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. తిరుమలగిరి చేరుకుని స్వామివారిని దర్శించి, లోకేష్ యాత్ర దిగ్విజయం కావాలని ప్రార్ధించారు. మూడోవార్డుకు చెందిన చింతల పుల్లయ్య వైఎస్ఆర్‌సిపి నుండి తెలుగుదేశం పార్టీ లో చేరారు. కాగా శుక్రవారం 174వ రోజు అన్నక్యాంటీన్‌ను శ్రీరాం బ్రదర్స్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు శ్రీరాం ధనుం జయ, నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, గల్లా సంధ్యారాణి, సంగెపు బుజ్జిబాబు, పున్నా ఉపేంద్ర, నూకల బాల, గద్దం హుస్సేన్, అమ్మనబోయిన రాణి, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, కర్ల జోజి, నంబూరి శ్రీను, గెల్లా వైకుంఠరావు, మారేపల్లి శౌరి, చిలుకూరి కార్తీక్, కటికల అనిల్‌కుమార్, కొర్రకూటి సైదులు, మాదినేని పవన్, మచ్చా వాసు తదితరులు పాల్గొన్నారు. బంగారం కొట్ల వద్ద జరిగిన వేడుకలో షరాబు వర్తక సంఘ నాయకులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట నుండి తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం వరకు లోకేష్ సంఘీభావ పాదయాత్రచేసిన టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు



## టిటిడికి ట్రాక్టర్ విరాళం

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అవసరాల కోసం ఓ దాత ట్రాక్టర్‌ను విరాళంగా అందించాడు. కర్నాటక భాగళ్ కోటకు చెందిన సాయిఅగ్రికల్చర్ ట్రేడర్స్ నిర్వాహకులు 6.25లక్షలు రూపాయలు విలువైన ట్రాక్టర్‌ను శుక్రవారం ఉదయం టిటిడికి అందజేశారు. ఆలయం ముందు ఈ ట్రాక్టర్‌కు పూజలు నిర్వహించి డిఐ జానకిరామిరెడ్డికి వాహనతాళాలు అందించారు.



## సాఫీగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు

### నేటి రథసప్తమికి భక్తులకు సకల సౌకర్యాలు

### తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్ఒ నరసింహకిశోర్

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసంలో సప్తమి ఘడియల్లో సూర్యజయంతిని పురస్కరించుకుని శనివారం(నేటి)ఉదయంనుంచి రాత్రి వరకు తిరుమలలో జరగనున్న సప్తవాహనాల వీక్షణకు విచ్చేయనున్న భక్తులకు రాజీలేని ధోరణితో సేవలందించాలని,భక్తులు మాఢవీధుల్లోని గ్యాలరీలకు సులభంగా చేరుకుని తిరిగి బయటకు వెళ్ళేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లుచేపట్టామని తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్ఒ నరసింహకిశోర్ తెలిపారు. భక్తులు సంయమనంతో మాఢవీధుల్లో వేచిఉండి స్వామివారి వాహనసేవలను వీక్షించాలన్నారు. భక్తులకుకల్పించిన సౌకర్యాలపై శుక్రవారం ఉదయం తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్ఓ నరసింహకిశోర్, అదనపు ఎస్పీలు, విజిఓలు, సిఐలు, ఏవిఎస్ఓలతో కలసి మాఢవీధుల్లో ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచివుండి వాహనసేవలను వీక్షించే భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా తాగునీరు. అల్పాహారం, పాలు, టీ, కాఫీ, అన్నప్రసాదాలు అందించాలని,ఇందుకు అధికారులు, సేవకులు సిద్ధంగా ఉన్నారన్నారు. నేటి ఉదయం 5.30గంటలకే మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి వాహనమండపం నుంచి తొలి వాహనంగా సూర్యప్రభవాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం, ఉదయం11గంటలకు గరుడవాహనం, మధ్యాహ్నం 1గంటకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4గంటలకు కల్పవృక్షవాహన, సాయంత్రం 6గంటలకు సర్వభూపాలవాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు జరుగుతాయి.

## శివభక్తులకు శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు మరుగుదొడ్ల సదుపాయం లేకుండా తిప్పలు పడుతున్నారు.ఎన్నో సార్లు ఇక్కడకు వచ్చే భక్తులకు కనీసం మరుగుదొడ్లు నిర్మించాలనే అంశం సుమారు 20 సంవత్సరాలుగా ప్రకటనలకే పరిమితమైంది. గత ఏడాది శివరాత్రి సందర్భంగా



మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి కొందరు భక్తులు మరుగుదొడ్ల సమస్య గురించి వివరించారు.దాంతో కొత్తగా నియమించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతో చర్చించారు. దేవస్థానం అధికారులను ఒప్పించి కొత్తగా శాశ్వత ప్రాతిపదికపై 120 మరుగుదొడ్లను దేవస్థానం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సన్నిధివీధి,టూరిస్టుబస్టాండు స్వర్ణముఖి నది ఒడ్డున ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం పనులను పరిశీలించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానంకు వచ్చే భక్తులు ఎంతో కాలంగా మరుగుదొడ్ల సదుపాయం లేకతల్లడిల్లుతున్నారన్నారు. గతంలో తెలుగుదేశం మున్సిపల్ చైర్మెన్ హంగామాగా మరుగుదొడ్ల నిర్మాణానికి శిలాఫలకం వేసారు. కానీ నిర్మాణం జరగలేదు. మరి ఆ నిధులు ఏమయ్యాయో ఏమో ముక్కంటీశునికే ఎరుక. రూ.కోటితో 120 గదుల మరుగుదొడ్లను నిర్మించా రన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తుడు దివ్యక్షేత్రంలో అడుగుపెట్టినది మొదలు అందుబాటులో మరుగుదొడ్లను ఏర్పాటుచేసామన్నారు. జలవినాయకుని ఆలయం సమీపంలో రూ.32 లక్షలతో, రాజగోపురం వద్ద రూ.33 లక్షలు టూరిస్టుబస్టాండు వద్ద రూ.18లక్షలతో మరుగుదొడ్లును నిర్మిస్తున్నామన్నారు. పనుల నిర్వహణలో నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేస్తున్నట్లు వివరించారు.దేవస్థానం సారధ్యంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను స్వర్ణముః నదిలో మురుగు కలవకుండా ముందుజాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మరుగుదొడ్లను మహాశివరాత్రి నాటికి అందుబాటులో తెచ్చేవిధంగా పనులు చేస్తున్నామన్నారు. ఈ పరిశీలనలో పాలక మండలి సభ్యుడు సాధనమునస్వామి, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ఇఇ మురళీధర్‌రెడ్డి,ఎఇఇ కిషోర్,వర్క్ఇన్స్పెక్టర్లు ప్రతాప్,సూర్యప్రతాప్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## సిఎం జగన్‌కు కలిసిన ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** నూతనంగా ఆప్కో చైర్మన్‌గా నియమితులైన మంగళగిరి నగరానికి చెందిన వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి శుక్రవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.తనకు ఆప్కో చైర్మన్ పదవిని కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తంచేస్తూ పుష్పగుచ్ఛాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.విజయవాడలో అతిసాధారణంగా ఆప్కో చైర్మన్‌గా చిరంజీవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే ముఖ్యమంత్రిని కలిసి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంగళగిరి చేనేత సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవి మంగళగిరి మున్సిపల్ చైర్మన్‌గాను గతంలో పని చేసి ప్రజల మన్ననలు పొందిన విషయం తెలిసిందే. ఆప్కో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గంజి చిరంజీవికి స్థానికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-లా ఎస్ట్రేంజ్

-ఆల్ఫ్రెడ్ టెనిసన్

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి!

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ ప్రారంభమయింది. పరీక్షావిధానంలో మార్పులు, తప్పులులేని ప్రశ్నాపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీక్‌లు సర్వసాధారణంగా జరుగుతుండడంతో ఈసారి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ముడి పడి ఉండే పదోతరగతి, ఇంటర్మీడియేట్, కొన్ని యూనివర్సిటీలునిర్వహిస్తున్న డిగ్రీకోర్సులు, ఎంసెట్, నీట్‌లాంటి ఇతర కామన్ ఎంట్రన్స్ పరీక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంత సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నాయనేది కాదనలేని వాస్తవం. ఎప్పటికప్పుడు తప్పులు జరగకుండా ప్రశ్నాపత్రాలు రూపొందించి పరీక్షలు పటిష్ట నిర్వహణకు చర్యలు తీసుకుంటామని పాలకులు పాతపాటే పాడుతున్నారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ హామీలపై విద్యార్థుల్లోనూ, వారి తల్లిదండ్రుల్లోనూ నమ్మకాలు కలగడం లేదు. లీక్‌లు, ఒకపక్క తప్పులు, పాలకుల చేతకానితనానికి నిదర్శనంగా మిగులుతున్నాయి. దీంతో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోతుంది. అధికారంలో ఎవరున్నా, ఏ పార్టీఉన్నా పరీక్షల నిర్వహణలో విఫలమవుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో ప్రశ్నాపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతున్నది. ప్రభుత్వాలు విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు వాయిదావేస్తున్నాయి. కొన్నిసార్లు ఈ లీక్‌ల విషయం రాజకీయ పార్టీలు పత్రికావిలేకరుల సమావేశాలు పెట్టి వెల్లడిస్తేకానీ తెలియనిపరిస్థితి. ఈ లీక్‌ల గుట్టురట్టు కాకుండా ఉంటే వారు పరీక్షలు రద్దు చేసే ప్రసక్తేరాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి ప్రభుత్వాలు ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు తయారైరాయాల్సిన సమయానికి వాయిదాపడినా రాసినపరీక్షలు మళ్లీ రాయాలన్నా విద్యార్థులు ఎంతటి నిరాశానిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ప్రశ్నాపత్రాలు లీక్ అయి అది బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నాపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నాపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకివెళ్లిపోతుంటే సంవత్సరం పొడవునా శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరీక్షావిధానంలో ఉన్న లొసుగులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇవి అసలు ఏ దశలో లీక్ అవుతున్నాయి? బాధ్యులెవరు? ప్రశ్నాపత్రాలు తయారు చేసేవారా? లేక సరిచూసి సక్రమంగా ఉన్నాయా? లేదా అని నిర్ధారించేవారా? లేక ఈ పత్రాలు రహస్యంగా ముద్రించేందుకు లక్షలాది రూపాయలు అదనంగా పొందుతున్న ప్రింటింగ్‌ప్రెస్ యజమానులా? లేక రెట్టింపుమొత్తంలో ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటూ రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్టర్‌లా? లేక పరీక్షా కేంద్రాలకు చేరిన తర్వాత అది నిర్వహిస్తున్న అధికారులా? తదితర విషయాలు లోతుగా పరిశీలించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. గతంలో మెడికల్ ప్రశ్నాపత్రాలు రూపొందించిన ప్రొఫెసరే లీక్‌కు బాధ్యులు కాగా మరొకసారి ప్రశ్నాపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ యజమాని బాధ్యుడైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. అంతేకాదు ఆ ప్రింటింగ్ ప్రెస్‌యజమానికి తనకు ఈ ప్రశ్నాపత్రాల ముద్రణ కాంట్రాక్టు విషయంలో సహాయపడిన కొందరు అధికారులకు ఏమేరకు ప్రతిఫలంగా దక్షిణతాంబూలాలు చెల్లించారో అధికారులు కూపీలాగగలిగారు. అవన్నీ రికార్డులకే పరిమితమయ్యాయి. ఇలాంటి సంఘటనలన్నీ విద్యావ్యవస్థప్రతిష్టతను దెబ్బతీస్తున్నాయి. చదువులతల్లి సరస్వతీదేవిని నడిబజారులో విక్రయించే ఘోరపరిస్థితికి చేరడం, చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను కానీ, మరికొన్ని విజిలెన్స్ కాలేజీలను కానీ నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించిన వారిని నిందించాలి. అయితే వారిని విమర్శించే ముందు ఈ పరీక్షల నిర్వహణకు వేలాది రూపాయల జీతభత్యాలు తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న కొందరు అధికారులను నిలదీయాలి. ఆయాశాఖల్లోని కొందరు అధికారుల అవినీతి, ఆశ్రితపక్షపాతం, అశ్రద్ధ వీటన్నింటిని మించి రాజకీయజోక్యం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు పటిష్టచర్యలు తీసుకుంటామని పాలకులు పదే పదే చెప్తున్నా అవి ఆచరణలోమాత్రం కన్పించడం లేదు. కేవలం కొందరు అధికారుల వల్లనే ప్రభుత్వం అప్రతిష్టపాలవుతున్నది. పాలకులు ఇప్పటికైనా కళ్లుతెరిచి ఈసారి జరగబోయే పరీక్షలన్నింటిని పకడ్బందీగా నిర్వహించాలి. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాల నుంచి తొలగించడమే కాకుండా క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేసివారి ఫొటోలను పత్రికలలో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియ చేయాలి. పాలకులు అలాంటి కఠిన చర్యలు తీసుకోకపోతే డబ్బులతో ర్యాంకులు కొనుక్కోవాలని ఆశపడేవారికి, ప్రశ్నాపత్రాల వ్యాపారం చేసేవారికి జంకు భయం ఉండదు. ప్రశ్నాపత్రాల కొనుగోలులో భాగస్వాములవుతున్న కళాశాల యజమానులపై క్రిమినల్ చర్యలు చేపట్టి వారి పేరుపై విద్యావ్యాపారం చేయకుండా నిరోధించాలి. ర్యాంకులు పండించి రాత్రికిరాత్రే కుబేరులు



డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే కానీ డబ్బు లేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.

క్రిస్టఫర్ బావిస్టర్



కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు కానీ నటించే మిత్రుడు శత్రువు కన్నా ప్రమాదకరం.

జాన్గే

## ప్రజావాక్కు



### ఆరోగ్య భద్రత కల్పించాలి

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా భారత దేశంలోఅందరికీ ఆరోగ్యభద్రత ముఖ్యమైనది. 2030 నాటికి ఈ లక్ష్యం చేరుకోవాలన్నది ఐరాస మనదేశానికి దిశానిర్దేశనం ఇచ్చింది. తాజా గణాంకాల ప్రకారం మనదేశంలో 41శాతం లోపు మాత్రమే ఆరోగ్య భద్రత అందుకున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల తెలిపింది. దీనిలో 30 శాతం మహిళలు, 37శాతంమగవారు ఆరోగ్యభద్రత కలిగి ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు ఇందులో పూర్తిగా వెనుకబడి ఉన్నారు. సిక్కు, ముస్లిం మైనారిటీల ప్రజలు, ఇతర బడుగు బలహీనవర్గాల ప్రజలు, గిరిజన ప్రజలు ఆరోగ్యభద్రతలో అట్టడుగున ఉన్నారు. యూనివర్సల్ హెల్త్‌కవరేజ్ అందరికీ అందుబాటులోకి తేవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. ప్రభుత్వఆస్పత్రుల్లో తగినన్ని సదుపాయాలు, వైద్యుల కొరత, అన్ని రకాల రక్తపరీక్షలు, ఎక్సరే, స్కానింగ్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు సదుపాయాలు లేకపోవడం వలన పేదవారు సైతం ప్రతీ ఒక్కరూ ప్రతీచిన్న అనారోగ్యానికి ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పుస్తకాలతో కుస్తీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగులు గ్రంథాలయాలలో ఎక్కువ సమయం ఉంటున్నారు. రాష్ట్రంలోని ప్రతిగ్రంథాలయంలో తగిన వసతులు, కుర్చీలు, టేబుల్స్, ట్యూబ్‌లైట్స్, ఫ్యాన్లు, తాగునీరు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు సరఫరా చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఇళ్ల పథకంలో లోపాలు

పేదలందరికీ ఇళ్ల పథకంకింద వివిధ ప్రభుత్వ కాలనీలలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను కాంట్రాక్టర్లు గాలికొదిలేస్తున్నారు. కనీసం నేలనుఎత్తు చేయకుండా నిర్మాణాలు చేపట్టడం వలన వరద ప్రవాహాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇటీవలి కురిసిన వర్షాలకు కొన్నికాలనీలలో ఇళ్ల గోడలు కూలిపోవడం చూస్తుంటే నాణ్యత ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది. కొన్నికట్టడాలలోపునాది గోడకింద ఇనుప చువ్వలు కనిపించడం, శ్లాబులలో పగుళ్ల వంటి లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఈకార్యక్రమంలో నాణ్యతా ప్రమాణాలను గాలికొది లేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కె.నారాయణస్వామి, వరంగల్‌జిల్లా

### సొల్లు కబుర్లతో కాలక్షేపం?

మూడు రాజధానులు మావిధానం అంటూ మంత్రి బొత్సగారు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. మరో మంత్రి ధర్మాన విశాఖ ఏకైక రాజధాని అంటారు. ముఖ్యమంత్రి రాజ్యాంగంలో రాజధానే లేదని చట్టసభలో రొమ్ము విరుచుకుని మరీ చెబుతారు. మూడు రాజధానుల్లో కూలగొట్టడం తప్పితే మూడు ఇటుకలు పెట్టింది లేదు. మరి వీరి విధానం ఏమిటి అని తరచి చూస్తే ప్రజలకు చెప్పిన హామీలు అమలు చేయలేక వివిధ ప్రాంతాల ప్రజల మధ్య ద్వేషభావాలు పెంచి రాజకీయ లబ్ధిపొందాలన్న కుతంత్రపు ఆలోచన మాత్రమే. వీరికో విధానం అంటూ ఏమీ లేదు. ప్రజలను ఎలామభ్యపెట్టాలా అన్నదే వీరివిధానం. అసలు వారికిపాలించే అర్హతఉన్నదా అన్నదిప్రజలు ఆలోచించుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దిగజారుడు వ్యాఖ్యలు తగదు

ప్రభుత్వ సలహాదారుసజ్జల రామకృష్ణారెడ్డి, పలువురు మంత్రులు చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌లపై వ్యక్తిగత వ్యాఖ్యలు, ధూషణలకు దిగడం వారిలో అభద్రతాభావానికి అద్దం పడుతున్నది. రాజకీయాల్లో ఎవరి ఎత్తుగడలు, వ్యూహాలు వారికి ఉంటాయి. విమర్శలు, ప్రతివిమర్శలు అంశాల ప్రాతిపదికగా ఉండాలేగానీ అసభ్య పదజాలంతో ధూషిస్తే ప్రజల్లో ఉన్న కాస్త విలువ పోతుంది. తప్పితే ఒరిగేది శూన్యం. అధికారంలో ఉన్నవారు ప్రజలకు జవాబుదారీ. ప్రజలకు ఏమి చేస్తామని చెప్పారో చేసి మెప్పించాలి. ప్రత్యర్థులను దూషించి ప్రజల మెప్పు పొందలేరు. ఈ వాస్తవం తెలుసుకోలేకపోతే మట్టికరుస్తారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశంమనది. ప్రజాస్వామ్యవ్యవస్థకు మూలం ఓటు హక్కు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభ పరిణామం. ఇవి అందుబాటులోకి వస్తే ప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది. విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలస వెళ్లి జీవిస్తున్నారు. వారు ఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చు లుభరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. వలసదారులంతా ఉన్న చోటు నుంచే తమ ఓటు హక్కువినియోగించుకునేలా చేయాలన్న ఉద్దేశంతో రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడాన్ని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గాంధేయవాదుల బ్రాందీయం!

**ప్రభుత్వాలు రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న మద్యం ఆదాయం అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావం చూపుతున్నది. తాగుడుమూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైగింక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఎనభై శాతం ప్రమాదాలకు మద్యంమత్తే కారణమని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఏదిఏమైనా పాలకులే పూనుకొని జనానికి మద్యం మత్తు ఎక్కించే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందుకోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసంకాదు. అంతేకాదు మహాత్ముడు చూపించిన బాటలోనే నడుస్తామని చెపుతూ ప్రతిఏడాది క్రమం తప్పకుండా జరుపుకొంటున్న జయంతి, వర్థంతులకు అర్థంపర్థం ఉండదు.**

**దామెర్ల సాయిబాబ**

'జనవరి ముప్పై సోదరా జాతికి ముప్పై నాదిరా, కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్‌కాకుండేనా' అన్నాడోకవి. నిజంగా గాంధీ మహాత్ముడే నేడుంటే ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యం ఇలా ఏరులా పారుండేదా? అనేది అందరిని వేధిస్తున్న ప్రశ్న. రేపు సోమవారం జనవరి 30 తేదీన దేశవ్యాప్తంగా గాంధీ మహాత్ముని వర్ధంతులు జరుపుకుంటారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు చోటా నాయకుల నుంచి దేశ నాయకుల వరకు ఎవరిస్థాయిలో వారు మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటిస్తారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, దేశ ప్రజలకు పిలుపునిస్తారు. ఢిల్లీలోని మహాత్ముని సమాధి వద్దకు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మంత్రులు, మాజీ మంత్రులు, ప్రతిపక్షనేతలు, ఒక్కరేమిటి అందరూ రాజకీయ నాయకులు మహాత్మున్ని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటిస్తారు. హైదరాబాద్‌లో కూడా బాపూఘాట్ వద్దకు వెళ్లి రాష్ట్రనాయకులు ఇదే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు. ఆయనే తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తామని, ప్రజలు ఆ మార్గంలోనే నడవాలని పిలుపునిస్తారు. ఆ ఒక్కరోజు మద్యం తాగడం మానేస్తామని ప్రతిజ్ఞచేసే నేతలు కూడా లేకపోలేదు. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా మహాత్ముని వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా ఆనాటి నుంచి చేస్తూనేఉన్నారు. అలాగే జయంతి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. కానీ దేశంలో ఏదో ఒకటి, రెండు రాష్ట్రాలు తప్ప మద్యం ఏరులైపారుతున్నదనే చెప్పొచ్చు. మద్యాన్ని నిషేధించిన బీహార్ లాంటి రాష్ట్రాల్లో కల్తీ మద్యం తాగి పదుల సంఖ్యలో పేదలు మరణించారంటే నిషేధం ఏలా అమలౌతుందో అర్థమౌతుంది. మహాత్ముడు ఏం చెప్పారు, ఏం చేస్తున్నారు, విధానాలు ఎలా రూపొందిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో ఒక్కసారి మననం చేసుకుంటే మన నేతల మనసులకే తెలుస్తుంది. నిజానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం మద్యనిషేధం. ఆనాడు కాంగ్రెస్‌పార్టీకి సంబంధించే కాదు ఇతర పార్టీలు కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. ప్రధానంగా అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఎన్నో తీర్మానాలు చేశారు. మద్యానికి బానిసై అనారోగ్యం పాలై కుటుంబాలకు కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుండి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఉన్న ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఆనాడు దీనిని విజయవంతంగా అమలు చేశారు. ముఖ్యంగా మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటి ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించింది. అందుకే అప్పట్లో తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండకపోయేవి. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటేనే ప్రజల్లో ఒకరకమైన హేయ భావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. తాగుబోతులైన యువకులకు పెండ్లికావడం కూడా కష్టతరమైన పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆనాటి పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు ఎంత త్రికరణశుద్ధిగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలిపెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కానీ మారిన పరిస్థితులు, కలుషితమైన రాజకీయాలతో 1960ప్రాంతంలో నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా పరిణమించింది. సారా తయారీదారులు కొందరు రాజకీయనాయకుల అండతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వం కోల్పోతుందని, దాన్ని ఎత్తివేయాలనే వాదన లేవదీశారు. దీనికితోడు అప్పట్లో తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం వల్ల ఆదాయం ఆనాడు యాభై కోట్ల రూపాయలకుపైగా ఉండడం ఒకే రాష్ట్రంలో ఒక దగ్గర నిషేధం, మరొక చోట నిషేధం లేకపోవడం వంటి కారణాలతో ఎన్నో తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తిపలికారు. దీంతో ఆనాడు రాష్ట్రప్రభుత్వం మద్యం

ఒక్క మాట

ద్వారా వంద కోట్లరూపాయల ఆదాయం సంపాదనతో ఆరంభమైంది. అప్పటి నుంచి అంచలంచెలుగా పెరుగుతూ వేలాది కోట్లకు చేరుకున్నది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచిపనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా, సారా, మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక దశలో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిపోయింది. సారా రాజుల సామ్రాజ్యాలు ఏర్పడ్డాయి. ప్రైవేట్ సైన్యాలు ఏర్పాటుచేసుకున్నారు. వారి అనుమతి లేకుండా అక్రమంగా సారా అమ్మేవారిపై దాడులు చేయడం లాంటి కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. మరోపక్క రాజకీయ నాయకులు మద్యనిషేధాన్ని ఒక ఆయుధంగా మార్చుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. అధికారపక్షాన్ని ఇరుకునపెట్టేందుకు మద్యాన్ని నిషేధించాలంటూ ఉద్యమాలు ప్రారంభించారు. వారే అధికారంలోకి రాగానే ఆ నినాదాన్ని పక్కకు పెట్టారు. 1990లో నెల్లూరు జిల్లాలో మద్యం బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు ఉద్యమించారు. వీరికితోడుగా కొందరు అధికారులు ఆనాడు కీలక బాధ్యతల్లో ఉన్న రాష్ట్ర గవర్నర్, ఆయన సతీమణి లాంటి వారు కూడా మద్యానికి వ్యతిరేకంగా గళంవిప్పారు. తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి 1994 ఏప్రిల్ ఒకటినసారాను నిషేధించి పాక్షికంగా నిషేధాన్ని అమలుకు శ్రీకారంచుట్టారు. కానీ అప్పటికే ఆరువందల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం కోల్పోతుందని అధికారులు గగ్గోలు పెట్టారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అధికార పీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశాధీశుడు ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించిన ఫలితాలు రావని సంపూర్ణ మద్యనిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. అప్పటికే ఉద్యమిస్తున్న స్వచ్ఛంద సంస్థలతో గొంతు కలిపారు. ఆ ఎన్నికల్లో ఈ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతో ఉపయోగపడింది. ప్రధానంగా మహిళలు ఆ మాటలు నమ్మి అఖండ మెజార్టీతో తెలుగుదేశాన్ని గద్దెనెక్కించారు. వేలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సంపూర్ణ మద్యనిషేధం ప్రకటిస్తూ ఫైలుపై తొలి సంతకం చేశారు. దీంతో మద్యానికి, సారాకు రాష్ట్రంలో ముగింపు పలికినట్లేనని అందరూ సంతోషపడ్డారు. ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెరతీసింది. చంద్రబాబును గద్దెదింపడానికి మళ్లీ కాంగ్రెస్‌నేతలు మద్యనిషేధాన్ని ఒక ఆయుధంగా వాడుకున్నారు. దశలవారీగా తగ్గిస్తామని వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చారు. మేనిఫెస్టోలో కూడా చేర్చారు. కానీ అధికారంలోకి రాగానే ఆ హామీలన్ని విస్మరించి మద్యం ఎలా అమ్మాలి? ఎలా ఆదాయాన్ని పెంచుకోవాలి? అనే మార్గాన్వేషణ చేసి అమ్మకాలకు తెరలేపారు. అప్పటి నుండి మద్యం అమ్మకానికి అదుపు లేకుండాపోయింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా రెండు రాష్ట్రాలు పోటీపడి అమ్మకాలు సాగిస్తున్నాయి. ఆదాయం కోసమే ప్రభుత్వ దుకాణం తెరిపించి మద్యం సేవించండి ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చండి' అంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు నేడు నెలకొన్నాయి. అక్రమ సారాను నిరోధించలేక దానిస్థానంలో పేదలకు అందుబాటులో ఉండేవిధంగా చీప్‌లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. రేపురాబోయే బడ్జెట్లోకూడా ఆయా రాష్ట్రప్రభుత్వాలు మద్యం ఆదాయం మీదనే భారీగా ఆశలు పెంచుకున్నట్లు తెలుస్తున్నది. ఒకప్పుడు ఎక్సైజ్ శాఖ అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ సారా, మద్యం వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఒకపక్క లంచాలు, మరోకపక్క రాజకీయ ఒత్తిడులతో వానపాముల్లా కాలం గడుపుతున్నారు. అందుకు వీరిని నిందించేకంటే ఈ పాపానికి కారకులైన పాలకులను తప్పుపట్టాలి. ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే నేతలు ఎన్ని లక్షల మంది నిరుపేద కుటుంబాలు ఈ మద్యం రక్కసికి బలైపోతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ప్రభుత్వాలు రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న మద్యం ఆదాయం అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావం చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైగింక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఎనభై శాతం ప్రమాదాలకు మద్యం మత్తే కారణమని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఏదిఏమైనా పాలకులే పూనుకొని జనానికి మద్యం మత్తు ఎక్కించే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందుకోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు. అంతేకాదు మహాత్ముడు చూపించిన బాటలోనే నడుస్తామని చెపుతూ ప్రతిఏడాది క్రమం తప్పకుండా జరుపుకొంటున్న జయంతి, వర్ధంతులకు అర్థం పర్థం ఉండదు. ●

# సామాజిక అసమానతలు తొలిగేదెలా?

**ఐ.పి.రావు**

ఎంతో అభివృద్ధి చెందుతుందని పలువురు అంటున్న ప్రస్తుత మన భారతదేశం నుంచి ప్రతి సంవత్సరం లక్షల మంది భారత పౌరసత్వం వదులుకుని, విదేశాల్లో స్థిరపడాలని ఎక్కువ ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా బాగా చదువుకున్న మేధావులు, డాక్టర్లు, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు, వ్యాపారవేత్తలు ఉంటున్నారు. దీనికి ప్రధాన కారణం సమాజంలోఉన్న అసమానతలు, కులాలు, మతాలు, మూఢనమ్మకాలు, రాజకీయ నాయకుల తీర్పు, ప్రభుత్వాల విధానాలు, రకరకాల వివక్షతలు, అభద్రతాభావం, పన్నుపోటు, రెడ్ టేపిజంఇటువంటివి అన్నీ మేధోవలసలకు కారణంగా కనపడుతుంది. మనదేశంలో ఎంతో పేరుప్రఖ్యాతులు ఉన్న ఉన్నతపాఠశాలలో, యూనివర్సిటీల్లో చదువుకున్నవారు, మనదేశ ప్రజలకు, దేశాభివృద్ధికి తోడ్పడకుండా, ఇతరదేశాల్లో స్థిరపడటానికి కారణాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా విశ్లేషణచేయాలి. వారి తెలివితేటలు, నైపుణ్యాలు, సంపద భారత జిడిపికి చేదోడువాదోడుగా ఉండవలసి ఉన్నది. అటువంటి పరిస్థితి పోయి, ఇతర దేశాల జాతీయ ఉత్పత్తికి, ఉద్యోగ కల్పనకు పెరగడానికి కారణం అవుతున్న నేపథ్యంలో మనదేశాన్ని మేధావుల కొరత ఎన్నో ఏళ్లుగా వేధిస్తుందని గ్రహించాలి. ఒక్క 2021లోనే భారత పౌరసత్వం వదులుకున్నవారు 1,60,000 ఒక లక్ష అరవైవేల మందికాగా, ఈ సంఖ్య 2022లో మరింత పెరిగి 1,80,000 ఒక లక్ష యాభైవేల మంది అయ్యారు. భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో మనదేశంలో నైపుణ్యాలు లేని కొరత, మేధావుల కొరత, జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి)కి తీవ్రమైన నష్టంవాటిల్లనుంది. ఇతర దేశాల్లో వయస్సు మల్లిన వారు అనగా వృద్ధజనాభా ఎక్కువగా ఉండుట వలనమనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి యువతులను, మేధావులను ఆకర్షిస్తూ ఆయాదేశాల్లో పౌరసత్వం ఇవ్వడానికి అనేకరాయితీలు ఇస్తున్నారు. అందుచేతనే మనదేశంలో ప్రతిభావంతులైన వారు ముఖ్యంగా డాక్టర్లు, ఇంజినీర్స్ విదేశీ వలసబాట పడుతున్నారు. ముఖ్యంగా ఇటలీ, జపాన్‌లో నేడు 23శాతం మంది 65 సంవత్సరాల వయసుపైబడిన వారు ఉండుటచే, సంతానోత్పత్తి తరుగుదల వలన ఇతర దేశాల యువతను, మేధావులను ఆకర్షిస్తూ వారి దేశాభివృద్ధికిచిత్తశుద్ధితో ముందుకుపోతున్నారు. ఆస్ట్రేలియా, ఇతర యూరోపియన్ దేశాల్లో కూడా వృద్ధ జనాభా పెరుగుదల వలన మనలాంటి దేశాల నుంచి యువతను ఆకట్టుకునేవిధంగా ఆయా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నాయి. మనదేశంలో ఉన్నరాజకీయ, సామాజిక, ఆర్థిక విధానాలు కూడా మనదేశ మేధావులు మనకు దూరంగా వెళ్లడానికి, మనదేశ పౌరసత్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉంటున్నారు. ఇకనైన ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. విద్య, వైద్యం, వాణిజ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మానవ వనరులు, మానవ సంపద సక్రమంగా వినియోగించుకోవాలని నిర్ణయాలు తీసుకోవడంవల్ల జిడిపి వృద్ధి చెందుతుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అధిక ధరలు ద్రవ్యోల్బణం వంటివి కట్టడిచేయాలి. ముఖ్యంగా సామాజిక అసమానతలను పారద్రోలడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ●

# రోజులకే పరిమితమైన ముఖ్యమంత్రులు!

**దాసరి ఆళ్వారస్వామి**

ముఖ్యమంత్రి పదవీకాలం సహజంగా ఐదేళ్లు. ఎన్నికల అనంతరం శాసనసభా పక్షనేతగా నియమితులైన వ్యక్తి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే, మళ్లీ ఎన్నికల వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగితే, మధ్యలో ఏ అడ్డంకులు, అవరోధాలు ఏర్పడకుండా ఉంటే అయిదేళ్ల పదవీకాలం పూర్తవుతుంది. అలా పదవీకాలం పూర్తి చేయకుండా మధ్యలో దిగిపోయే వారుంటారు. అందుకు అనేకానేక కారణాలుంటాయి. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడితే 16మంది ముఖ్యమంత్రులుగా కొనసాగారు. ఆ 16 మందిలో పూర్తికాలం(అయిదేళ్లు) పదవిలో కొనసాగింది ముగ్గురే. వారిలో ఒకరు నందమూరి తారక రామారావు, రెండవ వారు నారా చంద్రబాబునాయుడు, మూడవవారు డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి. మిగిలిన 13మంది పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోయారు. ఢిల్లీ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రిపదవి నుంచి దిగిపోవలసి వచ్చేది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా నియమితులైన డా.నీలం సంజీవరెడ్డి పదవీకాలంమార్పులు అందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఆయన ఆ పదవిలో మూడుసార్లు కూర్చోవటం, దిగిపోవడం జరిగాయి. కాసు బ్రహ్మానందరెడ్డి కూడా మూడుసార్లు కూర్చోవటం, దిగిపోవడం జరిగాయి. ఇలా చీటికి మాటికి పదవుల మార్పిడి కాంగ్రెస్ పార్టీకి అలవాటనే అపఖ్యాతి మూటగట్టుకుంది. ప్రాంతీయ పార్టీ రూపకర్త నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా నియమితులు కావటానికి ఆస్కారం కల్పించింది. ఆయన్ని కూడా సజావుగా అయిదేళ్ల ముఖ్యమంత్రిగా కొనసాగనివ్వకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు కల్పించిన చరిత్ర ఉంది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నుంచి 2004 వరకూ ఏఒక్కరూ అయిదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన దాఖలాలు రాష్ట్రంలో లేవు. 2004లో డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి 2009లో పదవీకాలం అయిదేళ్ల పూర్తయిన తర్వాత కూడా రెండవసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఏ ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రిగా కొనసాగిన చరిత్ర నందమూరి తారక రామారావుదే. 1985-1989 మధ్యకాలంలో ఆయన నిర్విఘ్నంగా ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆ తర్వాత 1995 నుంచి 2004 వరకూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి అత్యధిక సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగిన చరిత్ర సొంతం చేసుకున్నారు. ఇక అత్యల్ప కాలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన చరిత్ర నాదెండ్ల భాస్కరరావుది. ఆయన ఆ పదవిలో 16 ఆగస్టు 1984 నుంచి 16 సెప్టెంబరు 1984 వరకూ కొనసాగి 31 రోజుల ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచారు. ఇంత తక్కువ రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగింది నాదెండ్ల భాస్కరరావు అని ప్రజలు భ్రమ పడుతుంటారు. కాని ఆయన కన్నా తక్కువ రోజులు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పదవి వదులుకున్న వారు దేశంలో చాలా మంది ఉన్నారు. 2016లో హరీష్ రావత్



ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగాఎన్నికైన మరునాడే రాజీనామా చేయాల్సిన విపత్కర పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పదవిని చేపట్టిన మరునాడే ఆయన రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీ చరిత్రలో రికార్డు నెలకొల్పారు. అంతకుముందు 1998లో జగదంబికా పాల్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి, అక్కడి రాజకీయ పరిణామాల కారణంగా మరునాడే పదవి నుంచి దిగిపోకతప్పిందికాదు. కర్ణాటక తాజా మాజీ ముఖ్యమంత్రి వారిద్దరి తర్వాత స్థానంలో నిలిచారు. మూడవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన యడ్యూరప్ప ముఖ్యమంత్రి పదవీకాలం మూణాళ్ల ముచ్చటగా ముగిసిపోయింది. శాసనసభలో సంపూర్ణ మెజారిటీ లేకపోయినా కర్ణాటక గవర్నర్ యడ్యూరప్ప చేత ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. రాష్ట్రంలో నిరసనవెల్లువలు సుప్రీంకోర్టును తాకాయి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 15 రోజుల బలపరీక్ష గడువు కుదించబడి, బలపరీక్ష కూడా ఎదుర్కోకుండానే ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేసిన యడ్యూరప్ప తక్కువ రోజుల ముఖ్యమంత్రుల జాబితాలో మూడవ వారిగా నిలిచారు. 2007లో భారతీయ జనతాపార్టీతరపునే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన యడ్యూరప్ప కేవలం ఏడు రోజులు ముఖ్యమత్రిగా కొనసాగి రాజీనామా చేయక తప్పలేదు. 1968లోకాంగ్రెస్ అభ్యర్థిగా బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన సతీష్ ప్రసాద్‌సింగ్‌అయిదు రోజులు, 1990లో జనతాదళ్ అభ్యర్థిగా హరియానా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఓ.పి. చౌతాలా కూడా అయిదు రోజులే ముఖ్యమంత్రిగా కొనసాగారు. వీరి తర్వాత స్థానం నితీష్ కుమార్ ఆక్రమించారు. 2000సంవత్సరంలో సమతాపార్టీ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టింది కేవలంఎనిమిది రోజులు. 1969లో కాంగ్రెస్‌పార్టీ తరపున బీహార్ ముఖ్యమంత్రిగా నియమితులైన బాలపాశవాన్ శాస్త్రి పదవీకాలం 13 రోజులు మాత్రమే. 1998లో కాంగ్రెస్ తరపున మేఘాలయరాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన యస్.సి మారన్ పదవీకాలం కూడా 13రోజులే. 1991లోఎస్.జె.పి అభ్యర్థిగా హరియానాముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఓ.పి చౌతాలా పదవీకాలం 14 రోజులు. 2008లో కాంగ్రెస్ అభ్యర్థిగా మేఘాలయ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన డి.డి లపంగ్ పదవీకాలం 16 రోజులే. 1961లో కాంగ్రెస్ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా నియమి తులైన దీప్ నారాయణ్‌సింగ్ పదవీకాలం 18రోజులు. 1983లోఎ.ఎల్.హెచ్.సి అభ్యర్థిగా మేఘాలయ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన బి.బి. లింగ్డో పదవీకాలం 30రోజులు. 1968లోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా నియమించబడిన బి.పి. మాండల్ పదవీకాలం 31రోజులే. 1984లో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల భాస్కరరావు పదవీకాలం 31రోజులే. ఇలాసుమారు 15 మందివరకూ రెండవ నెలలోకి ప్రవేశించకుండానే ముఖ్యమంత్రి పదవులకు రాజీనామా సమర్పించారు. రోజుల వ్యవధిలో పదవులకు రాజీనామా సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీవారు ఏడుగురు, బిజెపి వారు ఒకరు ఉన్నారు. తక్కువ రోజులకే ముఖ్యమంత్రులుగా రాజీనామా సమ ర్పించిన రాష్ట్రాలు బీహార్, మేఘాలయ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ 17వ ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలుచేపట్టి మూడున్నరేళ్లుదాటింది. మిగిలిన కాలాన్ని పూర్తి చేస్తే అయిదేళ్లు పూర్తి చేసిన డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత నాలుగవ ముఖ్యమంత్రిగా నిలుస్తారు. ●

## ఆర్‌సెట్‌లో మెరిసిన ఆణిముత్యం

**అరకులోయ, జనవరి 27 (ప్రభాతవార్త)**

అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒప్పంద అధ్యాపకురాలు యేడువాక విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీఆర్‌సెట్)లో 11వ ర్యాంకు సాధించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం చరిత్ర విభాగంలో కేటాయించిన ఒకేఒక్క పార్ట్ టైం సీటును సాధించగలిగారు. విజయలక్ష్మి గతంలో ఫుల్ టైం పి.హెచ్.డి.కి అర్హత సాధించినప్పటికీ ఉద్యోగ రీత్యా వినియోగించుకునేందుకు అవకాశం కుదరలేదు. చాలాకాలం తరువాత వెలువడిన నోటిఫికేషన్ కావడం వలన గట్టి పోటీని ఎదుర్కొని తాను ఆశించిన సీటు సాధించ గలిగానని విజయలక్ష్మి అన్నారు. ఆమె గతంలో ఏపీసెట్‌లో అర్హత సాధించి గత యేడాది జిల్లా ఉత్తమ ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి చేతుల మీదుగా పురస్కారం పొందారు. ఉత్తమ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి యువ నాయకత్వ పురస్కారాలను భారత ప్రభుత్వంనుండి పొందియున్నారు. విజయలక్ష్మిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## పి.హెచ్.డిలో సీటు సంపాదించిన రసాయన శాస్త్ర అధ్యాపకురాలు

**అరకులోయ, జనవరి 27 (ప్రభాతవార్త)**



రసాయనశాస్త్ర అధ్యాపకురాలు ఎం.అనిత కుమారి(48) నల్లి ఎనిమిదవ ర్యాంకు సాధించి ఆమె కూడా పార్ట్ టైం పి.హెచ్.డి లో సీటు సంపాదించారు. ఆమెను కూడా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## లోకేష్ యువగళం పాదయాత్రతో టిడిపి విజయం తథ్యం

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహాం

**అరకులోయ జనవరి 27 (ప్రభాతవార్త)**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టి న యువగళం మహా పాదయాత్రతో టీడీపి విజయం ఖాయమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహాం అన్నారు. శుక్రవారం కుప్పంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం మహాపాద యాత్రకు సివేరి అబ్రహాం ఆధ్వర్యంలో అరకులోయ నియోజక వర్గం నుండి పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు విజయం తెలుగు దేశం పార్టీ దేనని అన్నారు. లోకేష్ చేపట్టిన పాదయాత్రతో వైసిపి పతనం ప్రారంభమయ్యిందన్నారు. వైసీపీ ప్రభు త్వ పాలనపై ప్రజలు విసిగి చెంది ఉన్నారని, తెలుగుదేశం పార్టీ విజయాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో టిడిపి అఖండ విజయం సాధిస్తుందని, అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు.

## కాఫీ రైతులకు ఐటీడీఏ చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి

### గిరిజన సంఘం నాయకుల డిమాండ్

**గూడెంకొత్తవీధి జనవరి 27 (ప్రభాతవార్త)**



గూడెంకొత్తవీధి కాఫీ రైతులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.60 కోట్ల పాత బకాయిలను వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జీకేవీధి మండలంలో కొర్ర బాలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చిన్నయ్య పడాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఎకరానికి నాలుగు దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ప్రోత్సాహక నిధి చెల్లిస్తున్నారని 2018 నుండి 2021 వరకు 47 వేల మంది రైతులకు 60 కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం ఐటిడిఏ బకాయిలు రైతులకు చెల్లించలేదని మండిపడ్డారు. ఆ బకాయిలు ఇంతవరకు ఎందుకు చెల్లించ లేదో నాలుగు సంవత్సరాల పాటు రైతులకు రావలసిన డబ్బులు ఇప్పించాలని వదిలిపెట్టారని ప్రశ్నిస్తే లేదని హెచ్చరించారు. ఐటీడీఏ వరకు రైతులు వచ్చి అడిగే పరిస్థితి తెచ్చుకోవద్దని ఐటీడీఏ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు అప్పలరాజు బుజ్జిబాబు, చంటిబాబు, గడుతూరి సత్య నారాయణ, రామారావు, పది పంచాయితీల కాఫీ రైతులు పాల్గొన్నారు.

## పలు అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

**గూడెంకొత్తవీధి జనవరి 27 (ప్రభాతవార్త)**



గూడెంకొత్తవీధి మండల కేంద్రం పరిధిలో పలు సమస్యలపై పంచాయితీ స్థాయి అధికారులతో గూడెంకొత్తవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి సమస్యలపై అధికారులందరూ దృష్టి సారించాలని సమస్యలను వెంటనే తెలియజేసి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ వైయస్సార్ బీమా, జగనన్న చేదోడు, పుట్టినిటి పాఠశాలల తనిఖీలు, అంగన్వాడీ కేంద్రాలను ప్రతి రోజు తనిఖీలు నిర్వహించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసులు చెప్పారు. శాని టేషన్ మీద శ్రద్ధ తీసుకుని మండలంలో ప్రతి పంచాయితీ పరిశుభ్రంగా ఉండడానికి కార్యదర్శులు శానిటేషన్ తప్పనిసరిగా చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఏఈఈ భగవంతరావు, ఈఓపీఆర్డీ పాపారావు, పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి

### టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పూజలు చేసిన జీకేవీధి టిడిపి నాయకులు

**గూడెంకొత్తవీధి జనవరి 27 (ప్రభాతవార్త)**



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో యువనేత తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని గూడెంకొత్తవీధి మండలం టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు జి అద్దరివీధి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని రాబోయే ఎన్నికలలో విజయకేతనం ఎగురవేయాలని అన్నారు. అందుకు మండల స్థాయి నుండి గ్రామస్థాయి నాయకులు అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, మాజీ టి డి జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు చెక్క, నాగరాజు, జీకేవీధి పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షులు చంటిబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులదొంగలపై చర్యలు లేవు...

### ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 24 గంటల్లో నిందితులను రిమాండుకు తరలించాలి

**ముంచంగిపుట్టు, జనవరి 27 (ప్రభాతవార్త)**




నిందితులను గో హత్య నిరోధక చట్టం అమలు చేసి చట్టపరమైన కఠిన చర్యలు వెంటనే తీసు కోవాలని పోలీస్ స్టేషన్ గేటు వద్ద నష్టపోయిన గిరిజనులు ఆందోళన చేపట్టారు. అనంతరం అక్కడ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వచ్చి మానవహారం ఏర్పడ్డారు. ఫిర్యాదు చేసి ఐదు రోజులు గడుస్తున్న నేటికి నిందితులను ఏటువంటి చర్యలు లేకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని గిరిజన రైతులు పేర్కొన్నారు. 24 నమోదు చేసి సుమారు 24 గంటలు గడిచినప్పటికీ నింది తులను స్టేషన్ పరిధిలో ఉంచడం ఎంతవరకు సమంజసం అని రైతులు ఆందోళన చేపట్టారు. నిందితులను తక్షణమే రిమాండ్‌కు తరలించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మినుములు పుట్టు, జంగం సరిగా గ్రామాలతో పాటు, పలు గ్రామాల గిరిజన బాధితులు, రైతులు పాల్గొన్నారు. కించాయి పుట్టు సర్పంచ్ సీసా సుబ్బారావు, పలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ఓం శాంతి జిల్లా నాయకురాలు అంబిడి పుణ్యవతి అంతిమ యాత్ర

### పాడె మోసిన దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, జనవరి 27 (ప్రభాతవార్త)**



ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ చీకుచింత గ్రామంలో ఓం శాంతి జిల్లా నాయకురాలు అంబిడి పుణ్యవతి విశాఖపట్నంలో ఉంటూ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దారెల సర్పంచ్ పాండురంగ స్వామి చీకుచింత గ్రామంలో చేరుకుని పుణ్యవతి భౌతిక కాయానికి నివాళి అర్పించిన అనంతరం గిరిజన ప్రాంతంలో మొదటి ఓం శాంతి సంప్రదాయ పద్ధతిలో అంతిమ యాత్ర చేయడం జరిగింది. స్వయాన సర్పంచ్ పాండురంగ స్వామి పాడె మోసి ఓం శాంతి సంప్రదాయ పద్ధతిలో ఖననం చేశారు. పుణ్యవతి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి మనోధైర్యాన్ని నింపాలని దేవుణ్ణి కోరుతున్నానని దారెల సర్పంచ్ పాండురంగ స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాంగి మలిభార్జున్, సుజనకోట సర్పంచ్ రమేష్, మండి కిషోర్ కుమార్, సుబ్రమణ్యం, లక్ష్మీపేట మాజీ సర్పంచ్ నారంజి ప్రసాద్, మండి నాగేశ్వరరావు మాస్టర్ లైకాన్ పాల్గొన్నారు.

## పివిటిజిల అభివృద్ధి సమీక్షకు, జీవన స్థితిగతుల పరిశీలనకు కేంద్ర బృందం

### ఐటిడిఎ పిఒ గోపాల కృష్ణ

**పాడేరు, జనవరి 27,ప్రభాతవార్త**

జిల్లాలోని పివిటిజి గిరిజనుల అభివృద్ధి సమీక్ష, వారి జీవన స్థితిగతులు పరిశీలనకు కేంద్ర బృందం పర్యటిస్తుందని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సిఎస్ఆర్, పిఇటి ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ ఆర్.జే. కచప్, కంపెనీ సెక్రటరీ కుంజ్ బిహారి, చీఫ్ మేనేజర్ బిస్మిత దాస్‌లను నామినేట్ చేసిందని, వారు ఈ నెల 28 నుండి 30 వరకు మూడు రోజులు పర్యటిస్తారని తెలిపారు. ఈ పర్యటనలో బృందం దొంగ్రియ ఖోండ్, బోండ పోర్జ, పోరంగి పోర్జ పివిటిజి గ్రూపుల సభ్యులను కలుస్తారని తెలిపారు. వారి పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున గిరిజన సంక్షేమ సంయుక్త సంచాలకులు బి.మల్లిఖార్జున రెడ్డి, ఐటిడిఎ ఎపిఓ వి.ఎస్.ప్రభాకర్‌రావు, విశాఖపట్నం టిసిఆర్, టిఎం ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ జి.చిన్నబాబు, ఐటిడిఎ ఎపిఓ ఎం.వెంకటేశ్వరరావు, ఏపీఎస్ఆర్‌టీసీ జనరల్ మేనేజర్ సి.ఎ.మనికుమార్, ఐటిడిఎ డిడి ఐ.కొండలరావు పాల్గొంటారన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో సంబంధిత తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఇఓలు, సహాయ ఇంజనీర్లు, వ్యవసాయ శాఖల అధికారులు సహకరించాలని పిఓ కోరారు.

## అరకు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా కిమిడి దేవి నియామకం

**పాడేరు, జనవరి27,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అరకు పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా కిమిడి దేవిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దేవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించిన పార్టీ అధిష్టానం పెద్దలకు, అలాగే రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అరకు పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకు రావడానికి తనవంతు కృషి చేస్తానని త్వరలో అల్లూరి జిల్లా గిరిజన గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్లమెంట్ అధ్యక్షురాలు కిమిడి దేవి పేర్కొన్నారు.

## కృష్ణాపురం యువతకు వాలీబాల్ కిట్లు

**భీమునిపట్నం, జనవరి 27, ప్రభాతవార్త**



పద్మనాభం మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన యువకుల వాలీబాల్ కిట్ పాడవడంతో ఆటలకు ఇబ్బంది పడ్డారు. ఈవిషయం తెలుసుకున్న ఎంపీటీసీ లక్ష్మి తన సొంత నిధులు వెచ్చించి యువకులకు కొత్త వాలీబాల్ కిట్‌ను కొనుగోలుచేసి వారికి శుక్రవారం అందజేశారు. టి.ఎన్.ఎస్.ఎఫ్. భీమిలి నియోజకవర్గం అధ్యక్షుడు కంటుబోతు సుమంత్ నాయుడు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**ఆనందపురం జనవరి27, ప్రభాతవార్త**

ఆనందపురం మండలం గంభీరం పంచాయితీలో పేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కులం మతం ప్రాంతం పార్టీలకు అతీతంగా జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. గంభీరం పంచాయితీలో సర్పంచ్‌గా టిడిపి అభ్యర్థి గెలిచినా ఈ మూడేళ్లలో 1400 కుటుంబాలకు అభివృద్ధి క్రింద 5 కోట్లు 75 లక్షలు, సంక్షేమం క్రింద 12 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి గడపకు ఏదో ఒక సంక్షేమ పథకం అందివ్వడం జరిగిందని జగన్‌మోహన్ రెడ్డి ప్రజలు కోసం ఎక్కువ పని చేసి తక్కువ మాట్లాడే నాయకుడని జగనన్న కోలనీలు 356 ఇవ్వడం జరిగిందన్నారు. కొన్ని పంచాయితీలలో ప్రత్యర్థులు ఇవ్వవద్దని కోర్టులో కేసు వేసి ఆపడం వలన ఇవ్వలేకపోవడం జరిగిందన్నారు. శుక్రవారం 830 మంది పేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని పేదల కోసం పని చేసే జగన్‌మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించి మరిన్ని సేవలు అందించడానికి అవకాశం కల్పించాలన్నారు. నేను ఉన్న నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందించడం లో అధికారులు అలసత్వం చూపితే సహించేది లేదని ఖరాఖండిగా మాట్లాడారు. అనంతరం 830 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లను స్టవ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ ఎంపీపీ, ఎంపీపీ పాంద్రంకి శ్రీను బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు ఎంపీడీవో లవ రాజు, ప్రభుత్వ అధికారులు ఎంపిపి వైస్ ఎంపిపిలు జెడ్పిటిసి ఎంపిటిసిలు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి : ప్రగడ నాగేశ్వరరావు

### ఈ నెల 30నుంచి పట్టణంలో అన్నాక్యాంటీన్ ప్రారంభం

**యలమంచిలి, జనవరి 27 ప్రభాతవార్త**



టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయ వంతం కావాలని మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ సమన్వయ కర్త ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల నూకాంబిక అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం యలమంచిలి టీడీపీ కార్యాలయం నుంచి నూకాంబిక అమ్మవారి ఆలయం వరకు ర్యాలీగా వచ్చి 101 కొబ్బరి కాయలు కొట్టి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 30న పట్టణంలో మరలా అన్నా క్యాంటీన్‌ని ప్రారంభిస్తున్నామని రూ.5కే పేదవారికి, వివిధ పనులపై పట్టణానికి వచ్చే వారికి రోజుకు 200మంది వరకు భోజనం పెడతామని ఆయన మీడియాకి తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, జిల్లా టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు గొర్లె నానాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడారి వీర వెంకట రమణబాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఐటీడీపీ ఇన్‌చార్జి పెయ్యల రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ, క్లస్టర్ 2 ఇన్‌చార్జ్ బోద్దపు శ్రీనివాసరావు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గొర్లె బాబురావు, 20వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ బోద్దపు నాగేశ్వరరావు, ఏరియా ఇన్‌చార్జి కరణం రవికుమార్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ ఆడారి ఆదిమూర్తి, రూరల్ పార్టీ అధ్యక్షులు కె.విజయబాబు, తెలుగు యువత భీశెట్టి చిన్నారావు, రాంబిల్లి మహిళా టీడీపీ నాయకులు దళ్ళమ్మ దేవి తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో అంధకారం... ఇబ్బందులు పడ్డ ప్రజలు

**యలమంచిలి, జనవరి 27 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలోని మెయిన్ రోడ్డు అంధకారంలో ఉండడంతో వాహన చోదకులు, పట్టణ ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. ప్రధానంగా గవర్నమెంట్ హాస్పటల్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు వీధిలైట్లు వెలగడంతో ప్రధాన మెయిన్ రోడ్డు అంధకారంలో ఉంది. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి స్ట్రీట్ లైట్లు వెలిగేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు కనీసం వీధి దీపాలు కూడా వెలిగించలేని పరిస్థితుల్లో ఉన్నారంటూ పట్టణ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు.

## సన్నీకి సాయి సమితి ఆర్థిక సాయం

**మాడుగుల, జనవరి 27 ప్రభాతవార్త**




మాడుగుల మోదమాంబ కోలనీకి చెందిన ద్రాక్షారాపు సన్నీ 3నెలలు క్రితం కరెంటు షాకుకి గురై తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. మాడుగుల శ్రీ సత్య సాయి సేవా సమితి వారు శుక్రవారం రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనారోగ్యం నుంచి కొద్దిగా కోలుకొని క్షేమంగా వుండాలని శ్రీ సత్య సాయికి ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ కే శ్రీనివాసరావు మాస్టర్ పి బలరాం కే రాజుకొండ, మూర్తి పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**మాడుగుల జనవరి 27 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో ఉపాధ్యా యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం మాడు గుల జరిగిన మండల ఉపా ధ్యాయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల లోనూ ఉపాధ్యాయులు వారు నిర్వహించాల్సిన విధులు విధా నాలు విధిగా అమలు చేయాలని సూచించారు. వర్క్ పుస్తకాలు నిర్వహణలోనూ, డైరీ నిర్వహణలోనూ, పాఠ్యాంశాలు బోధనలోనూ, పేపర్ వేల్యూషన్ విధానం లోనూ ఎప్పుడు జాగ్రత్తగా వివరించాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో కూడా జాగ్రత్తగా ఉండాలని ఉండాలని సూచించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు సంబంధిత ఉపాధ్యా యులు మరింత అప్రమత్తంగా ఉండి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.



## స్కిల్ హబ్ ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**మాడుగుల జనవరి 27 ప్రభాతవార్త**

స్కిల్ హబ్ శిక్షణ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ జి లక్ష్మయ్య, జెసిబి పద్మావతి శుక్రవారం మాట్లాడుతూ మాడుగుల నియోజవర్గంలో గల మాడుగుల, దేవరపల్లి చీడికడ, కే కోటపాడు మండలాలలో ఉన్న యువతీ యువకులు ఈ అవకాశం సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్ ట్రైనింగ్ సెంటర్ వద్ద పదవ తరగతి నుండి పిజి వరకు అర్హత ఉన్న వాళ్లకి 3 నెలలపాటు నర్సింగ్, మెకానిక్ వర్క్ కోర్సులుపై ఉచిత శిక్షణ, బస్ పాస్ సౌకర్యం ఇచ్చి ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్స్, ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగం కల్పించబడుననీ తెలిపారు. ఆసక్తి ఉన్న యువతి యువకులు స్కిల్ హబ్‌లో సంప్రదించాలని తెలిపారు. అర్హత పట్టా, బయోడేటా, ఆధార్ కార్డు, ఫోటోతో మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాల బతుకు 30న ఉదయం 9గం.కు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## నక్కపల్లి మండలానికి ఇన్‌చార్జి తహశీల్దార్‌గా నీరజ

**నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



నక్కపల్లి మండలానికి ఇన్‌చార్జి తహశీల్దార్‌గా ఉపతహశీల్దార్‌గా విధులు ప్రస్తుతం నిర్వహిస్తున్న నీరజను (ఎఫ్ఎసి)గా జిల్లా కలెక్టర్ నియమించారు. ఇక్కడ ఆరునెలల పాటు పనిచేసి సుబ్రహ్మణ్యం శాస్త్రి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించడంతో ఆయన స్థానం పూర్తిస్థాయి తహశీల్దార్ వచ్చే వరకు ఉపతహశీల్దార్‌గా ఉన్న నీరజ పూర్తి బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మండలంలో రెవెన్యూ పరమైన సమస్యలపైన ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పరిశీలించి సకాలంలో పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## అనాధ పిల్లలకు భోజన వసతి

**నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



విద్యుత్ కార్మికుల దినోత్సవం సందర్భంగా యలమంచిలి ప్రేమ సమాజం వద్ద అనాధ పిల్లలకు నూకాంబిక ఎలక్ట్రికల్ యూనియన్ అనకాపల్లి యూనిట్ ఆధ్వర్యంలో నక్కపల్లి కార్మికులు భోజన వసతి ఏర్పాటు చేశారు.

# ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట న్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాథుడు

కైలాస నాథుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాథుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్థమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరఏరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

### వినోదానికి కేరాఫ్

విశాఖ కైలాసరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్లకు రూ.110, పిల్లలకు (4 నుంచి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది.

కైలాస గిరిలో పిల్లలకోసం ప్రత్యేక పార్కులు, ఆట పరికరాలు అందుబాటులో ఉంటాయి. గుర్రపు స్వారీను కూడా ఇక్కడ ఎంజాయ్ చేయవచ్చు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఆకర్షించే అమ్యూజ్‌మెంట్ పార్క్ మరో అదనపు ఆకర్షణ. ఇందులో పెద్దలకురూ.40, పిల్లలకు రూ. 20 (3 ఏళ్ల లోపు) ప్రవేశ రుసుము వసూలు చేస్తారు. వాతావరణ విషయాలను తెలుసుకునే డాప్లర్ వెదర్ రాడార్ స్టేషన్‌నుకూడా కైలాసరిలో పర్యాటకులు వీక్షించవచ్చు. పార్క్ ముందు భాగంలో ఉండే టైటానిక్ వ్యూ పాయింట్ నుంచి సాగర తీర అందాలను చూడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. వేసవి కాలం, శీతాకాలం సమయాల్లో కైలాసగిరికి టూరిస్టుల తాకిడి అధికంగా ఉంటుంది. కైలాస గిరి మ్లె మార్గం, రోడ్డు మార్గం, రోప్ వే మార్గం ద్వారా పర్యాటకులు చేరుకోవచ్చు. వీటిలో రోప్ వే ప్రయాణం టరిస్టులకు మరపురాని విధంగా ఉంటుంది. నగర అందాలను వీక్షిస్తూ సాగే ఈ ప్రయాణాన్ని పర్యాటకులు తప్పక ఆస్వాదించి తీరాలి. ఇందులో రానూ పోను పెద్దలకు రూ.75, పిల్లలకు రూ.40 రుసుము వసూలు చేస్తారు.

### ఎలా చేరుకోవాలి...

విశాఖపట న్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 10.5 కిలోమీటర్లు. రైల్వే స్టేషన్ నుంచి 11.7 కిలోమీటర్లు, ఎయిల్ పోర్ట్ నుంచి 18 కిలోమీటర్లు దూరంలో కైలాసగిరి పర్యాటక ప్రాంతం ఉంటుంది. ఇక్కడికి పర్యాటకులు బస్సు, ఆటో, క్యాబ్ రవాణా ద్వారా సులభంగా చేరుకోవచ్చు.

కైలాసగిరి భారత దేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఉన్న ఒక కొండపైన ఉన్న ఉద్యాన వనం. ఈ పార్క్ విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ చేత అభివృద్ధి చేయబడింది. ఇది 380 ఎకరాల (150 హెక్టార్లు) భూభాగం, ఉష్ణమండల చెట్లతో కప్పబడి ఉంటుంది. 360 అడుగుల (110 మీ.) వద్ద ఉన్న కొండ, విశాఖపట్నం పట్టణాన్ని విస్తరిస్తుంది.

2003లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కైలాసరిని ఉత్తమ పర్యాటక ప్రదేశంగా గుర్తించింది. సగటున, సుమారు మూడు లక్షల మంది భారతీయ, విదేశీ పర్యాటకులు ప్రతి సంవత్సరం ఈ ఉద్యానవనాన్ని సందర్శిస్తారు. వాతావరణాన్ని కాపాడటానికి, వుడా ఈ కొండను ప్లాస్టిక్ రహిత మండలంగా ప్రకటించింది. ఒక కేబుల్ కారులో కొండ పైభాగానికి చేరుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది మొదటిది.



# గ్రామీణ వలసలు ఆపాలి

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చొరవ తీసుకోవాలి

## ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

**మాధవధార, జనవరి 27 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాలలో తాగునీరు, సాగునీరు, ఉపాధి, సక్రమంగా లభించక కరువు కాటకాలతో గ్రామీణ రైతులు, రైతుకూలీలు పట్టణ బాట పట్టడం ఎక్కువ అయిందని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు తెలిపారు. గతవారంలో ఒక్క కర్నూలు జిల్లాలోనే గ్రామాల నుండి పదివేల మంది బ్రతుకు తెరువుకోసం పట్టణాలకు వలస వెళ్ళారని వార్తలు వచ్చాయని కన్న బిడ్డలను, వృద్ధ తల్లిదండ్రులకు అప్పజెప్పి కన్న తల్లి వంటి పుట్టి, పెరిగిన ఊరు వదిలి వెళ్ళటం ఎంతైనా బాధాకరం అని ఇక పట్టణాలు, నగరాలు వలసల సమూహంతో మురికివాడలు, జల, వాయు కాలుష్యం వంటి ఎన్నో సమస్యలకు తోడు కొత్తగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలతో పౌర సేవలు అందించలేక స్థానిక యంత్రాంగాలు సతమతం అవుతున్నామని గతంలో అమెరికా వంటి దేశాలు నగరాలపై ఒత్తిడి తగ్గించుకోవడానికి గ్రామణ ప్రాంతాలలో నివసించాలనుకునే వారికి ఎన్నో ప్రోత్సహకాలు ఇచ్చాయని తాజాగా జపాన్ ప్రభు త్వం కూడ ఈ ఒత్తిడి తగ్గించుకోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు కొంత డబ్బు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. అదే విధంగా మన ప్రభుత్వాలు కూడ తక్షణమే గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా నివసించాలని భావించే వారికి కొంత ఆర్థిక సాయం చేసి అక్కడ ఉన్నవారికి ఉపాధి లేక వలసలు బాటపడుతున్న నిరుపేద కుటుంబాలను కూడా పొలం పను లకు సీజన్ వచ్చేవరకు ప్రతి నెల కొంత ఆర్థిక సహాయం, రేషన్ బియ్యం, కందిపప్పు, నిత్యావస రాలు ఉదారంగా అందించాలని మూల వెంకట్రావు అన్నారు. పనికి ఆహార పథకం రోజులు పెంచి గ్రామీణ చెరువులు, కాలువలు మరమ్మతులు చేయించాలని పాడి గేదెలు కొనుగోలుకు నామమాత్రపు వడ్డీలకు నిధులు మంజూరు చేయడం వంటి చర్యలతో పేద గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని అన్ని మండల కేంద్రాల్లో సమగ్ర విద్య, వైద్యం, ప్రభుత్వ సిబ్బందికి నివాస భవ నాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిన్నతరహా నీటి ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని అప్పుడే గ్రామాల నుంచి వరుసలు తగ్గుతాయని ఈ విషయమై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే దృష్టి సారించాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరుపున స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు వినయ పూర్వకంగా అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.

# ఆదర్శనీయం ఆదర్స్ హిందీ ప్రేమిమండలి సేవలు

**భీమునిపట్నం, జనవరి 27, ప్రభాతవార్త**



రాష్ట్ర భాష విశారద, ప్రవీణ, మధ్యమలో ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదర్శ హిందీ ప్రేమి మండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు చేతులమీదుగా సర్టిఫికెట్స్‌ను పంపిణీ చేశారు. గంటా నూకరాజు మాట్లాడుతూ భీమిలి ఆదర్స్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు తన శక్తికి మించి విద్యార్థులకు విశిష్ట సేవలు అందిస్తున్నారన్నారు. హిందీ ప్రాముఖ్యతను ప్రతీ పాఠశాలకు వెళ్లి తెలియజేసి విద్యార్థిని, విద్యార్థులకు విశారద, ప్రవీణ, మధ్యమ పరీక్షలు రాయించి వారిని ఉత్తీర్ణులు చేసే బాధ్యతను తీసుకొని, వారికి కావలసిన మెటీరియల్ ను సమకూర్చి పిల్లలకు అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా సంవత్సరంలో వందలమంది విద్యార్థుల చేత పరీక్షలు రాయించి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని కృష్ణారావు మాస్టర్‌ను గంటా నూకరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వాగ్దేవి సుదీక్ష బారసాల ఫంక్షన్



**భీమునిపట్నం, జనవరి 27, ప్రభాతవార్త**

భీమునిపట్నం జడ్పిటిసి, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు మనవరాలు చిరంజీవి వాగ్దేవి సుదీక్ష బారసాల ఫంక్షన్‌లో భీమునిపట్నం నియోజకవర్గం నాయకులు వైస్ ఎం.పి.పి. బోని బంగారు నాయుడు, సింగనబంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ, గాడు తాటినాయుడు, గాడు అప్పలనాయుడు, ఎస్.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర నిరాటంకంగా సాగాలి



**ఆనందపురం, జనవరి 27, ప్రభాతవార్త**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర నిరాటంకంగా కొనసాగాలని కోరుతూ ఆ పార్టీ యువ నాయకుడు వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ శ్రేణులను ఉత్తేజ పరుస్తున్నారు. యువగళం పేరుతో వస్తున్న లోకేష్‌ను అందరూ ఆదరించాలని చెబుతూ అతని చిత్రపటాన్ని పట్టుకొని ప్రచారం చేస్తున్నారు. 400 రోజులు 4000 కిలోమీటర్ల పాదయాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. తొలిసారిగా కుప్పంలో అడుగు పెట్టిన లోకేష్‌కు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టడం పార్టీ పునర్ వైభవానికి సంకేతాలుగా అభివర్ణించారు. అయినప్పటికీ మధ్యలో అపస్తృతులు ఎదురైనప్పటికీ దాటిగా లోకేష్ పాదయాత్ర జరపటం ఆనందదాయకమన్నారు. నవీన్ జ్ఞానేశ్వర్ ఇచ్చిన పిలుపుమేరకు మండల పార్టీ శ్రేణులంతా హర్షం వ్యక్తం చేశారు.



# స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం

**భీమునిపట్నం, జనవరి 27, ప్రభాతవార్త**

జీవిఎంసీ భీమిలి జోనల్ కమిషనర్ బి.రాము ఆధ్వర్యంలో శుక్రవారం 3వ వార్డు పరిధిలో గల బోయ వీధిలో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పల కొండ, టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన తహశీల్దార్‌కు ఘన సన్మానం

**నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



నక్కపల్లి తాసిల్దార్‌గా పనిచేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి లభించిన సుబ్రహ్మణ్యం శాస్త్రిని శుక్రవారం మధ్యాహ్నం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా నర్సీపట్నం ఆర్డీవో జయరాం హాజరై ఎస్పీసీగా పదోన్నతి పొందిన సుబ్రహ్మణ్యశాస్త్రిని దుశ్శాలువాతో సత్కరించారు. ఎంపీడీవో డి.సీతారామరాజు, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఈవోఆర్డీ వెంకట నారాయణ, డీటీ నీరజ, ఆర్ ఎస్‌ఐలు శ్రీపాద ప్రసాద్, నర్సింగరావు, అశోక్, ఎన్నికల డీటీ తాతాచార్యులు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. స్థానిక సెక్రెటరీ అధ్యక్షుడు ఆచంట రామకృష్ణ అక్రిడిటేషన్ కమిటీ మాజీ సభ్యుడు కోరాడ చంద్రరావు, సత్యనారాయణ, గురు భవాని దవరసింగి రాంబాబు ఆధ్వర్యంలో ఉమామహేశ్వర దుర్గాభవాని అమ్మవారి చిత్రపటాన్ని శేషవస్త్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జయరాం మాట్లాడుతూ రెవెన్యూశాఖలో సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్న సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రమోషన్ రావడం చాలా ఆనందకరమన్నారు. నక్కపల్లిలో వుండగా తనకు పదోన్నతి లభించినందున ఈ ప్రాంతాన్ని తాను మరచి పోలేనని సన్మాన గ్రహీత సుబ్రహ్మణ్యశాస్త్రి అభిప్రాయపడ్డారు.

# ఉత్తమ ఎంపీడీవోకు ఘన సత్కారం

**నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు సాధించిన నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.సీతారామరాజును శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఎంపీపీ వీసుగుపల్లి రత్నం, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నక్కపల్లి సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఈవోఆర్డీ వెంకట నారాయణ, ఉత్తమ ఎంపీడీవోగా గుర్తింపు పొందిన సీతారామరాజును దుశ్శాలువతో సత్కరించారు. ఆయన మరిన్ని పురస్కారాలు పొందాలని వీసం రామకృష్ణ ఆకాంక్షించారు. అదేవిధంగా శుక్రవారం సాయంత్రం ఉపాధి హామీ పథకం ఏపీవో సహా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవోను సన్మానించారు.

# ప్రభుత్వ పథకాలపై అలసత్వం వద్దు : ఆర్డీవో

**నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



జగనన్న చేదోడు సహా అనేక ప్రభుత్వ పథకాలకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాల కోసం లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకుంటే వాటి మంజూరులో జాప్యం చేయవద్దని ఆర్డీవో జయరాం ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కులధ్రువీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నామని, శుక్రవారం ఉదయం నుంచి సర్వర్ స్లో అయిందని చెప్పారు. మండలంలో 22వ రికార్డులో నమోదైన భూములకు సంబంధించి సమగ్ర వివరాలను సిద్ధం చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. వీటిపై ఒకటి, రెండు రోజుల్లో కలెక్టర్ సమీక్షించే అవకాశం వుందన్నారు. జగనన్న ఇళ్ల స్థలాలకు సంబంధించి ఒకటి, రెండు గ్రామాల్లో సమస్యలున్నందున లబ్ధిదారులు గృహాలు కట్టుకోవడానికి ముందుకురావడం లేదని ఎంపీడీవో సీతారామరాజు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మండలంలో రెవెన్యూకు సంబంధించిన పెండింగ్ సమస్యలున్నాయా అని వైస్ ఎంపీపీ వీసం నానాజీని ఆర్డీవో అడిగారు. ఇందులో ఎస్పీసీ సుబ్రహ్మణ్యశాస్త్రి, డీటీ నీరజ, ఈవోఆర్డీ వెంకట నారాయణ, ఆర్ఐ ప్రసాద్, నర్సింగరావు, అశోక్ తదితరులున్నారు.

# లోకేష్ బాబు పాదయాత్ర విజయవంతానికి ప్రత్యేక పూజలు



**కోటవురట్ల, జనవరి 27 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర విజవంతం కావటానికి మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు లింగాపురం దుర్గాదేవి గుడిలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. లోకేష్ బాబుకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని యువగళం పాదయాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా రావాలని దుర్గమ్మతల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పీవీ సూర్యారావు, బొడ్డేటి వెంకటరమణ, సుంకర బాబ్జి, తిరుమల రావు, కసిరెడ్డి ఏసు, బత్తుల అప్పారావు, మేకల గోవిందు, తంగేడు రమణ, శ్రీను, లోవరాజు అలాగే మండల ఎస్‌సెల్ అధ్యక్షులు కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యుత్ కార్మికుల దినోత్సవ కార్యక్రమం ర్యాలీ

**నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నూకాంబిక ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండలంలో పని చేస్తున్న విద్యుత్ కార్మికులు ఎలక్ట్రీషియన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటిసారిగా దామస్ అల్వా ఎడిసన్ నామస్మరణ చేస్తూ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లు ఈ సందర్భంగా కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ధైర్యసాహసాలతో ప్రజలకు విద్యుత్ కాంతులను అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పొన్నాడ ప్రభాకర్‌రావు నూకాంబిక సంఘం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్మికుల సమస్యలపై రాజులను పోరాటం చేస్తామని భద్రత విషయంలో ప్రభుత్వానికి విన్నవించునున్నామని అందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ముందుగా కార్మికులు నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుంచి ర్యాలీగా పట్నంలో నిర్వహించారు. నక్కపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ వద్దకు చేరుకుని అక్కడ ఉన్న పేషంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు యూనియన్ సభ్యులు చేరుకున్నారు. ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం శాస్త్రికి పదోన్నతి పట్ల అభినందిస్తూ ఎలక్ట్రిషన్ డే శుభాకాంక్షలు తెలిపారు. నూకంబిక ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు జయప్రదం చేశారు.



# పరీక్షలపై చర్చా కార్యక్రమం

**హుకుంపేట, జనవరి 27 ప్రభాతవార్త**

విద్యార్థులు పరీక్షల దగ్గర పడుతున్నడంతో పరీక్షలపై ఆందోళన చెందకుండా ఉండేందుకు విద్యార్థులకు పరీక్షపై చర్చ కార్యక్రమం నిర్వహించామని బీజేవైఎం నాయకుడు రమేష్ తెలిపారు. గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో పలు విద్యార్థులకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్డ్ వర్క్ స్మార్ట్ వర్క్‌లతో పరీక్షలలో సులభంగా విజయం సాధించవచ్చునన్నారు. అలాగే తమ ఇళ్లలో అమ్మను చూసి విద్యార్థులు టైం మేనేజ్‌మెంట్ నేర్చుకోవాలని తెలిపారు. అనంతరం పరీక్షపై చర్చ కార్యక్రమంలో పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏం గోపాల్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రామకృష్ణ కే చిన్నయ్య సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందివ్వడంలో వైసీపీకి సాటిలేదు : ఎమ్మెల్యే

**హుకుంపేట, జనవరి 27 ప్రభాతవార్త**



సంక్షేమ పథకాలు అందివ్వడంలో వైసీపీ ప్రభుత్వానికి సాటిలేదని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గొన్న అన్నారు. శుక్రవారం హుకుంపేట మండలం శోభకోట అల్లాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రతి ఇంట సంక్షేమమే అన్నారు. వైసిపి ప్రభుత్వం పరిపాలన ఆరంభం నుండి అన్ని వర్గాల వారిని ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో ప్రోత్సహించిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు జగన్మోహన్ రెడ్డి ఈ గడపగడప కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంతవరకు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయో లేదో తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇటువంటి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టి గడపగడపకు వెళుతు ప్రజల సాధకబాధకాలు తెలుసుకుంటూ ఉంటే ప్రతిపక్ష మైన తెలుగుదేశం పార్టీ జీర్ణించుకోలేక అనేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఎందుకంటే ఇటువంటి కార్యక్రమాలు ద్వారా ప్రజల ఆధార అభిమానాలు ఎక్కువగా ఉందనే ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట ఎంపిపీ కూడా రాజబాబు స్థానిక సర్పంచ్ మఠ్రిచిన్నారావు నైనిసన్ని బాబు సీధర్ సాంబ తదితర నాయకులు పాల్గొన్నారు.

# టీవీ, మలేరియా వ్యాధులపై సమీక్ష సమావేశం



**హుకుంపేట, జనవరి 27 ప్రభాతవార్త**

మలేరియా టీబీ లెపర్సీ వ్యాధుల పట్ల సమర్థవంతంగా పని చేయాలని జిల్లా లెపార్సిటీ బి అధికారి డాక్టర్ విశ్వేశ్వరరావునాయుడు కోరారు. శుక్రవారం లెపర్సీ టీవీ మలేరియా వ్యాధులపై హుకుంపేట ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన హుకుంపేట ల్యాబ్ తనిఖీ చేసిన తనిఖీ చేసి రికార్డులు రిపోర్ట్స్ పరిశీలించారు. అలాగే మలేరియా టీబీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ వైద్యుని విధానం మాతా శిశు సంరక్షణ డెలివరీ అవుట్ కాన్స్ ఏఎన్ఎంఎల్ యాప్‌లో సకాలంలో సమాచారం నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సుమన ప్రశాంత్ అనూష జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు ఈ శాంతారావు టీబీ సూపర్‌వైజర్ శాంతారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎలక్ట్రీషియన్ డే వేడుకలు

**రంపచోడవరం, జనవరి 27 ప్రభతవార్త**



ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా శ్రీ విజయసాయి దుర్గ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ యూనియన్ సభ్యులందరూ మొదటిగా రంపచోడవరం పీఎంఆర్సి నుండి దేవిగుడి మీదుగా ప్రభుత్వ ఆసుపత్రికి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు ఫ్రూట్స్ అందజేశారు. అనంతరం రంపచోడవరం పిఎంఆర్సి వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో రంపచోడవరం యూనియన్ అధ్యక్షుడైన వై.పోసిబాబు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రంపచోడవరంలో మొదటిసారిగా ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్స్ యూనియన్ పెట్టుకోవడం సంతోషకరమని అన్నారు. యూనియన్‌కి సంబంధించిన ముఖ్యమైన సూచనలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా యూనియన్‌ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సీనియర్ ఎలక్ట్రీషియన్ వై.వి రమణయ్యని సన్మానించారు. రంపచోడవరం ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, యూనియన్ నాయకులు సురేష్, డి.రమేష్, ఎన్.ప్రసాద్, వీరితోపాటు 70మంది యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రెల్లిలకు చట్టసభల్లో చోటు కల్పించాలి

## రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు

**నర్సీపట్నం జనవరి 27 ప్రభాతవార్త**



అన్ని రంగాలలో వెనుకబడిన రెల్లిలకు రానున్న 2024 ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ స్థానాల్లో రెల్లిలకు చట్టసభల్లో చోటు కల్పించడం కోసం న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో డివిజన్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్ పరిమితం తప్ప దోషులను అరెస్టు చేయడంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. పోలీస్ వారు ఎఫ్ఎస్ఐఆర్ వేసిన 24 గంటల్లో దోషులను అరెస్టు చేయాలన్నారు. అలాగే స్టేషన్ బెయిల్ 41 రద్దు చేయాలన్నారు. అలాగే ఎస్సీ మాల మాదిగ రెల్లి కార్పొరేషన్లకు నిధులు విడుదల చేసేంత వరకూ న్యాయ పోరాటం చేయాలని చెప్పారు. అలాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని 100 సంవత్సరాలు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీలకు అనేక ప్రత్యేక కఠిన చట్టాలు సంక్షేమం పథకాలను రాజ్యాధికారాన్ని వారికి నచ్చినట్లుగా మారుస్తున్నారన్నారు. ఈ సమస్యలన్నింటిపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారన్నారు. రెల్లిలంతా కోల్పోయిన హక్కుల కోసం ప్రణాళిక సిద్ధం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపేట మండల అధ్యక్షులు బొర్ర శ్రీను, వి.మాడుగుల మండలం అధ్యక్షులు డి.శ్రీనివాస్, నర్సీపట్నం మండల నాయకులు వరహాలు, గొలుగొండ బంగారి రాజు, మాకవరపాలెం దేవుడు, ఎస్.రాయవరం కన్నారావు, నక్కపల్లి బి.రాజు, యలమంచిలి బి.నాగేశ్వరరావు, పాయకరావుపేట సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన వారికి అభినందనలు : ఎమ్మెల్యే



**చింతపల్లి జనవరి 27 ప్రభాతవార్త**

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తమ పార్టీలోకి చేరిన వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసున్నానని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని తాజంగి పంచాయితీ పరిధి కప్పల బెన్నవరం గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీకి చెందిన 30 కుటుంబాల వారు శుక్రవారం ఆ గ్రామ వార్డు మెంబర్ కిమిడి పూర్ణిమ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఆమె పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన పట్ల ఆకర్షితులయ్యేలా అవగాహన కల్పించిన కమిడి పూర్ణిమను ఆమె ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకీ తగిన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మరో 30 ఏళ్ల పాటు జగన్‌మోహన్ రెడ్డే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండనున్నారన్న సంకేతాలు ప్రస్తుతం పాలన బట్టి ప్రజలందరికీ చేరుతున్న ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చేరికలు విపరీతంగా జరుగుతున్నాయన్నారు. జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనే తమ పార్టీలో చేరికలకు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనూష దేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఆ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

**చింతపల్లి జనవరి 27 ప్రభాతవార్త**



నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని చింతపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యా నిర్వహ అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి మాట్లాడుతూ ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నటువంటి సమస్యలను పరిష్కరించడానికి నారా లోకేష్ పాదయాత్ర సహాయపడుతుందని, రాష్ట్రంలో ప్రజలు వివిధ సంక్షేమ ఫలాలు పొందలేకపోతున్నారని తెలిపారు. పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారం అవ్వటానికి అవకాశం ఉందన్నారు. పాదయాత్ర విజయవంతం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంగళయ్య, రీమల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎలక్ట్రిషియన్ డే

**చోడవరం, జనవరి 27 ప్రభాతవార్త**

శ్రీ సిద్ధి వినాయక ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్ భవన నిర్మాణ కార్మిక సంఘం చోడవరం శాఖ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిసన్ బల్బును కనుగొన్న సందర్భంగా జనవరి 27 రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ఎలక్ట్రిషన్ డేను ప్రకటించుకొని, శుక్రవారం నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా చోడవరం శాఖ ఆధ్వర్యంలో చోడవరం నియోజకవర్గస్థాయి ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ సభ్యులు దుడ్డు వీధి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నుంచి చోడవరం కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు భూతనాదు శ్యామ్ (రాజు) అధ్యక్షతన, అధ్యక్షులు కోరుకొండ బ్రహ్మలింగ భాస్కరరావు (బ్రహ్మానందం) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ సిహెచ్ శ్రీను, కోశాధికారి దిమిలి సురేష్‌తో పాటు చీడికాడ సంఘ అధ్యక్షులు పాతాళం నానాజీ, ఉపాధ్యక్షులు శివ, రోలుగుంట మండల అధ్యక్షులు రాజు, సెక్రెటరీ అర్జున్‌రావు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ప్రధాన సమస్య అయిన చోడవరం నియోజకవర్గస్థాయి భవన నిర్మాణం కొరకు సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణ ప్రకటించుకోవడం జరిగింది. అలాగే కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ పలు నినాదాలు చేశారు. బుచ్చయ్యపేట అధ్యక్షులు పేరపు శ్రీను, రావికతం మండలం అధ్యక్షులు ప్రకాష్‌తో పాటు సభ్యులు ఎస్‌వివిఎన్ రాజు, గంగాధర్, ఎం.గిరి, ఎన్ శ్రీను, జి సత్యారావు నియోజకవర్గంలో గల పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# లోకేష్ యువగళంలో పైలా



**మాడుగుల, జనవరి 27 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు మేలుకొలుపు అవుతుందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. శుక్రవారం చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభమైన పాదయాత్రలో పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. పాదయాత్ర ఆరంభంలోనే అనూహ్యమైన స్పందన వచ్చిందని అన్నారు. లోకేష్ పాదయాత్రలో వేసే ప్రతి అడుగు యువత గుండెల్లో ధైర్యం నింపుతుందని అన్నారు. వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై లోకేష్ మాటలు తూటాల్లా పేలుతున్నాయని అన్నారు. నాలుగొందల రోజులు, నాలుగు వేల కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర నిర్విఘ్నంగా, దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్టు పైలా వివరించారు.

# లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలంటూ పూజలు



**నర్సీపట్నం జనవరి 27 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ కుప్పం నుండి తలపెట్టనున్న యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని నర్సీపట్నం మండలం రూరల్ అధ్యక్షులు లాలం శ్రీ రంగస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం వేములపూడి శ్రీ వేమాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరంగస్వామి మాట్లాడుతూ నారా లోకేష్ ప్రజా సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాక్షస పరి పాలన పై ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు, రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సుపరి పాలన అందించేందుకు బాటలు వేస్తూ నిరుద్యోగ యువతకు అండగా మహిళలకు అండగా విద్యార్థులకు అండగా పేద ప్రజలకు అండగా ఈ పాదయాత్ర సాగుతుందని, 400 రోజులు నాలుగు వేల కిలోమీటర్లు కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఈ పాదయాత్ర ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన పాదయాత్ర పూర్తి చేసి ప్రజలకు అండగా నిలబడతామన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోళెం రాంప్రసాద్, గెడ్డం వీర్రాజు, ఈర్లె రాజుబాబు, నర్సీపట్నం రూరల్ అన్ని పంచాయితీల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా రవాణాశాఖ అధికారి పద్మావతి

**నర్సీపట్నం జనవరి 27 ప్రభాతవార్త**



ఆర్టీసీ డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి పద్మావతి సూచించారు. నర్సీపట్నం ఆర్టీ సీ డిపో ఆవరణలో శుక్రవారం సిబ్బందికి డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగా హన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ డిపో పరిధిలో జరుగుతున్న యాక్సిడెంట్ల నివారణకు డ్రైవర్లు కృషి చేయాలని తెలిపారు. జీరో యాక్సిడెంట్ డిపోగా నర్సీ పట్నం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోవిందరావు, డిపో మేనేజర్ ధీరజ్, మెకానిక్ ఫోర్ మెన్ ఆచారి, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న అభివృద్ధి మాత్రం శూన్యం

## బిజెపి దక్షిణాది రాష్ట్రాల విప్, రాజ్యసభ సభ్యులు : జివిఎల్ నరసింహారావు

**అరకులోయ జనవరి 27 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని భారతీయ జనతా పార్టీ దక్షిణాది రాష్ట్రాల విప్, రాజ్యసభ సభ్యు లు జెవిఎల్ నరసింహారావు అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా అరకులోయకు విచ్చేసిన ఆయన మండలంలోని చినలబడు పంచాయితీ పరిధిలో పర్యటించి అక్కడి సాగు నీటి వసతులపై అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఎక్కడా అభివృద్ధి మాత్రం జరగలేద న్నారు. అరకులోయ మండలంలో సాగు నీటికి వనరులు ఉన్నప్పటికీ, చెక్‌డాంలు మాత్రం నిర్మా ణాలు జరగలేదని చెప్పారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు సక్రమంగా వినియోగం కావడం లేదన్నారు. ఇక్కడ నీటి వనరులు ఉన్నప్పటికీ వ్యవ సాయ రంగానికి కావలసిన చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు జరగక పోవడం వలన, నీళ్లు లేక సాగుబడి జరగడం లేదన్నారు. జలజీవన మిషన్ పేరిట కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులను విడుదల చేస్తుందని, ఈ నిధులతో దేశం మొత్తం మీద పను లు జరుగుతున్నా, ఇక్కడ మాత్రం జరగడం లేదని ఆయన అన్నారు. అరకు మన రాష్ట్రానికే ఒక అద్భుతమైనటువంటి ప్రాంతమని, అయితే ఇక్కడ మాత్రం అభివృద్ధి దాదాపుగా శూన్యమనే చెప్పాలన్నారు. అరుకు లోయలో పారిశుధ్యం జాడ కూడా కనిపించడం లేదన్నారు. ఎక్కడ చూసినా చెత్తాచెదారాలే దర్శనం ఇచ్చాయని ఏ ప్రాంతంలో కూడా చెత్త బుట్టలను అధికారులు ఏర్పాటు చేయలేదని చెప్పారు. విశాఖపట్నం నుండి అరకు నేషనల్ హైవే గతంలో ప్రతిపాదించినప్పటికీ, అది ముం దుకు జరగడం లేదని, దీనిపై కేంద్రమంత్రి నితిన్ ఘట్కరిని కలిసి విశాఖపట్నం నుండి అరకు నేషనల్ హైవే నిర్మాణం వెంటనే జరిగేలా చూస్తానన్నారు. అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాంగి రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, ఉమా మహేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షులు రామచంద్రరావు, ఆనంద్, దేవా, బలరాం పాల్గొన్నారు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 28 జనవరి 2023



## మజ్జి శ్రీనివాస్ కుమార్తె నిశ్చితార్థం

**వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్నాథ్**



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

విజయనగరం జిల్లాపరిషత్ అధ్యక్షుడు, వైసీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్ (చిన్న శ్రీను) కుమార్తె సిరిసహస్ర, నెలిమర్ల ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు కుమారుడు ప్రదీప్ ఇచ్చి నిశ్చితార్థ ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుక భోగాపురం, సమీపంలోని సన్ రే రిసార్ట్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మిగతా 11లో



**విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు (ప్రభాతవార్త, నక్కపల్లి)**

## 2024 నాటికి దేశంలో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి

**-ఇప్పటివరకు 11 కోట్ల గృహాలకు కనెక్షన్లు : ఎంపీ విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త



హర్‌గర్ జల్ మిషన్ కింద దేశంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి కనెక్షన్ అందించాలన్న లక్ష్యాన్ని 2024 నాటికి తప్పనిసరిగా చేరుకోగలరని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అభిప్రాయ పడ్డారు. 2019లో ప్రారంభించిన ఈ పథకం కింద ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో 11 కోట్ల మంచినీటి కొళాయి కనెక్షన్లు ఇచ్చినట్ల తెలిపారు. 19,35 లక్షల కొళాయి కనెక్షన్లు లక్ష్యానికి 56.84 శాతం పూర్తయిందని అన్నారు. ట్విట్టర్ వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలపై స్పందించారు 2019లో పథకం ప్రారంభం నాటికి కేవలం 3.23 కోట్ల మందికి మాత్రమే అనగా 16.72 శాతం మందికి మాత్రమే కుళాయి కనెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మంచినీటి కొళాయి కనెక్షన్ అందించడం ద్వారా చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఇది గొప్ప విజయమని కొనియాడారు. రిపబ్లిక్ డే పెరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ శకటం అద్భుతమైన రీతిలో ఆకట్టుకుందని అన్నారు. మకర సంక్రాంతి సందర్భంగా రైతుల పండుగ ప్రబల తీర్థం ఇతివృత్తంతో అలంకరించిన మిగతా 11లో

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన తూర్పు తీర రక్షక దళ కమాండర్ శివమణి పరమేష్



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో తూర్పు తీర రక్షక దళ కమాండర్, అడిషనల్ డైరెక్టర్ జనరల్ శివమణి పరమేష్ కలిశారు. తూర్పు సముద్ర తీరంలో సముద్ర భద్రతకు సంబంధించి తలెత్తుతున్న సవాళ్ళను అధిగమించేందుకు తీర రక్షక దళం చేపట్టిన వివిధ కార్యక్రమాలను మిగతా11లో

## సుందరీకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

కేజీహెచ్‌లో జరుగుతున్న సుందరీకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం ఉదయం కెజిహెచ్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపి గేటు పరిసర ప్రాంతాలను అత్యవసర శాస్త్ర చికిత్స విభాగమును, గిరిజన సేవా, గిరిజన కేంద్రాన్ని డ్యూటీలో ఉన్న డాక్టర్ విశ్రాంతి గదులను దంతవైద్య విభాగంను ఔషధ నిల్వల స్టోరు రూమ్‌తో పాటు రోగులకు అందించే ఓపి విభాగంను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓపి విభాగం ప్రధాన ద్వారం దగ్గర జరుగుతున్న పార్కు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. మంచినీటి ప్లాట్‌ను తనిఖీ చేసి పక్కన మురుగునీటి కాలవలపై మిగతా 11లో

## ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం

**- ఉక్కు ప్రజాగర్జనకు మద్దతుగా గాజువాకలో భారీ ర్యాలీ - మద్దతు తెలిపిన ఎమ్మెల్యే తిప్పల, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి - ర్యాలీలో పాల్గొన్న వివిధ కార్మిక, ప్రజా, వ్యాపార, రాజకీయ నాయకులు**







గాజువాక, జనవరి 27, ప్రభాతవార్త

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయుటకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ప్రజలు, కార్మిక వర్గం ఐక్యంతో ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ఉద్యమించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ అన్నారు. ఈనెల 30న స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న ప్రజాగర్జనకు మద్దతుగా శుక్రవారం గాజువాకలో ర్యాలీ నిర్వహించారు. వంటిల్లు జంక్షన్ నుంచి మార్కెట్ మీదుగా కొత్తగాజువాక అక్కడ నుంచి సినిమాహాల్ మీదుగా పాత గాజువాక వరుకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద ప్రభుత్వరంగ సంస్థ అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి అమ్మాలని చూడటం దుర్మార్గమన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించి కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలు చేయాలని ఆకాంక్షించారు. మరో చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంకు సెగ తగితలేలా గర్జన నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆస్తిని కార్పొరేట్‌లకు దారాదత్తం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడే వారికి పాలించే అర్హత లేదన్నారు. కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ లక్షల కోట్ల విలువైన ప్లాంట్‌ను కారుచౌకగా తమ తాబేదార్లకు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి ప్రైవేటీకరణకు పూనుకుందన్నారు. పోరాట కమిటీ కన్వీనర్ కెఎస్ఎన్‌రావు మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగ ఫలితంగా ఏర్పడిన ప్లాంట్‌ను రక్షించుకునేందుకు ఎంతటి పోరాటాలకైన సిద్దమన్నారు. గర్జనను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు రాంబాబు, అచ్చిబాబు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వెంకటఅప్పారావు, ఉక్కు కార్మిక సంఘ నాయకులు, టీడీపీ సమన్వయకర్త మిగతా11లో

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ









5లో

## లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు సంఘీభావం

**-పాదయాత్ర విజయవంతం కావాలి -పసుపు బిందెలతో కావిల్లు, 101 కొబ్బరికాయలు పోలమంబ అమ్మవారికి మొక్కు : తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి**

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

తెలుగుదేశ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ విశాఖ తూర్పు





నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో పేదవాల్తేరు కంటి హాస్పిటల్ వద్ద నుంచి పోలమాంబ ఆలయం వరకు బిందెలతో మిగతా11లో

## పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్

### సత్యదేవ్ సేవలు సమాజంలో ఎంతో విలువైనవి



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

సమాజంలో వివిధ రంగాల ద్వారా గత నలభై అయిదు సంవత్సరాలకు పైగా ప్రజా సత్సంబంధాల నేపథ్యంలో నిస్వార్ధంగా సేవలనందిస్తున్న చింతలపాటి సత్యదేవ్ సేవలు విలువైనవని, ఆయన జీవన శైలి ఆదర్శనీయమని సెంచ్యూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జియస్ఎన్ రాజు కొనియాడారు. పబ్లిక్ రిలేషన్స సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం ఛాప్టర్ దస్పల్లా హోటల్ నందు శుక్రవారం బెస్ట్ పబ్లిక్ రిలేషన్స్ మేన్ అనే అవార్డును ఇచ్చి ఘనంగా సత్యదేవ్‌ను సన్మానించిన సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.

ఆధ్యాత్మిక జీవనానికి సామాజిక సేవకు ఆయన అంకితమై జీవించడమేనది అరుదైన విషయమన్నారు. సమాజంలో సత్సంబంధాలు ఉంటే మహత్కార్యాలు చేవచ్చునడానికి సత్యదేవ్ ఒక ఉదాహరణమన్నారు. సెంచ్యూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జీఎస్ఎన్ రాజు సభలో ఆత్మీయ అతిధిగా పాల్గొని ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి మాట్లాడుతూ సత్యదేవ్ జీవన విధానంలో ఆయన రచనలలో గురుదేవులైన మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య ప్రస్ఫుటంగా గోచరిస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులోత అనేక సంస్థలతో తనకున్న సత్సంబంధాలను సంఘసేవకే వినియోగించడమనేది ఆయన నిస్వార్ధానికి సంకేతమన్నారు. అవార్డు గ్రహీత చింతపాటి సత్యదేవ్ మాట్లాడుతూ స్వధర్మాచరణ, ఆధ్యాత్మిక దృక్పథం సంతపరమైన సన్మార్గాన్ని చూపించిన మాస్టర్ ఇ కె తనకు మార్గదర్శకులని అన్నారు. జగద్గురు పీఠం కులపతి బుక్ ట్రస్ట్ జనకులం ఫౌండేషన్ తదితర సంస్థల ద్వారా ఆనందిస్తున్న సేవలు సంతృప్తి నిస్తుంటాయన్నారు. మాస్టర్ పార్వతీకుమార్ మార్గదర్శకత ంలో నిర్మాణం చేయబడ్డ మాస్టర్ ఇ కె సుందరవనం, బాలభాను విద్యాలయం, మాస్టర్ ఇకె సంస్కృతి సదన్ వంటి సంస్థలకు తాను ప్రభుత్వ నుంచి స్థలాలను సేకరించడమేనది తన జీవితంలో మరపురానిదన్నారు. సద్గురుల అనుగ్రహకారణంగా తాను నాలగు దశాబ్దాలుగా సేవల నిందివ్వడం తనకు ఆనందిస్తుందన్నారు. సభకు అధ్యకత వహించిన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వైజాగ్ ఛాప్టర్ అధ్యక్షుడు పి యల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ సమాజంలో విశిష్టమైన సేవలు నందిస్తున్న వారిని గుర్తించి ఇలాంటి అవార్డులను సమర్పిస్తుంటామన్నారు. సాహిత్య, సాంస్కృతిక ఆధ్యాత్మిక సామాజిక రంగాల ద్వారా సత్యదేవ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సభలో వైస్ ఛాన్సలర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు సత్యదేవ్‌కు ఈ అవార్డు నిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు ఉత్సవ సభలో వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







**డాల్ఫిన్స్ నోస్ రైల్వేకాలనీలో శుక్రవారం వాకర్స్ పార్క్‌ను ప్రారంభిస్తున్న రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి**

## మాఘశుద్ధ సప్తమి... రథసప్తమి నేడు





10లో



## ప్రతీ సోమవారం మధ్యాహ్నం దేవదాయ శాఖ ఏసీ కార్యాలయంలో స్పందన

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

టర్నర్ సత్రం ఆవరణలోని విశాఖపట్నం జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో ప్రతీ సోమవారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష తెలిపారు. వివిధ దేవాలయాల్లో సత్రాల్లోపనిచేస్తున్న అర్చకులు, సిబ్బంది వారి సమస్యలను తెలియజేసేందకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేవాలయాలు సత్రాల్లో పనిచేయుచున్న అర్హులైన అర్చకులు, సిబ్బంది వారికి అర్చక వెల్ఫేర్ ఫండ్ నుంచి ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు పొందుటకు ఆన్లైన్ అర్చకవెల్ఫేర్. ఓ ఆర్జీ వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలో గల సంస్థలు, దేవాలయాల్లో పనిచేయుచున్న రూ.5 లక్షల లోపు వార్షిక ఆదాయం కల్గిన అర్చుకులు, ఇతర సిబ్బంది, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకొన్నారని సదరు దరఖాసు చేసుకున్నారని సదరు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. మిగిలిన మిగతా11లో




## సేవలకు గుర్తింపును సమాజం ఇస్తుంది : వైకాపా నేత వీసం

### డిప్యూటీ కలెక్టర్ శాస్త్రికి ఘన సత్కారం



నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

సమాజం కోసం సమాజ అభివృద్ధి కోసం ఉత్తమ సేవలనందించిన వ్యక్తులను నేటి సమాజం మరిచి పోదని, ఆ గుర్తింపు ఎప్పుడు ఇస్తుందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ అన్నారు. నక్కపల్లి తహశీల్దార్‌గా పనిచేసిన కొద్ది నెల్లోని డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి దక్కడం, రంపచోడవరానికి బదిలీ కావడం మండలానికి గర్వంగా ఉందని, ఇది నక్కపల్లి మండలానికి గొప్ప విషయమని అన్నారు. పదోన్నతి పొందిన సుబ్రహ్మణ్యం శాస్త్రిని 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వీసం రామకృష్ణతో పాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఇవో పిఆర్టీ వెంకటనారాయణ, ఎంపీటీసీలు గంటా తిరుపతి రావు, కొల్నాటి బుజ్జి, తంగెళ్ల కృష్ణ, మేరుగు నాగేశ్వరరావులు ఘనంగా సత్కరించారు. మండలానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. గురువారం మండల పరిషత్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో డిటిలు నీరజ, తాతాచార్యులు, నర్సింగరావు, వీఆర్వోలు కామరాజు, శ్రీనివాసరావు, స్కూల్ చైర్మన్ కర్రి పద్మ, వైకాపా నాయకులు గొడుగుల బంగారాజు, అల్లాడ కొండబాబు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఎండివో కార్యాలయ సిబ్బంది మూర్తి, శంకర్, గణేష్‌లతో పాటు రెవెన్యూ ఉద్యోగులు ఉన్నారు.

## సమాజసేవకు రేవుపోలవరం యువత అంకితం

### కాశ్మీరుసైనిక్ కవాతులో పాల్గొన్న చింతకాయల కోటీశ్వరరావు-రక్షణ రంగంలో ప్రతిభ కనపరచిన గంపలబంగారి - సంక్షేమవారదిగా ఆర్జిల్లి నందిని

నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త



దేశసేవను సమాజసంస్కరణను రేవుపోలవరం యువత రెండు కళ్ళుగా భావిస్తున్నారు. సైన్యంలో సేవ లు అందిస్తూ రక్షణరంగంలో సైనికుడిలా పనిచే స్తూ సంక్షేమవిప్లవంలోవారధిగా నిలుస్తూ రేవుపోలవరం గ్రామానికి వన్నె తెస్తున్నారు. ప్రతిక్షణం సమాజ అభ్యున్నతికే పునరంకితమవుతూ భావితరాలకు గంపల బంగారి, చింతకాయలకోటీశ్వరరావు,ఆర్జిల్లినందిని స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తున్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లోతమసేవకు ప్రతీకగా ప్రశంసలు అవార్డులు అందుకుంటున్నారు. నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గంపలబంగారి గుడివాడ సచివా లయంలో విధులు నిర్వహిస్తున్నఆర్జిల్లి నందిని, అనకాపల్లిజిల్లా కలెక్టరవిసుభాష్ చేతులమీదుగా అవార్డులు అందు కు న్నారు. ఎముకలు కొరికే చలిలో దేశసేవచేస్తూ జమ్మూకాశ్మీర్‌లో గణతంత్రదినోత్స వవేడుకల్లో చింతకాయల కోటీశ్వరరావు పాల్గొన్నారు. బంగారి, నందిని, కోటీశ్వరరావు వీరిక పలువురు అభినందనలు తెలిపారు.

## ఉచితగ్యాస్‌ను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోండి

### ఉచిత గ్యాస్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్



పాయకరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న ఉచితగ్యాస్‌ను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ అన్నారు. కేటిమల్లవరం గ్రావానికి చెందిన సురేష్‌ఇండియన్ గ్యాస్‌డీలంమూర్తినాగలక్ష్మి ప్రభుత్వం ఉజ్వలపథకం కింద అందిస్తున్న ఉచితగ్యాస్ నమో దుకార్యక్రమానికృష్ణస్వరూప్ శుక్రవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రారంభించారు. ఈసం ధర్బంగఆయన మాట్లాడుతూ గతంలో గ్యాస్‌కనెక్షన్‌లేని ప్రతిఒక్కరూ కేట మల్లవరం గ్రామానికి చెందినసురేష్ ఇండియన్ గ్యాస్ ఏజన్సీ సంభందించి 40కిలోమీటర్ల పరిధిలో ఉన్న వారంతా సురేష ఇండియన్ గ్యాస్‌లో ఉచితగ్యాస్‌కనెక్షన్ పేరు నమోదుచేయించుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వ ఉచితంగా ఇచ్చే ఒక్కోగ్యాస్‌కనెక్షన్ విలువ రూ6వేలు వరకూ ఉంటుందన్నారు. ఫిబ్రవరి 8వతేదీ ఉచితగ్యాస్ కనెక్షన్‌లో పేరు నమోదుచేయించుకున్నవారందరికీ గ్యాస్‌కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందనిఅన్నారు. ఈలోపు ప్రభుత్వనిభందనలప్రకారం ప్రతిఒక్కరూ ఉచితగ్యాస్ కనెక్షన్‌లో పేరు నమోదచేసుకుని ఉండాలన్నారు. ఈసంధర్బంగా పలువురు సురేష్ ఇండియన్ గ్యాస్ ఏజన్సీలోఉచితగ్యాస్ కనెక్షన్‌కు సంభందించి పేరును నమోదుచేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ ఇండియన్ గ్యాస్ ఏజన్సీడీలర్ నాగలక్ష్మి సింహాచలం, దువ్వాడ దావీదు, జెక్కల సూరిబాబు, బోడపాటిసురేష్, బోడపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్‌లోడ్‌తో కోతమిల్లులకు చెట్లదుంగలు... భయాందోళనలో ప్రజలు

### ఇరుకురోడ్లపై ఓవర్‌లోడ్‌తో ఇళ్ళమీదకు దూసుకువస్తున్న చెక్కదుంగల లారీలు

### పట్టించుకోని ఫారెస్టు అధికారులు





పాయకరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త

ఓవర్‌లోడ్‌తో లారీలు ట్రాక్టర్లు ద్వారా పెద్దపెద్ద చెట్లదుంగలు చెక్కల కోతమిల్లులకు తరలిస్తున్నారు. ఓవర్‌లోడ్‌తో వెళుతున్న వాహనాలను చూసి ఇటు ప్రయాణికులు అటుమిల్లు పరిసరప్రాంతాలలో ఉండి నివాస ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏప్రమాదముంచుకొస్తుందోనని బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. నిభందనల ప్రకారం ఒకలారీకిపరిమితలోడు చెట్లదుంగలు ఎక్కించవలసి ఉండగా నిభందనలకు విరుద్దంగా లారీకి ఎంతసరుకు పడుతుందో దానికి రెట్టింపు దుంగలు లారీమీద పేర్చి వాటికి తాళ్ళు కట్టి చెక్కకోతమిల్లులకు తరలిస్తున్నారు. ప్రమాదవశాత్తూ మెయిన్‌రోడ్ హైవేరోడ్లమీదుగా ఈలారీలప్రయాణించేటప్పుడు పొరపాటున ఓవర్‌లోడ్‌తో ఉన్న చెక్కల దుంగలు కట్టిన తాడు తెగిపడితచెక్కదుంగలన్నీ ఒక్కసారి రోడ్డుమీదపడితే ఆప్రక్కగా కార్లు బస్సులు టూవీలర్ ద్వాం వెళ్ళేవారు ఎంతప్రమాదానికి గురవుతారో ఊహించుకుంటేనే ఒళ్ళుజలదరించుకుపోతుందిఈ దుంగలు మీదపడితే బతికి బయటపడటం ఆదేవుడు వల్ల కూడా కాదు. ఇలాంటప్రమాదకరమైన ఓవర్‌లోడ్‌తో లారీలు ట్రాక్టర్లు జాతీయరహదారిపై వెళుతుంటే అటుపోలీలఇటు ఫారెస్టుఅధికారులు లారీల దగ్గర మామూళ్ళు తీసుకుని వదిలేస్తున్నారేతప్ప ఇలాంటఓవర్‌లోడ్ లారీలు ట్రాక్టర్లుపై ఎలాంటి కేసులు నమోదుచేయడం లేదు. మీస్వార్ధంకోసలంచాలు తెగమింగి ఇలాంటి ఓవర్‌లోడ్ దుంగలను వదిలేయడం ఎంతవరకూ కరక్టంటపలువురు ప్రశ్నిస్తున్నారు. ఈఓవర్‌లోడ్ వాహనాలను పోలీసులు ప్రతిస్టేషన్ పరిధిలోఆపి మామూళ్ళు బహిరంగంగా తీసుకుంటున్నారు. ప్రమాదం అంచుల్లో ప్రయణిస్తున్నఈచెక్కల దుంగల గల ఓవర్‌లోడ్ వాహనాలపై ఇటు పోలీసులు ఈఅటు ఫారెస్టు అధికారులదృష్టిపెట్టి నిభందనల ప్రకారం వాహనాలపై చెక్కల దుంగల లోడ్ వెళ్ళేవిధంగా చర్యల తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా స్థానిక అంబేద్కర్ విగ్రహం ప్రక్కనగత రోడ్డుసందులో ఒక చెక్కల మిల్లు ఉంది. ఈసందు ఇరుకుగా ఉండటంతోపాటుఎద్దపెద్ద చెట్లుకూడా ఈరోడ్డుకు ఇరువైపులా ఉన్నాయి. ఈఓవర్‌లోడ్‌తో వస్తున్న లారీలకుఈరోడ్డు సరిపోకపోవడంతో పాటు చెట్టుకొమ్మలు కూడా అడ్డుగా వస్తున్నాయి. దీంతోఈవాహనదారులు ఈచెట్లను తప్పించే క్రమంలో ఈలారీలు ఇళ్ళపై దూసుకువెళుతున్నాయిదీంతో స్థానికులు ఓవర్‌లోడ్‌తో వెళుతున్న వాహనదారులను తరచూ నిలదీస్తున్నారుఇకమీద ఈఓవర్‌లోడ్ వాహనాలు రావని వాహనదారులు తప్పించుకుని ఆసమ యానికివెళ్ళిపోతున్నారు. మళ్ళీ తర్వాతరోజు ఓవర్‌లోడ్‌తో వాహనాలు యదావిధిగా అడ్డూఅ దుపలేకుండా ఈరోడ్డుగుండా వెళుతూనే ఉన్నాయి. ఉదయంపూట ప్రజలు కాస్త మెలకువగాఉంటారు కాబట్టి ఈఓవర్‌లోడ్ వాహనాల విష యంలో కాస్త జాగ్రత్తగా ఉంటున్నారురాత్రిసమయాల్లో ఎక్కడ ఇళ్ళమీదకు దూసుకువచ్చి ప్రాణాపాయం సంభవిస్తుందోనస్థానికులు ఆందోళన చెందుతున్నారు. దయఉంచి ఇటు ఫారెస్టుఅధికారులు అటుపోలీసిబ్బంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చెక్కలదుంగలతో వెళుతున్న ఈఓవర్‌లోడవాహానాలను అరికట్టి ప్రజల ప్రాణభయంనుంచి రక్షించాలని పలువురు కోరుతున్నారు.

## సింహాచలం డిపోలో భద్రతా వారోత్సవాలు

సింహాచలం, ప్రభాతవార్త



రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా సింహాచలం డిపోలో ప్రారంభం అయ్యాయి. ఈ వారోత్సవాలు 27 జనవరి నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ కె.బుచ్చిరాజు హాజరు అయ్యారు. అనంతరం ఆయన మాట్లడుతూ ప్రతి ఒకరు డ్రైవరు లైసన్స్ రెన్యువల్ చేసుకోవాలి, అనే విధంగా వాహనంను క్షుణ్ణంగా పరిశీలించాలని, డ్రైవింగ్‌లో ఫోన్ మాట్లడరాదు. 2021 సంవత్సరం గణంకాలు ప్రకారం ఎక్కువగా సాయంత్రం వేళ ఎక్సెడెంట్‌లు అవుతున్నాయని కావున దానికి తగ్గట్లుగా డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి అని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపోమేనేజర్ ఎల్.సాయితులసి తదితరలు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారం... పలువురు అధికారులకు ప్రశంసాపత్రాలు



నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి పలువురు పలుశాఖలకు సంబంధించిన అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి జిల్లా ఎస్పీ శాలినీ, జెసీ కల్పనాకుమారిల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను గురువారం అందుకున్నారు. ఇంటలిజెన్స్ విభాగంలో పాయకరావుపేట నియోజకవర్గం నుంచి రేచలపు రామకృష్ణ, నక్కపల్లి ఎస్ఐ జి.శిరీషాలతో పాటు సచివాలయాలకు చెందిన నలుగురు ఉద్యోగులకు ఈ ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. జిల్లా అధికారులకు కలెక్టర్ రవిపట్టన్‌శెట్టిలకు జిల్లా ఎస్పీ శాలినీ కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ కుమార్, గెడ్డంపాలెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బంగారయ్య భరోసా



### వైద్యం దిశగా సహాయం

నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

ఎస్‌రాయవరం మండలం రామయ్యపట్నం (కొత్తూరు) గ్రామానికి చెందిన పంపనబోయినలోవరాజుఇటీవల ప్రమాదంలో గాయపడటంతో కుటుంభసభ్యులు కెజి హెచ్ ఎమర్జన్సీ విభాగంలో చేర్పించారుగ్రావ ఎమాజీసర్పంచ్ దారబోయినరాము డాక్టర్ బంగారయ్యకు ఈవిషయం తెలియచెయ్యడంతశుక్రవారం ఉదయం ఈఎండిలో వైద్యం పొందుతున్న పేషెంట్ వద్దకు వెళ్ళి బంగారయ్య పరామర్శిండ్యూటీలో ఉన్న డాక్టర్‌తో వైద్యం వివరాలు తెలుసుకుని మైరుగైన వైద్యం అందించి తగిన వైద్యపరీక్షలుత్వరగా చేయించాలని చెప్పారు. న్యూరోసర్జరీ హెచ్ఓడితో చరవాణీలో మాట్లాడి త్వరగా కోలుకుంటాడనిమీరు అధైర్యపడవద్దని భరోసా కల్పించి ఏదైనా అవసరం అయితే 8333093121 నెంబర్‌కఫోన్‌చెయ్యాల్సిందిగా తెలిపారు. డాక్టర్ బంగారయ్య ఎంతోమందికి వైద్యసహాయం అందింఆదుకున్నారని పేటనియోజకవర్గానికి సేవలు అందించడం ప్రశంసనీయంగా రామయ్యపట్నం గ్రామస్థులబంగారయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఆదినారాయణ, సతీష్, జగన్,శ్రీను, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోకేస్ పాదయాత్ర విజయవంతంగా సాగాలి



### టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు

ఎస్.రాయవరం/కోటవురట్ల/ నక్కపల్లి, ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ, మాజీ ముఖ్య మంత్రి తనయుడు నారా లోకేష్ పాదయాత్ర ఇచ్ఛా పురం వరకు దేవుడు దీవెనలతో ఘనంగా సాగాలంటూ పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి, కోటవురట్ల, ఎస్.రాయవరం మండలాలకు చెందిన టీడీపీ శ్రేణులు చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలపార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం,కొప్పిశెట్టి వెంకటేష్, జానకిశ్రీనుల ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, వి.వినోదరాజు, గుర్రం రామకృష్ణల నాయకత్వంలో శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్.రాయవరం ఆంజనేయ స్వామి, నూకాలమ్మ గుడిల్లో 101 కొబ్బరికాయలు, గోకులపాడులో అన్నసమారాధన, పెదగుమ్ములూరు చర్చ్, చల్లాపురం మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కోటవురట్లలో ప్రత్యేక పూజలు చేసి ర్యాలీ నిర్వహించారు. నక్కపల్లి సాయిబాబా గుడిలో పూజలు చేసి విజయవంతం కావాలని అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు నల్లల వెంకట్రాజు, అల్లు నర్సింహమూర్తి, కోన అప్పలరాజు, కందుల వెంకటేశ్వరరావు, సోమిరెడ్డి రాజు, కర్రి చందు, బోడిపల్లి బంగారి, అల్లాడ తాతారావు, రాము సన్యాసిరావు, కొప్పిశెట్టి వీరబాబు, మీసాల బాబులు నాగిరెడ్డి రమణ, కర్రి వెంకట సత్యనారాయణ, కోటవురట్ల బాబ్జి, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## భద్రతలు పాటిద్దాం... యముడు నుంచి బయటపడదాం...

### వినూత్న రీతిలో టోల్‌ప్లాజా అవగాహన



నక్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వేంపాడు కాగిత టోల్‌ప్లాజా యాజమాన్యం వాహన దారుల్లో పూర్తి స్థాయిలో ప్రమాదాల నివారణలో భాగంగా శుక్రవారం మేనేజర్ చిరంజీవి నాయుడు ఆధ్వర్యంలో వనూత్న రీతిలో పలు ప్రదర్శనలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. టోల్ ప్లాజా వద్ద వచ్చే వాహనదారులకు యమ ధర్మరాజు వేషధారణలతో ప్రాణం విలువైంది, కుటుంబ వ్యవస్థ కీలకమైంది, మనపైన ఆధారపడి ఉంటాదని, ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వేగవంతమైన ప్రయాణం ప్రమాదకరమని, కారులో సీటు బెల్ట్ ధరించాలని, రాంగు రూటులో వెళ్లకూడదని క్రాస్ డ్రైవింగ్ చేయకూడదని, ఇవన్నీ పాటించకపోతే మా పాత్ర ఉంటుందని యమధర్మరాజు రూపంలో అవగాహన కల్పించారు. ప్రాణాన్ని రక్షించుకోండి మాకు పనిపెట్టకండి, అందరూ బాగుండాలని కోరుకుంటున్నామంటూ ప్రదర్శనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ రజనీకాంత్, అశోక్ కుమార్, గెడ్డంపాలెం సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పాడేరులో ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

### బల్బును తయారీ నిపుణులు థామస్ అల్వా ఎడిసన్ ఘననివాళి -పాడేరులో ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబర్స్ కార్మికులు భారీ ర్యాలీ - కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ అధికారులకు వినతి

పాడేరు, జనవరి 27,ప్రభాతవార్త





ప్రపంచ దేశాలకు వెలుగు నింపిన మహనీయుడు థామస్ అల్వా ఎడిసన్ బలుబును కనిపెట్టిన రోజును ఎలక్ట్రీషియన్ దేగా నిర్ణయించడంతో ప్రతీ సంవత్సరం ప్రతీ సంవత్సరం ఎలక్ట్రీషియన్‌డేను నిర్వహిస్తున్నామని శ్రీ మోదుమా నీలకంఠేశ్వర ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబర్స్ యూనియన్ పాడేరు డివిజన్ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు పేర్కొన్నారు.ముందుగా ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఓపెన్ ఆడిటోరియంలో థామస్ అల్వా ఎడిసన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి యూనియన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.యూనియన్ జెండాను గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర అవిష్కరించారు.అనంతరం యూనియన్ నాయకులు,సభ్యులు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తూ పాడేరు ఐటిడిఎ కార్యాలయానికి వెళ్లి అక్కడ జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ మరిముప్లంబర్ కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పిఒ గోపాలకృష్ణకు,పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడుకు యూనియన్ నాయకులు అందజేసారు.ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్ మరిముప్లంబర్ కార్మికులందరినీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి ప్రమాదాలు నివారణకు కృషి చేయాలని రామారావు కోరారు.రాష్ట్రంలో అల్లూరి జిల్లాలో ఎలక్ట్రీషియన్ మరిముప్లంబర్ కార్మికులు ఎదుర్కోంటున్న పలు సమస్యలను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లామని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఎలక్ట్రీషియన్ మరిముప్లంబర్ కార్మికుల సమస్యలను పరిష్కరి ంచి వారికి ఉపాధి అవకాశా లుమెరుగపడేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు తెలిపారు.అనంతరం సీనియర్ ఎలక్ట్రీషియన్ మరిముప్లంబర్ కార్మికులకు ఎలక్ట్రీషియన్ డే సంవర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం యూనియన్ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు అశ్యక్షతన జరగగా కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సరమండ వరప్రసాద్,ప్రధాన కార్యదర్శిం ఒండది దామోధరం, కిల్లు హరిబాబు,కోట సన్యాసిరావు, పట్నాయిక్,శంకర్, కె.సత్యారావు,మఠం స్వామి నాయుడు,బి.ప్రకాష్,జి.శివశ:ంకర్,ఒ.బాలరాజు,ఒ.సతీష్,లకే గిరిపాత్రుడు, ఎ.నితీష్,కె.ఎ ూర్ణచంద్ర, ఎన్.కార్తీక్,ఎ.మధు,ఎస్‌కె కుమార్,కె.రాంబాబు,టి.సత్తిబాబు,ఎస్.త్రినాధ్,బి.శేఖర్ యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

పీఎం పాలెం, జనవరి 27 ప్రభాతవార్త




డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పెందుర్తి ప్రాంతం కొలవానిపాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ప్రకారం ఓపీ మంచానికి పరిమితమైనటువంటి వ్యాధిగ్రస్తులు గృహ సందర్శన, స్కూల్ హెల్త్ ప్రోగ్రాం, అంగన్వాడీ కేంద్ర సందర్శన, 104 వాహనం ద్వారా అందించే సేవలను పరిశీలించి స్థానికులతో సంభాషించి అందుతున్న సేవలు గురించి తెలుసుకుని ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి కొలవాని పాలెం గ్రామం ఆనందపురం మండలంలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచి నీటిపై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. డెంగ్యూ, నివారణ పద్ధతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజీ శుభ్రంగా ఉంచుకోవాని, స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే-ఫ్రైడే పాటించాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కలుగచేశారు. ఈ కార్యక్రమంలో డా.రమారెడ్డి, స్థానిక వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, శానిటేషన్, సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## నారాలోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతానికై అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

### లోకేష్ పాదయాత్రకు మద్దతుగా అమ్మవారి గుడివద్ద జెండా ఊపిన మాజీ మంత్రి

పాడేరు,జనవరి 27,ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి,మాజీ మంత్రి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాధయాత్ర విజయవంతం కావాలని కోరుతూ పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి,టిడిపి రాష్ట్ర మహిళా ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి,జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు శుక్రవారం ఉదయం నిర్వహించారు.అనంతర ం తెలుగుదేశం పార్టీ జెండాను ఆలయం వద్ద ఊపి నారాలోకేష్ యువగళం పాధయాత్రకు సంఘీభావం తెలిపారు.నారాలోకేష్ పాదయాత్రకు మద్దతుగా అమ్మవారి ఆలయం వద్ద జెండా ఊపి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉల్లిరామారావు, బాకూరు బాలరాజు,పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,తెలుగుమహిళా నాయకులు బొడ్డేటివరలక్ష్మి,మర్ల మణి తెలుగుదేశం పార్టీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో అల్లూరి జిల్లా మన్యం నేతలు



పాడేరు, జనవరి 27,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ చిత్తూరు జిల్లా కుప్పం నుంచి తలపెట్టిన యువగళం పాదయాత్రకు మద్దతుగా సంఘీభావం తెలియజేందుకు పాడేరు,అరకు ప్రాంతాల నుంచి దేశం పార్టీ నాయకులు తరలివెళ్లి లోకేష్ పావయాత్రలో పాల్గొని సంఘీబావం తెలిపారు.కుప్పం లో లోకేష్ నిర్వహించిన పాదయాత్రలో మాజీ మంత్రి,అరకు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కిడారి శ్రావణ్‌కుమార్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,జిసిసి మాజీ చైర్మన్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా విఆర్ఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.రామ్‌నాయుడు,

### అల్లూరి జిల్లా ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు అప్పారావులకు ఘన సత్కారం

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా విఆర్ఒల అసోషియేషన్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా మర్రిచెట్టు రామ్‌నాయుడు,అల్లూరి జిల్లా ఎపిఎన్జీఒ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఎల్.అప్పారావులకు పలువురు ఘనంగా సన్మానించారు.నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రామ్‌నాయుడు,అప్పారావులకు చింతపల్లి డిఎఫ్ఒ సూర్యనారయణపడాల్ నూలబొకెలను అందజేసి శాలువాలను కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మత్స్యరాస వరహలురాజు,కె.గంగన్నపడాల్,రూడి అప్పారావుపిఆర్‌టియు నాయకులు ఎం.అప్పారావు,తాంగుల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం శంకుస్థాపన

### వేలాదిగా హాజరయిన భక్తజనం- గోవింద నామంతో మారుమ్రోగిన ఎస్టీబీఎల్ ప్రాంగణం





గాజువాక, జనవరి 27, ప్రభాతవార్త

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో గల శ్రీబాలాజీ మందిరం వద్ద శుక్రవారం అంగరంగ వైభవంగా శంకుస్దాపన కార్యక్రమం నిర్వహించారు. ఎస్టీబీఎల్ అధినేత గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు దంపతులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అనంతరం శంకుస్థాపన చేశారు. రామనామసహిత ఇటుకలతో స్వయంగా అక్కడకు చేరుకున్న భక్తుల స్వహస్తాలతో, గోవింద నామంతో ఎంతో భక్తిగా శంకుస్దాపన జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అతి త్వరలోనే భక్తులకు వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జీ.కృష్ణయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాలాపువానిపాలెం సమస్యలు జెడ్సీ దృష్టికి

లంకెలపాలెం, జనవరి 27, ప్రభాతవార్త.



అనకాపల్లి జీవీఎంసీ కమిషనర్ దృష్టికి సాలాపువానిపాలెం గ్రామ సమస్యలను స్దానిక వైసీపీ నాయకులు తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన జెడ్సీ ఆ సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో సాలాపువానిపాలెం సచివాలయం కన్వీనర్లు సంతోష్, శ్రీను, వైసీపీ నాయకులు అప్పలరాజు, శ్రీను, పైడనాయుడు, నూకరాజు, రామకృష్ణ, అప్పారావు, దొరబాబు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై అవగాహన లేని ఆరోపణలు చేయడం తగదు : పరదేశి



గాజువాక, జనవరి 27, ప్రభాతవార్త

ఉక్కునగరం సెంటర్ స్టోర్ జంక్షన్ వైఎస్ఆర్‌టీయూసీ పాయింట్ వద్ద ముఖ్య నాయకుల సమావేశంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి మార్టుపూడి పరదేశి పాల్గొని మాట్లాడుతూ కొంత మంది గాజువాక టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పై అవగాహన లేని ఆరోపణలు చేయడం తగదన్నారు. పప్పు లోకేష్ చేస్తున్న పాదయాత్రను చూసి వైసీపీ నాయకులకు వణుకు పుడుతుందని అంటున్న మాటలను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. నారా లోకేష్ ఒక కార్పొరేటర్‌గా, ఒక ఎమ్మెల్యేగా ప్రజల్లో గెలవలేని నాయకుడని అటువంటి వారికి వైసీపీ ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు.కార్యక్రమంలో మస్తానప్ప, పిట్టారెడ్డి, కర్రి దాలినాయుడు, ఎన్నెటి రమణ, నమ్మి ప్రసాద్, బోర శశిభూషన్‌రావు, కూటికుప్పల జనార్దన్, దాసరి పుల్లారావు, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెదగంట్యాడలో బీజెపి ప్రవాస్ యోజన, గృహసంపర్క్ అభియాన్

### బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి : కెఎన్ఆర్

గాజువాక, జనవరి27, ప్రభాతవార్త.



గాజువాక 75వ వార్డులో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ములకలపల్లి ప్రకాశ్ దుర్గవానిపాలెం గ్రామ ప్రధాన కార్యదర్శి యల్లబిల్లి వెంకటరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని పెదగంట్యాడ ఎస్సి కాలనీలో పోలింగ్‌బూత్ నెంబర్ 274, 275లలో బూత్ కమిటీలతో సమీక్ష నిర్వహించారు. ఓట్లు లేనివారికి ఆన్‌లైన్‌లో నమోదు చేసారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, రవి, సూరిబాబు, గురుమూర్తి, రాము, నూకాలమ్మచ రామస్వామి, రామలక్ష్మీ, పైడికొండ తదితరులు పాల్గొన్నారు

## యువగళం కార్యక్రమానికి హాజరైన గాజువాక నేతలు



గాజువాక, జనవరి 27, ప్రభాతవార్త

యువగళం పాదయాత్రలో భాగంగా కుప్పంలో జరిగిన సభలో విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, తెలుగు యువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటిరాజు, టీఎన్ఎస్ఎఫ్ విశాఖ అధ్యక్షులు సాకెళ్ల రతన్‌కాంత్ పాల్గొన్నారు.



బెంగుళూరులో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దంపతులు, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి దంపతులు, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు దంపతులు పాల్గొన్నారు. (గాజువాక, ప్రభాతవార్త)

## గిరిజనుడు అదృశ్యంపై కేసు నమోదు

రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ కిమ్మలగడ్డ గ్రామానికి చెందిన కంకిపాటి మోహనరావు (33) సం. అనే గిరిజనుడు అదృశ్యమైనట్లు భార్య విజయకుమారి పిర్యాదు చేసిందని రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. గత ఏడాది నవంబరు 30 తేదీ కూలీ పనినిమిత్తం సత్తుపల్లి వెళ్ళి అప్పటి నుండి కన్పించడం లేదని విజయకుమారి పిర్యాదులో పేర్కొందన్నారు. అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు.

## ఆన్‌లైన్ అప్పులు చేసి మోసపోవద్దు : సిఐ షేక్ బాజీలాల్



రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త


ఆన్‌లైన్ అప్పులు చేసి మోసపోవద్దని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ షేక్ బాజీలాల్ ప్రజలకు సూచించారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో మూడు రోడ్ల కూడలి వద్ద జెడ్పిహెచ్ఎస్ ఎస్ఐ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా సిఐ బాజీలాల్ మాట్లాడుతూ ఆన్‌లైన్ అప్పులు తక్కువ వడ్డీకే ఇస్తామని ఆశ చూపి రుణం తీసుకున్న తరువాత వేధింపులకు గురి చేస్తారని అన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయడం ప్రమాదకరమని, వేగం కన్నా ప్రాణం మిన్న అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ కె.వరమ్, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, త్రిమూర్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ కుమారుడి వివాహ దృశ్యమాలిక












## వేదులవాడ ఇందిరమ్మ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం

### ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం వేదురువాడ సచివాలయం ఆర్ అండ్ ఆర్ కాలనీ వేదులవాడ ఇందిరమ్మ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) మాజీ డీసీసీబీ చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ జగనన్న పరిపాలనలో వాళ్ల కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలు ద్వారా వారికి చేకూరిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైన పథకాలు అందని కుటుంబాలకు తక్షణమే వారికి ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయం అధికారులను ఆదేశించడం చేయడమైనదని అలాగే ఓటిఎస్ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడమైనది. ఆర్ అండ్ ఆర్ కాలనీ చెందిన జాగారపు వరహాలమ్మ అనే మహిళ మగదిక్కు లేకుండా తన తల్లి, ఆమె కుమార్తెను మనవళ్లను పోషించుకుంటూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మించుకోలేని స్థితిలో ఉన్నానని ఎమ్మెల్యే సహాయం కోరగా ఎమ్మెల్యే స్పందిస్తూ వారి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడమైనది. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మునగపాక రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## జగనన్న ప్రభుత్వంలో ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలు

### 50వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వంలో కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు వుడాకాలనీ -2 సచివాలయం మాధవదార, తెన్నేటినగర్ మురళీనగర్, మాన్యం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిని తర్వాత సచివాలయ వ్యవస్థ, వార్డు గ్రామ వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తూ అందరి మన్ననలు చురగొంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాయుడు శ్రీను, ద్దిడి రమేష్, ప్రసూనా రెడ్డి, 50వ వార్డు నాయకులు పి సునీత, బి విజయ్, కృష్ణారావు మాస్టర్ సీపాన రాము, సోనీ, ఎమ్ లక్ష్మీ, సరస, త్రినాథ్, శ్రీను, ఎంవి రెడ్డి, సనపల నారాయణస్వామి, రఘు దాలి నాయుడు, హరికృష్ణ, రాంబాబు, శివాజీ, జగదీష్, రామ్మోహన్, శ్రీనివాస్ రాజు, రాజు, పేడాడ రాజేష్, సీనియర్ నాయకులు, గోవింద్, చిన్న, షేక్, బాబ్జి, వరలక్ష్మీ, గరువోజీ, అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ సమీక్షా సమావేశం

### - ఫిబ్రవరి 11న జరిగే లోక్ అదాలత్‌లో దర్యాప్తులో ఉన్న పెండింగ్ కేసులు తగ్గించేలా చర్యలు చేపట్టాలి - పోక్సోకేసులు, స్పందన ఫిర్యాదులు నిర్ణీత సమయంలో పరిష్కరించడంలో ప్రాముఖ్యతనివ్వాలి : జిల్లా ఎస్పీ గౌతమీశాలి

అనకాపల్లి, జనవరి 27, ప్రభాతవార్త




పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తీవ్రమైన సాధారణ పెండింగ్ కేసులు, ముఖ్యంగా ఆస్తి దొంగతనాలు, పోక్సో కేసులు దర్యాప్తును సమీక్షించి జిల్లా ఎస్పీ గౌతమి శాలి పలు సూచనలు చేశారు. రహదారి ప్రమాదం అంటే వ్యక్తి రోడ్డుపై పడటం కాదు ఒకకుటుంబం రోడ్డును పడడం.అలాంటి రహదారి ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక భాధ్యతగా స్వీకరించి, మనతోటి వారిని దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడపాలి.రహదారి ప్రమాదాల్లో అధిక రపమాదాలు ద్విచక్రవాహనాల వల్ల జరుగుతున్నాయి. సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన ప్రమాదాలలో ఎంతో మంది అశువులు భాస్తున్నారు. మరి కొంతమంది శాశ్వత అంగవైకల్యం కలిగి జీవితాంతం ఇతరులపై ఆధారపడాల్సి వస్తుంది.మరి ముఖ్యంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద ్యంసేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం, నిర్లక్ష్య పూరితమైన వ్యవహారశైలితోప్రమాదాల బారినపడుతున్నారు.ఎస్‌హెచ్‌ఒలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించేలా, సీట్‌బెల్టు హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తరచు ప్రమాదాలు సంభవించేప్రదేశాలలో లైటింగ్, వేగ నియంత్రణలు, సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్స్‌తో ఉన్న డ్రమ్ములను, ఎన్‌హెచ్ 16 అనదికార మార్గాలను మూయించే విధంగా సంబంధిత శాఖల సమన్వయంతో ఏరా ్పటు చేయాలన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన జరిగే లోక్ అదాలత్‌లో కేసుల్లోని ఇరుపార్టీలను పిలిచి కౌన్సిలింగ్ చేయాలని త్వరితగతిన వారి సమస్యలకు పరిష్కారానికి ఇరు పార్టీలు అంగీకరించిన మీదట లోక్ ఆదాలత్ పెట్టాలన్నారు. అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్‌డివిజన్ డిఎస్పీ బి. సునీల్‌పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీపి.శ్రీనివాసరావు,దిశా డిఎస్పీ మళ్ళ మహేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు చంద్ర శేఖర్, లక్ష్మణ్‌మూర్తి, అప్పలనాయుడు, ఎస్సైలు రామారావు, రఘువర్మ జిల్లా సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## యువగళం దిగ్విజయంగా కొనసాగాలని వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆరిలోవ, జనవరి 27, ప్రభాతవార్త



చిత్తూరు జిల్లా కుప్పంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాధయాత్ర ప్రారంభం సందర్భంగా శుక్రవారం స్థానిక 11వ వార్డు ఆరిలోవ బాలాజీనగర్‌లో ఉన్న వినాయకుని ఆలయంలో వార్డు అధ్యక్షులు మగడ రాజారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యువగళం దిగ్విజయంగా కొనసాగాలని ఆలయం ఎదుట 201 కొబ్బరి కాయలు కొట్టారు. సీఎం జగన్ అసమర్థ పాలనలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతూ సమస్యలు ఎదురుకొంటున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఆబోతుల అప్పలనాయుడ ు, బి.సూర్యనారాయణ, సి.హెచ్ ఆదినారాయణం రాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ NEED 2 KG TEACHERS for a leading preschool. min. 2 years experience, Diploma In Teacher Training. Fluent In English. Should Be Willing To Work In Shifts 7:30AM-6:30PM. Reporting Location Rushikonda. Contact: 9032547407. Send Email To : vizagtea\cher @proton.me

(Ro.No.50639)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## బ్యాంక్ ఆఫ్ బరోడా రాష్ట్ర భాషా సమ్మాన్‌ను స్థాపించింది

### అవార్డు భారతీయ భాషల్లోని సాహిత్య రచనలను గుర్తించడానికి ప్రయత్నిస్తుంది




విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ బరోడా భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడా రాష్ట్ర భాషా సమ్మాన్‌ను స్థాపించినట్టు ప్రకటించింది. భారతీయ భాషలలో సాహిత్య రచనలను ప్రోత్సహించడానికి బ్యాంక్ ఈ అవార్డును ఏర్పాటు చేసింది. జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్‌లో జరిగిన ప్రత్యేక సెషన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంజీవ్ చడ్డా ఈ అవార్డును ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ కె ఖురానా కూడా పాల్గొన్నారు. భారతదేశం వంట బహుభాషా దేశంలో అన్ని భారతీయ భాషల ఉపయోగం చాలా ముఖ్యమైనది దేశం వైవిధ్యం, గోప్ప వారసత్వాన్ని పెంచుతుంది. దేశంలోని అన్ని భాషలు దేశ నిర్మాణంలో, జాతి యొక్క సహిత్య, సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని సమ్మాన్ భారతీయ భాషల మద్య పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడానికి, హిందీలో సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే ఉత్తమ భారతీయ సాహిత్యాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. పుస్తకాన్ని అసలు ప్రాంతీయ భాష నుంచి హిందీలోకి ఆనువదించిన అనువాదకులకు ఈ అవార్డు అందజేయబుతుంది. అవార్డు ప్రకారం ప్రతి సంవత్సరం అవార్డు గెలుచుకున్న పస్తకం యొక్క అసలు రచయితకు అనువాదకుడుకు రూ.21,00 లక్షలు, రూ.15,00 లక్షలు ఇవ్వబడును అంతేకాకుండా షార్ ్టలిస ్ట చేసిన ఇతర ఐదు అనువాద నవలలకు మూల రచయిత, అనువాదకుడికి రూ. 3.00 లక్షలు, ఒక్కొక్కటి రూ. 2.00 లక్షలు ఇవ్వబడతాయి. ఈ అవార్డు గురించి మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజింగ్ డైరెక్టర్ సిఈఓ సంజీవ్ చడ్డా అసలైన భారతీయ భాషా సాహిత్యాన్ని, హిందీలో ఈ రచనలు అనువాదాలను ప్రోత్సహించడానికి బ్యాంక్ చేపట్టిన ఒక ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రెండు విధాలుగా ఇది భారతీయ భాషలలో సృజనాత్మక రచనలకు ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఈ కార్యక్రమంలో హాజరైనప్పుడు బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ కె ఖురానా మాట్లాడుతూ బ్యాంక్‌కు ఇది ఒక మైలురాయి చొరవ, స్థాపనతో మేము మూడు రంగాలకు అంటే భారతీయ భాషలకు గణనీయమైన కృషి చేయబోతున్నాము. సుప్రసిద్ధ రచయిత్రి, బుకర్ ప్రైజ్ విజేత గీతాంజలి, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖ గ్రహీతలు ఫిలాజిస్టులు, ఇతర మేదావులు ఈ వేడుకను అలంకరించారు.

## టీకేఎం ఇన్నోవా క్రిస్టా కోసం బుకింగ్స్‌కు విశేష ఆదరణ

విశాఖపట్నం జనవరి 27, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటర్ ఎంపీవీ విభాగంలో అగ్రగామిగా వెలగొందుతున్న ప్రతిష్టాత్మిక ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్‌కి విశేషమైన ఆదరణ అభించిందని కిర్లోస్కర్ మోటర్ సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ చెప్పారు. ఈ వాహనం మొదటి తరపు మోడల్‌ను 2005లో విడుదల చేశామన్నారు. ఇప ్పటి వరకూ ఒక మిలియన్‌కు పైగా యూనిట్ల విక్రయాలను జరుపుకుందన్నారు. ప్రతిష్టాత్మక ఇన్నోవా క్రిస్టా సరికొత్త ధృడమైన రగ్డ్ ఫ్రంట్ ఫాసియా కలిగి ఉందన్నారు. ఇప్పుడు నాలుగు గ్రేడ్‌లలో డీజిల్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తున్నాయన్నారు. ఎస్ఆర్ఎస్ ఎయిర్‌బ్యాగ్‌లు, పార్కింగ్ సెన్సార్లు వాహన స్థిరత్వం, ఎలకాట్రానిక్ బ్రేక్ అసిస్ట్ 3 పాయింట్ సీట్‌బెల్ట్ మెరుగైన భద్రత కోసం హెడ్ రెస్ట ఉన్నాయన్నారు.

## ఉక్కు ప్రజాగర్జనకు మద్దతు తెలిపిన అర్టికల్చర్ సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు



అగనంపూడి, జనవరి 27, ప్రభాతవార్త

అగనంపూడి ఆర్టికల్చర్ సొటీ సమావేశంలోఉక్కు గుర్తింపు యూనియన్ నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖుక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి ఆధ్వర్యంలో చారిత్రాత్మకమైన ఉక్కు ప్రజా గర్జన మహాసభ జనవరి 30వ తేదీన ఉక్కు నగరంలో జరుగుతుంది ఆ సభకు రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘ నాయకులు విచ్చేస్తున్నారు. కనుక ఆ సమావేశం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి విందుల ఈవ్వరరావు మాట్లాడుతూ ఉక్కు నిర్వాసితుల త్యాగ ఫలితంతో విశాఖ ఉక్కు కర్మాగారం ఆవిర్భవించిందని దీని వల్ల విశాఖ జిల్లా స్వరూపమే మారిపోయిందని అటువంటి స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేయడం దురదృష్టకరమని ఉక్కు ప్రజాగర్జన సభను విజయవంతం చేయడానికి సొసైటీ తరపున కార్మికులు, సభ్యులు హాజరవుతారని తెలిపారు. సొసైటీ డైరెక్టర్ డివిఎస్ రావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అగనంపూడి సిడబ్ల్యుసి కార్యదర్శి కరణంపెట్రాజు ఎఐటియుసి నాయకులు దానబాలపైడికొండ సిఐటియు నాయకులు వంకరరాము, సొసైటీ కోశాధికారి మింది కన్నారావు, డైరెక్టర్ బుదిరెడ్డి వెంకటరమణ సొసైటీ కార్మికులు పాల్గొన్నారు.

## కుప్పంలో నారా లోకేష్‌ను కలిసిన నాగజగదీష్



అనకాపల్లి, జనవరి 27, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్‌ను కుప్పంలో శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు లోకేష్‌ను కల్సుకుని పూలమాల వేసి, స్వీట్లు అందించి యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగాఆలని లోకేష్‌కు అభినందనలు నాగజగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా నాగజగదీష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో జగన్‌రెడ్డి యువతను నమ్మించి మోసం చేసారని ప్రత్యేక హోదా తెస్తామని ఐదు లక్షలు ఉద్యోగాలువస్తాయని ప్రభుత్వంలో ఉన్న 2 లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీచేస్తామని అలాగే డిఎస్సీ మెగా డిఎస్సీ నిర్వహిస్తామని ప్రతిఏటా జనవరిలో జాబ్‌క్యాలెండర్‌విడుదల చేస్తామని ఇలా రకరకాలుగా నిరుద్యోగ యువతీ, యువకులను దగా చేస్తూ నాలుగు సంవత్సరాలు గడిపేసారని నిష్పృహలో ఉన్న యువతరానికి ఆశాకిరణం ఆ నారా లోకేష్ కనిపిస్తున్నారని వారు ఆశలయు ఆశయాలకు లోకేష్ కృతనిశ్చయంతో ఉన్నారని నాగజగదీష్ అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో 5.60 లక్షల ఉద్యోగాలు కల్పించమని ఉద్యోగాలు రాని యువతరానికి నిరుద్యోగ భృతిని ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతినెల చెల్లించారని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగ భృతి రద్దు చేశారని ఉద్యోగాలు కల్పించలేదని ఈ ధగాకోరు ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి యువతసిద్ధంగా ఉన్నారని, లోకేష్‌పాదయాత్రకోసం ఎదురుచూస్తున్నారని నిరుద్యోగ యువతీ, యువకులకు లోకేష్ న్యాయం చేస్తారని నాగజగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకులు జంపా మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో మేధో సంపత్తికి కొదవలేదు : సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ



మాధవధార, జనవరి 27 (ప్రభాతవార్త)
ఉత్తరాంధ్రలో మేధో సంపత్తికి కొదవలేదని సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఏపీ బీసీ వెల్ఫేర్ జేఏసీ నాయకులు లక్ష్మీనారాయణను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో మానవ వనరులు, సహజ వనరులు అపారంగా ఉన్నాయన్నారు. ఐతే వాటి సద్వినియోగంతోనే ఆశించిన ఫలితాలు సాధించ వచ్చునన్నారు. ఈ విషయంలో తక్షశిల ఐఏఎస్ అకాడమీ అందిస్తున్న సేవలు అమూల్యమైనవి అన్నారు. ఈ నెల 29న తక్షశిల ఐఏఎస్ అకాడమీలో ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నారని 10వ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ వైజాగ్ నిర్వాహకులు గంజి సాయిరాం, ఏపీ బీసీ వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హనుమంతు లక్ష్మణరావు, ఐటి విభాగం నాయకులు పల్లా త్రినాథ్ మోహన్ పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ బ్యానర్లపై నిషేధమా.. ఇదేమి తీరు : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జనవరి 27, (ప్రభాతవార్త)
వేలాది మంది కార్మికులు ఆధారపడి జీవించే ఫ్లెక్సీ బ్యానర్లపై ఎటువంటి ముందుచూపు లేకుండా నిషేధం విధించడం రాష్ట్ర ప్రభుత్వ దుందుడుకు చర్య అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యానర్లకే ప్రభుత్వం ఉత్తర్వులు వర్తిస్తాయని, పీవీసీ ఫ్లెక్సీలపై జోక్యం చేసుకోవద్దని హై కోర్టు చెప్పినా మొండివైఖరితో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఎటువంటి అధ్యయనం చేయకుండా, సుమారుగా రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల మంది కార్మికులు జీవనోపాధి గురించి ఆలోచన చేయకుండా, కోర్టుల ఆదేశాలను గౌరవించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇంత కఠినమైన నిర్ణయం తీసుకుందని ప్రశ్నించారు. లక్షల రూపాయలు బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని, అద్దెకు భవనాలు తీసుకొని, ప్రింటింగ్ మిషన్, పేపర్ కొనుగోలు చేసి ఫ్లెక్సీల ప్రింటింగ్ ద్వారా బ్రతుకుతున్న వీరిపై ఇంత అనాగరికంగా ఎందుకు నిర్ణయం తీసుకున్నారని అడిగారు. తొందరపాటు నిర్ణయం వలన లక్షల మంది కార్మికుల బ్రతుకులు రోడ్డున పడతాయని, బ్యాంకు రుణాలు వడ్డీతో సహా పెరిగి అధికమైన భారం పడుతుందని అన్నారు. ఉపాధి అవకాశాలను అందించాల్సిన ప్రభుత్వమే ఇలా రోడ్డున పడేస్తే వీరిమీద ఆధారపడి జీవించే కుటుంబాలు ఏమవ్వాలని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పీవీసీ ఫ్లెక్సీల వలన పర్యావరణానికి ముప్పు కాదని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తోనే ప్రమాదమని ప్రభుత్వానికి నివేదించినా ఎందుకు ఇలా వ్యవహరిస్తుందో ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఫ్లెక్సీ కార్మికుల తరుపున గంటా నూకరాజు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## లోకేష్‌బాబుని దుశ్శాలువాతో సత్కరించిన కోరాడ



భీమునిపట్నం, జనవరి 27, (ప్రభాతవార్త)
కుప్పంలో యువగళం సమావేశంలో పాల్గొని మాజీ మంత్రి యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబుని దుశ్శాలువాతో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## గుడివాడలో ఉత్తరాంధ్ర అఖిలపక్ష వీర సైనికులు సమావేశం



భీమునిపట్నం, జనవరి 27, (ప్రభాతవార్త)
రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తరాంధ్ర లోకల్ సైనిక ప్రతినిధుల నిర్ణయం మేరకు బడా ఖానా (పార్టీ) గుడివాడ శ్రీ హనుమాన్ జంక్షన్ ప్రాంగణంలో ఉత్తరాంధ్ర అఖిలపక్ష సైనిక ప్రతినిధులు, సెలవులో ఉన్న వీర సైనికులు ఘనంగా నిర్వహించారు. ఉత్తరాంధ్ర అసోసియేషన్ కె నామినేటెడ్ చేస్తూ కె ఈశ్వరరావుని సహాయ కార్యదర్శి గాను, గుజ్జ సూరిబాబుని ప్రధాన కార్యదర్శి గాను, చిల్ల వెంకట రెడ్డిని ప్రెసిడెంట్ గాను ఎన్నిక చేశారు. గతంలో ఎన్నిక కాబడిన ఉత్తరాంధ్ర నామినేటెడ్ చైర్మన్ ఎమ్.టి.ఎస్ రెడ్డి, అడ్వైజర్ కె రవిశేఖర్, సహాయ కార్యదర్శులు సి.సి రెడ్డి, కె వెంకట అప్పలరెడ్డి, ఎస్.వి.అప్పారావు, జి.జనార్దనరావు, వైస్ చైర్మన్ ఎస్.వి.ఎన్ మూర్తి, విశాఖ శివ సెక్యూరిటీ ఎం.డి సత్యారావు, ఎస్.ఎన్ రెడ్డి, జె.రాంబాబు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులపై చిన్నచూపు చూపరాదు



### ప్రేమతో ఆదరించాలి:ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త)
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అనకాపల్లి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో సిగ్మా రిడక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నక్కపల్లి ఎండిఓ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్నచూపు ఉండరాదని లింక్ వర్కర్ స్కీమ్ డిస్ట్రిక్ట్ రిసోర్స్‌పర్సన్ ఎన్.గోవిందరావు మాట్లాడుతూ పి.ఎల్.హెచ్.కి సంబంధించిన 2017 యాక్ట్ గురించి వివరిస్తూ మన గ్రామంలో ఉన్న హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులను ఆదరిస్తూ వారికి సహాయ సహకారాలు అందించాలని, ప్రతి ఒక్కరూ కూడా హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాల్లో వారికి అవకాశాలు కల్పించాలని తెలియజేశారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు మాట్లాడుతూ గ్రామాలలో లింక్ వర్కర్ స్కీమ్ మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వాటిని గ్రామస్తులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 50 మంది వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎం.పి.పి. వినుకుల రత్నం, వైస్.ఎం.పి.పి. వీసం నానాజీ, గ్రామ సర్పంచ్ ఎస్.జయలక్ష్మికుమారిల చేతుల మీదుగా ఐ.సి.టి.సి. కౌన్సిలర్ రమణమ్మ, లింక్ వర్కర్లు సూపర్‌వైజర్ డి.రమణ, సి.ఎల్. డబ్ల్యు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

## జగనన్న ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు లబ్ధి


### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి



చింతపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త)
ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు పొంది లబ్ధిపొందాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. పంచాయితీ మండల మహేశ్వరి, ఎంపిటీసి కోరాబు అనూషదేవిల ఆధ్వర్యంలో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మితో కలిసి శుక్రవారం మండలంలోని లాజంగి-2 సచివాలయం పరిధిలోని రేగుబాయలు, బూడిదపాడు, వనజాజుల, ఉమ్మరసగొంది, గొడుగుమామిడి, కరకపల్లి, బోయపాడు, కోయకొండ, లాజంగి బీటాలైన్ తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సుమారు 440 గడపలను సందర్శించి గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు నాలుగేళ్ల కాలంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకంలో ఆ కుటుంబంలో ఒకరికి ఆ పథకాన్ని వర్తింపజేసేందుకు కార్యచరణ రూపొందించి ఆ పథకం ద్వారా లబ్ధి పొందే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో ఎక్కడ కూడా ఏ పార్టీకి చెందినా సంబంధం లేకుండా పథకాలు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అవినీతి రహిత రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వివిధ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, భాగ్యలక్ష్మిలకు ప్రజలు నీరాజనం పలికారు. జడ్పీటీసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ గోపి నాయక శారద, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జైతి రాజులమ్మ, డీసీసిబి డైరెక్టర్ కిముడు సీతారామరాజు, తమ్మెంగుల, పెదబరడ సర్పంచులు సమిసెల లక్ష్మయ్య, సమిడి గోపాల్, సర్పంచుల పోరం అధ్యక్షులు దురియా పుష్పలత, ఎంపిటిసి సభ్యులు రాజులమ్మ, మోహనరావు, మీనా కుమారి, పద్మకుమారి, లోవరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నూకరాజు, అప్పన్న, జి మాడుగుల, కొత్తకోట పల్లి సర్పంచ్‌లు రాంబాబు, రామకృష్ణ ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, మాజీ సర్పంచులు రమునాథ్, రమణ, సచివాలయ కన్వీనర్లు బెన్ని బాబు, సింహచలం, రమూల్ నాయుడు, మత్స్యరాజు, ఆనందరావు, లోవరాజు, సచివాలయం సిబ్బంది, తదితరులు బాధిత రైతులతోపాటు స్థానిక సర్పంచ్ సీసా సుభాష్ చంద్ర, కిముడు గాసిరావు మాజీ ఎంపిటిసి, సాలగం గాసిరాం దొర, వంతల గణపతి జిల్లెల ఏసు సర్పంచ్, విశ్వనాథం పడాల్, వణుగు కర్రి బాబు, ఆర్ కొండలరావు, ఎం బలరాం పలు గ్రామాల గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబుకు మాతృవియోగం

### నేడు సుకురుపుట్టులో అంత్యక్రియలు



పాడేరు, జనవరి27,(ప్రభాతవార్త)
రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాతృమూర్తి శతక కొండమ్మ(50) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు స్వగ్రామమైన పాడేరు మండలం ఈరడాపల్లి పంచాయతీ సుకురుపుట్టు గ్రామంలో తన తల్లి కొండమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. శుక్రవారం తన నివాసంలో శతక కొండమ్మ తుది శ్వాస విడిచారు. ఈ మరణవార్త తెలుసుకొని చైర్మన్ బుల్లిబాబును పలు సంతాపాలు తెలియజేశారు. ఈ నెల 28వ శనివారం కొండమ్మకు అంత్య క్రియలు కుటుంబసభ్యులు స్థానిక స్మశానవాటికలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మారుమూల పంచాయితీల్లో రోడ్లకు మహర్దశ



ముంచంగిపుట్టు, జనవరి 27 (ప్రభాతవార్త)
మండల కేంద్రంలో గల మారుమూల పంచాయితీలు బూసిపుట్టు, కుమడలో ప్రధాన రహదారి స్వాతంత్రపు 75 సంవత్సరాల కాలంలో ఎన్నడూ జరగని ప్రధాన రహదారులు మన ప్రభుత్వ హయాంలో సుమారుగా కుమడ పంచాయితీ బూరుగుమెట్ట నుంచి జామి గూడా వరకు సుమారుగా 16 కిలోమీటర్ల బీటి రోడ్డును నిర్మించారు. దీని అంచనా విలువ7.2 కోట్ల వ్యయంతో రోడ్డును పూర్తి చేశారు. మారుమూరులో గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించడంతో అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవికి అరుకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి పాల్గుణకి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రకి మండల నాయకులకు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముంచింగిపుట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున స్థానిక సర్పంచ్ కిలో ముత్తమ్మ స్థానిక ఎంపీటీసీ కిముడు రాజులమ్మ జోలాపూట్ సర్పంచ్ నీలకంఠం, అర్జున్, తిరుపతి రావు గ్రామ సచివాలయం కన్వీనర్స్ పాంగి పులిరాజు, కూడా కోటేశ్వరరావు, భాస్కరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షకు నిలుపుదల చేయాలంటూ పోలీస్ నోటీసు

### అధికార్ల రాకపోకలకు ఆటంకం అంటూ నోటీస్ జారీ చేయడం అన్యాయం: ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో కన్వీనర్ ప్రభుదాస్, దీక్ష అనంతగిరి జెడ్పిటిసి, దీసరి గంగరాజు మద్దతు



పాడేరు,జనవరి27,(ప్రభాతవార్త)
గిరిజన విద్యార్థుల మరణాలపై జ్యుడీషియల్ విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని, హెల్త్ అసిస్టెంట్‌ను నియమించాలని, గిరిజన వ్యతిరేక పీవో గోపాల కృష్ణను సరెండర్ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో సంఘాల ప్రతినిధుల అనుమతి నిరాకరణ సర్క్యులర్‌ను రద్దు చేయాలని, గిరిజన విద్యార్థుల చర్మవ్యాధుల నివారణకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేస్తూ గత 40 రోజులుగా పాడేరు ఐ.టి.డి.ఏ వద్ద శాంతి యుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గిరిజన ప్రజా సంఘాల వేదిక రిలే నిరాహారదీక్షలను జనవరి 29 తేదీ లోపల నిలిపివేయాలని నోటీస్ జారీ చేయడం గిరిజన చరిత్రలో ఏనాడూ లేదని, గిరిజనుల సమస్యలపై పీవోగా చర్చి పరిష్కరించే అధికార్లు లేకపోవడం, గిరిజన వ్యతిరేక అధికార్లు పరిపాలన సాగిస్తున్నారని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో కన్వీనర్ ప్రభుదాస్ వారు ఆరోపించారు. పోలీస్ నోటీస్ జారీ చేయడం పై ప్రజా సంఘాల వేదిక నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని రాధాకృష్ణ, ప్రభుదాస్ అన్నారు. ప్రభుత్వ నిరంకశత్వానికి గిరిజన హక్కులు, చట్టాలను బలికకుండ ప్రజా సంఘాలు, రాజకీయా పార్టీలు ప్రభుత్వ వైఖరిని ఖండించాలని పిలుపునిచ్చారు. రిలే దీక్షకు మద్దతిస్తూ ఈ కార్యక్రమానికి అనంతగిరి జెడ్పిటిసి డిసరి గంగరాజు మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పందించి న్యాయబద్ధమైన సమస్యను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో కన్వీనర్ ప్రభుదాస్, నాయకులు చిన్నారావ్, బత్తిరి నరేష్, లతకూమరి, స్వరూప, వి.నారాయణ, అరుణ, లతా, కృష్ణవేణి, పుష్ప, చంద్రకళ, కళావతి, పి లక్ష్మయ్య, కుమారి, కె రాము, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు అందిన వెంటనే విచారణాధికారిని నియమించండి

### స్పందనకు 42 ఫిర్యాదులు : ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ



పాడేరు, జనవరి 27,(ప్రభాతవార్త)
స్పందనలో అందిన ఫిర్యాదులపై తక్షణమే విచారణాధికారిని నియమించి తగు విచారణ జరిపి సమస్యకు పరిష్కార చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పిఒ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి తరచూ స్పందన ఫిర్యాదులపై సమీక్షిస్తున్నారని, జిల్లాలోని అధికారులు ఫిర్యాదులపై వెంట వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని సమ స్యలను పరిష్కరించాలని, వెబ్‌సైట్ లో ఫోటోలతో సహా అప్ లోడ్ చేయాలని సూచించారు. సామాజిక, ఆర్థిక సమస్యలను గుర్తించి సామాజిక సమస్యలను నాణ్యవంతంగా పరిష్కరించా లని, ఆర్థిక సమస్యలపై తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి నిధులు విడుదలైన వెంటనే సమస్య పరిష్కరించాలని ఆ మేరకు ఫిర్యదుదారుకు సమాధానం పంపాలని సూచించారు. శుక్రవారం జరిగిన స్పందనకు వివిధ అంశాలపై 42 ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా పించన్ అందలేదని, ఉపాధి కల్పించాలని, ఎన్‌ఆర్‌ఇజిఎస్‌లో చేసిన పనులకు బిల్లులు అందలేదని, అంగన్వాడి కేంద్రంలో త్రాగు నీటి సమస్య, సోలార్ పెన్సింగ్ మంజూరు చేయాలని రహదారుల నిర్మాణానికి సంబంధించిన ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 27న ఉద్యోగుల భవిష్య నిధి సమస్యల పరిష్కార వేదిక

### - భవిష్య నిధి కార్యాలయ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటగిరి




పాడేరు, జనవరి27,(ప్రభాతవార్త)
కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగుల భవిష్య నిధి కార్యాలయం ద్వారా ఉద్యోగుల, పింఛనుదారుల సమస్యల పరిష్కార దిశగా ప్రతి నెలా 27న గ్రీవెన్స్ డే నిర్వహిస్తారని భవిష్య నిధి కార్యాలయ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పి.వెంకటగిరి తెలిపారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి మాట్లాడుతూ ఉద్యోగుల ఖాతాలలో నగదు జమ కాకపోవటం, తప్పుగా జమకావటం, రుణాల మంజూరు, ఇన్స్యూరెన్స్ క్లైములు తదితర సమస్యలపై అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపడతామని వివరించారు. సంబంధిత సిబ్బంది, పింఛనుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భవిష్యనిధి సభ్యులకోసం సమాచార ప్రతి బుక్లెట్‌ను జేసి శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మినుములూరు పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా మలేరియా అధికారి



పాడేరు, జనవరి27,(ప్రభాతవార్త)
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు పరిధి మినుములూరులో విజిట్ చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి తెలియజేసారు. పి.హెచ్.సిలో జ్వర లక్షణాలతో వచ్చే రోగుల వివరాలు వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌ను పరిశీలించారు. మలేరియా వ్యాధి నిర్ధారణ కిట్లను మలేరియా కేసుల వివరాలను ల్యాబ్ టెక్నిషియన్ రజని చిత్రను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయి లోనే మలేరియాను గుర్తించాలని క్షేత్రస్థాయి సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు జ్వర లక్షణాలతో ఉన్న రోగులనుండి రక్త పూతలను సేకరించి మలేరియా నిర్ధారణ కొరకు పి.హెచ్.సీకి సకాలంలో పంపవలెనని తెలిపారు. రక్త పూతల సేకరణ శాతం అధిగమించాలని నిర్ధారణ పరీక్షలు నిర్దేశించిన సమయంలో పూర్తిచేయాలని అన్నారు. అందుబాటులో ఉన్న మలేరియా నివారణ మందులను తనిఖీ చేశారు. అనంతరం మినుములూరు గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే -డ్రై డే కార్యక్రమంలో పాల్గొ వడం జరిగిందని ఇంటింటికి వెళ్లి నిల్వ నీటిలో పెరుగుతున్న దోమల లార్వాను పరిశీలించడం జరిగింది. మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా తీసుకునే జాగ్రత్తల గూర్చి, దోమ తెరల వినియోగం గూర్చి, పరిసరాల పరిశుభ్రత గూర్చి గ్రామస్తులకు ఆరోగ్య విద్యను బోధించడం జరిగింది. పి.హెచ్.సి వైద్యాధికారి డా.ప్రవీణ్ కుమార్, మినుములూరు పంచాయితీ గ్రామ సర్పంచ్ చిత్తమ్మ, వార్డు మెంబెర్ సింహాచలం, పాడేరు సబ్ యూనిట్ అధికారి బి ధనుంజయ్, పాడేరు పి.ఒ. డి.టి.టి. కార్యాలయం ఆరోగ్య విస్తరణ అధికారి బి.లక్ష్మణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటికొప్పాక రాజుకి ఎమ్మెల్సీ మాధవ్ సత్కారం



యలమంచిలి, జనవరి 27 (ప్రభాతవార్త)
నూతనంగా పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన అనకాపల్లి జిల్లా యలమంచిలిలో గల ఏటికొప్పాక గ్రామానికి చెందిన చింతలపాటి వెంకటపతి రాజుని శుక్రవారం ఏటికొప్పాకలోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, స్థానిక వైసీపీ నాయకులు సేనాపతి రాములు కలిసి సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ లక్క బొమ్మలకు దేశ విదేశాల్లో ఖ్యాతి రావడా నికి సివి రాజు విశేషంగా కృషి చేశారని కొని యాడారు. సి.వి.రాజు చేసిన సేవలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం అభినందనీయం అన్నారు. ఈ ఏడాది కేంద్రం ఏడుగురు ఆంధ్రులకు పద్మ అవార్డులు ప్రకటించడం జరిగింది అని గుర్తు చేశారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులు సేనాపతి రాము మాట్లాడుతూ చింతలపాటి వెంకటపతి రాజు హస్త కళారంగంలో 30 సంవత్సరాల పాటుగా విశేష కృషి చేస్తూ పద్మశ్రీ అవార్డును సాధించి జిల్లాకు మంచి పేరు తేవడంతో పాటుగా యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి, గ్రామంలో గల హస్త కళాకారులందరికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వైసీపీ మండల కన్వీనర్ వి.శ్రీనివాసరావు, వి బంగారు బాబు, పాఠశాలల చైర్మన్లు డి.రమణ, ఎం.ప్రసాదు మాజీ చైర్మన్లు సత్యనారాయణ, గొంతు మూర్తి నాగబాబు అంజూరి నాగేశ్వరావు విసరపు శ్రీను, మెంబర్ రాయి సతీష్, పంచదార బాబ్జి, వైసీపీ నాయకులంతా సి.వి.రాజుకు అభినందనలు తెలియజేశారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గిరిజనులకు కంటి ఆపరేషన్లు



పాడేరు, జనవరి27,(ప్రభాతవార్త)
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామ రాజు జిల్లా శాఖ చైర్మన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు ఎల్‌వి ప్రసాద్ ఐ ఇని స్టిట్యూట్ వారి సహకారంతో కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. నవంబర్ నెలలో జికె వీధి మండలం దారకొండ గ్రామంలో ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారు క్యాంపు నిర్వహించగా కొంతమందికి ఆపరేషన్ చేయాలని సూచించగా, మూడు రోజుల కిందట జిల్లా శాఖ వారందరిని దారకొండ నుండి విశాఖపట్నం కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్లి 9 మందికి ఆపరేషన్ చేయించి వారి జీవితాలలో వెలుగులు నింపి అల్లూరి సీతా రామరాజు విజయవంతంగా జిల్లా రెడ్ క్రాస్ ఇంటికి చేర్చింది. రెడ్ క్రాస్ కార్యాలయం నుండి సుమారు 200 కిలోమీటర్లు దూరంలో వున్న దారకొండ గ్రామంలో కంటి కోసం క్యాంపు ఏర్పా టు చేసిన రోజు నుండి కంటి ఆపరేషన్‌లు విజయవంతం చేయుటలో స్థానిక ఎంపిడిఓ మహిళా పోలీస్‌ల సహకారం తీసుకొని రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు ముఖ్యభూమిక పోషించారు. రెడ్ క్రాస్ సెక్రటరీ పి.ఈశ్వరావు, ట్రసరర్ పి.అప్పారావు అవసరమైన సమయంలో ఎక్కడికి వెళ్ళాలన్న అంబులెన్సును, డ్రైవర్‌ను సిద్ధం చేసి కార్యక్రమంను నడిపించారు. పాడేరు గవర్న మెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ కె.కృష్ణరావు ఒకరోజు షెల్టర్ ఇచ్చి సహకరించారు. ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ విజన్ కోఆర్డినేటర్ స్వాములు, అక్కడి డాక్టర్స్ ఆపరేషన్‌కు వచ్చిన వారికి ఉచితంగా అన్ని సదుపాయాలు కల్పించి, కంటి ఆపరేషన్‌లు చేసి ఆదివాసీ బిడ్డల జీవితాలలో వెలుగులు నింపారు. ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ద్వారా గిరిజన గ్రామాలలో రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని క్యాంపులు నిర్వహిస్తామని హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ రేఖ అన్నారు. జి కె వీధి మండ లం ఎంపీడీఓ ఉమా మహేశ్వరరావు గ్రామస్తుల కంటి ఆపరేషన్ కోసం వారు చేసిన కృషి కి రెడ్ క్రాస్ ద్వారా కృతజ్ఞతలు. ఎల్‌వి ప్రసాద్ హాస్పిటల్‌లో ఫీల్డ్ ఆఫీసర్స్ సురేష్, సత్యనారాయణ, మర్ల మణి, సుశీల, ఇందిర, ప్రీతీ, గ్రామ పోలీస్‌లు పద్మ, రాజేశ్వరి, డ్రైవర్, కొండబాబు, రాము, హెల్పర్స్, అప్పారావు, రంజిత్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఉప విద్యాశాఖాధికారి



మాడుగుల, జనవరి 27 (ప్రభాతవార్త)
జిల్లా ఉప విద్యాశాఖాధికారి ప్రేమ కుమార్ శుక్రవారం మధ్యాహ్నం మాడుగుల మండలంలో గల కింతలి, ఒమ్మలి ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా ఆయా పాఠశాలలో రికార్డులను పరిశీలించి, వివిధ అంశాలపై సమీక్ష జరిపారు, మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల విద్యాభ్యాసం ఉపాధ్యాయులు బోధన ఫలితాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో సతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓబి దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తురువోలులో మినుము పంటపై పొలంబడి



మాడుగుల, జనవరి 27 (ప్రభాతవార్త)
మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం తురువోలు గ్రామంలో శుక్రవారం మినుములు పంటపై మండల వ్యవసాయ అధికారి ఈఆర్‌ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మినుము పంటకు జెమినీ వైరస్ వలన తెగులు వస్తుందనీ చెప్పారు. తెల్ల దోమ ద్వారా ఈ వైరస్ మినుములు, పెసలు పంటలకు ఆశిస్తుందనీ తెగులు సోకిన మొక్కలో ఆకులపై పసుపు రంగు, ఆకుపచ్చ రంగు మచ్చలు కనబడతాయన్నారు. అందువలన మొజాయిక్ అనే పేరు వచ్చిందనీ నివారణకు గాను పొలంలో మొజాయిక్ తెగులు సోకిన మొక్కలను గమనించి వెంటనే పీకి నాశనం చేయాలనీ రైతులకు సూచించారు. తెల్ల దిమేతోట్దోమ నివారణకు గాను మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ.( లేదా) డైమిథోయేట్ 2 మి.లీ ఏదేని ఒక దానిని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి ఇ.ఆర్.ఏ శ్రీనివాస్ తెలియజేశారు. రబీ సీజన్లో కూడా పంట నమోదు చేసుకోవాలి అని,రబీ సీజన్‌లో పంట వేసిన ప్రతి రైతు నమోదు చేసుకోవాలని రబీలో వేసిన మినుములు, పెసలు, వేరుశనగ మొదలైన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు టి.చందన రైతులు పాల్గొన్నారు.

## మాఘశుద్ధ సప్తమి...రథ సప్తమి



మాడుగుల జనవరి 26 (ప్రభాతవార్త)
హిందువులు ఎంతో పవిత్రంగా ఆచరించే రథసప్తమి వేడుకలు శనివారం నిర్వహించుకుంట నేపథ్యంలో ఒక్కసారి రథసప్తమి విశిష్టత గురించి తెలుసుకుందాం. ఇతర మాసములోని సప్తమి తిథులు కన్నా మాఘమాసము లోని సప్తమి తిథి చాల విశిష్టమైన పండుగ. సూర్యజయంతి, భాస్కర జయంతి కూడా ఈ రోజే. స్వామి వారి నిజరూప దర్శనం కలిగేది రథ సప్తమి రోజే. సూర్యకిరణాలు అరసవల్లిలోని సూర్యనారాయణస్వామి వారి పాదాలకు నేరుగా సూర్యకిరణాలు పడతాయి. ఉత్తరాయణ దక్షిణాయనాలు మార్పు చెందే కాలంలో కుడా సూర్యకిరణాలు స్వామి వారి పాదాల మీద పడతాయి. సూర్యనారాయణ స్వామిని ఆరాధిస్తే ఆరోగ్యం కలుగుతుందని పెద్దలు చెబుతారు. ప్రతిరోజా భక్తులు భక్తీ శ్రద్దలతో స్వామివారిని ఆరాధించి రోగావిముక్తులై అవుతుంటారు. రథసప్తమినాడు బంగారముగాని, వెండిగాని, రాగిగాని రథమును చేయించి, కుంకుమాదులు, దీపములతో అలంకరించి అందు ఎర్రని రంగుగల సూర్యుని ప్రతిమనుంచి, పూజించి గురువునకు ఆ రథమును దానమీయవలెనని, ఆ రోజు ఉపవాసముండి సూర్య సంబంధమగు రథోత్సవాది కార్యక్రమములను చూచుచూ కాలక్షేపం చేయాలి. ఇట్లు రథసప్తమీ వ్రతముచే సూర్యభగవానుని అనుగ్రహముచే ఆయురారోగ్యాది సకల సంపదలు వచ్చునని పురాణప్రబోధము. రథసప్తమి వ్రతము మన సంప్రదాయమున నిలచియుండుట భారతీయ తకు చిహ్నము. సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయన ప్రారంభ సూచకము రథసప్తమి అని పేరు వచ్చింది. అందుకే ఈరోజు పవిత్రదినముగా భావించి భారతీయులు సూర్యుని ఆరాధిస్తారు. భా అంటే సూర్యకాంతి, రతి అంటే సూర్యుడు, కావున సూర్యుని ఆరాధించువారు అందరూ భారతీయులు. భారతీ అంటే వేదమాత. వేదమాత నారాధించువారు భారతీయులే.
ఈ శ్లోకాన్ని జపిస్తూ స్వామివారిని పూజించాలి

**సప్తాశ్వ రథమారూఢం ప్రచండం కశ్యపాత్మజమ్**
**శ్వేతపద్మ ధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్**

ఈ రోజే ముత్తయిదువులు తమ నోములకు అంకురార్పణ చేస్తారు. చిత్రగుప్తుని నోము, ఉదయకుంకుమ నోము, పదహారఫలాల నోము, గ్రామకుంకుమ నోము ఈ రోజు మొదలుపెడతారు. రథసప్తమి రోజున ఎటువంటి పనులు తలపెట్టిన విజయం చేకూరుతుంది. ఆ రోజు ఉదయాన్నే పిల్లలు పెద్దలు నువ్వులనూనె రాసుకుని రేగిపళ్ళు, జిల్లేడు ఆకులు నెత్తిన పెట్టుకుని ఓం సూర్య దేవాయ నమః అని స్వామి వారిని మనసులో తలుచుకుని స్నానం ఆచరిస్తే కామ క్రోధాది గుణములు అన్ని తొలగుతాయి. జిల్లేడుకు రవి, ఆర్క ఆనే పేర్లు కూడా ఉన్నాయి. సూర్యని కోసం అర్చనలు చేస్తాం కాబట్టి జిల్లేడు ఆకులకు ప్రాధాన్యత వచ్చింది. తరువాత చిక్కుడు ఆకులను రథము ఆకారములో తయారుచేసి ఆవు పాలతో తయారుచేసిన పొంగలిని స్వామి వారికి నైవేద్యం పెట్టి ఆరగిస్తే ఆరోగ్యానికి మంచిది. చిక్కుడు ఆకులో ఉండే పసరు ఆరోగ్యానికి మంచిది. మొత్తం మీద రథసప్తమి పాటించడం ఎంతో శ్రేయోదాయకమని చెప్తుంటారు. తిరుపతిలో కూడా శ్రీ వేంకటేశ్వరుని రథసప్తమి రోజున మొదట సుర్యప్రభ వాహనం మీద ఊరేగింపు చేస్తారు. చివరన చంద్రప్రభ వాహనంపై ఊరెగిస్తారు. మిగతా వాహనాలు హనుమద్వాహన, గరుడవాహన, పెదసేషవాహన, కల్పవృక్ష వాహన, స్వయంభూపాల వాహనములపై స్వామివారిని ఊరేగిస్తారు. చక్రస్నానం కూడా అదే రోజు చేస్తారు. ఒక్కరోజు బ్రహ్మోత్సవాన్ని ఎంతో కన్నులపండుగగా జరుపుతారు. భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని కనులారా దర్శించుకుని ఆనందపడతారు. సూర్యుడు ఆరోగ్య ప్రదాత, యోగాసనం, ప్రాణాయామం, చక్రధ్యానం కూడుకొని చేసే సంపూర్ణసాధనే సుర్యనమస్కారములు. బ్రహ్మముహుర్తంలో చేస్తే మంచి ఫలితాలని ఇస్తాయి. సూర్య నమస్కారములలో 12 మంత్రాలు ఉన్నాయి. 12 మంత్రాలని జపిస్తూ సుర్యనమస్కారములు చేస్తే ఆరోగ్యానికి మంచిది. సూర్యోదయ సమయంలో సూర్యునికి అభిముఖముగా నిలబడి సుర్యనమస్కారములు చేయాలి. సూర్య నమస్కారముల వలన ఊపిరితిత్తులు, నాడీమండలం, జీర్ణశక్తి మొదలయిన అవయవాలన్నింటికీ రక్తప్రసరణ సక్రమంగా జరిగి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కళ్ళ సమస్యలు ఉన్నవారు సూర్యదేవుని ఆరాధిస్తే సమస్యలు తీరుతాయని భక్తుల నమ్మకం ఆదిత్య హృదయం సుర్యభగావానునికి సంబధించిన స్తోత్రం. రామాయణం యుద్ధకాండలో శ్రీరాముడు అలసట పొందినపుడు అగస్త్యమహర్షి యుద్ధస్థలమునకు వచ్చి ఆదిత్య హృదయం ఆనే మంత్రాన్ని ఉపదేశిస్తారు. ఈ ఉపదేశం అయిన పిమ్మట శ్రీరాముడు రావణాసురుడిని సంహరించాడు. సూర్యభగవానుడు ప్రత్యక్ష దైవం.

# యువగళం విజయవంతానికి ప్రత్యేక పూజలు
## లోకేష్‌కు సంఘీభావంగా బైకు ర్యాలీ

గొలుగొండ జనవరి 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టి యువగళం విజయవంతగా సాగాలని మండల టిడిపి నాయుకులు సంఘీ బావంగా భారీ బైకుర్యాలీ నిర్వహించారు. ఎఎల్ పురం శివాలయంలో నీలకంఠేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు పిలుపులో మండలంలో 27 పంచాయితీల నుండి బైకులపై తరలివచ్చి సంఘీబావ ర్యాలీ పాల్గొన్న యువత, నాయుకులు. పప్పుశెట్టిపాలెం పాత జంక్షన్‌లో వద్ద ఉన్న మెదకోండమ్మ అయయంలో పూజులు చేసి అనతరం బైకుర్యాలీ ప్రారంభించారు. అక్కడ నుండి ఎఎల్‌పురం శివాలయం వరకు జరిపిన ర్యాలీలో టిడిపి యువసైన్యం ఉరకలు ఏత్తిన ఉత్సాంలో జైతెలుదేశం అంటూ విజయశంకారావం పూరించారు. నీలకంఠేశ్వరస్వామి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహంచి అభిషేకాలు చేసారు. అనతరం మాట్లాడుతూ ఏన్ని అవాంతరాలు వచ్చినా యువగళం ముదుకు సాగుతుందని అనుకున్న విదంగా 400 రోజులు విజయ వంతంగా పాదయాత్రను లోకేష్ పూర్తిసేస్తాడని గంటా పందగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏన్ని అండ్డంకులు, అదికార బలం ఉపయెగించినా టిడిపి యువసైన్యం ముందు ఉండి నడిపిస్తుదన్నారు. రాష్ట్ర ప్రజల గండె చప్పుడు తెలుగుదేశం పార్టీ అని బడుగు బలహీన వర్గాల, కార్మిక కర్షక అశాకిరణం తెలుగుదేశం అన్నారు. యువగళంలో తమ బాదలు చెప్పుకోనేందకు ఏందుచూస్తున్న ప్రజలకు అండగా ఈ యాత్ర సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయుకులు చిటికెల సాంభమూర్తి, మాజీ జెడ్పిటీసి చిటికెల తారకవేణుగోపాల్, చోద్యం సర్పంచ్ అదపురెడ్డి గోపాలకృష్ణ, గోర్లి సత్యనారాయణ, మండల టిడిపి ఉపాధ్యాక్షుడు కోల్లు గోవింద, మండల యూత్ అధ్యక్షుడు కర్రి నాయుడు, ఉపాధ్యక్షుడు గెడ్డం ఆనంద్, యువత, నారాయణమూర్తి నాయుడు,మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, మఖ్యనాయుకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.



# ఘనంగా రాజులబాబు పండుగ

గొలుగొండ జనవరి 27, ప్రభాతవార్త



చీడిగుమ్మల అడవి రాజులబాబు పండగా ఘనంగా నిర్వహించారు. గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులతో రోడ్లు జన సంమూహంగా డప్పులమెతతో రాజులబాబుకు మెక్కులు తలపై మెసుకోని దర్సనం కోసం తరలివచ్చారు. గ్రామపెద్దల సహకారంతో జరిగిన పండగ సంబరంలో భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి రాజులబాబులను దర్సించుకున్నారు. దర్సనాలు కోసం క్యూలైన్‌లో బారులుతీరారు చుట్టుప్రక్కల గ్రామాలైన చీడిగుమ్మల,ఏర్రవరం, యరకంపేట, పోలవరం, అడ్డల్లోవ,సుద్దలపాలెం,వెంకటారాంపురంతో పాటు మరిన్ని గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి మెక్కులు తీర్చుకున్నారు. గుడివద్ద భక్తులకు ఏటువంటి అసౌకర్యం కల్గకుండా ఏర్పాట్లు చేయడంతో దర్సనం కోసం వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా రాజులబాబును మెక్కులు సమర్పించారు. గ్రామపెద్దలు ఈఏడాది పండగ ఏర్పాటు చేయించారు. అరిల్లోవ అటవీప్రాతం భక్తులతో కిటకిటలాడింది. గుడివద్ద ఏర్పాటు చేసిన తీర్ధంలో పిల్లలు పెద్దలు సరధాగా గడిపారు. డొలుగొండ ఎస్ఐ నారాయణరావు భారీగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి కట్టుద్టిమైన బందోబస్తు మద్య ఏప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తు రద్దీని నియంత్రించారు. తీర్ధంలో చుట్టాలు, వివిధ గ్రామాలనుంచి వచ్చిన ప్రజలు పంగడ సంబరాన్ని స్వాదించారు.

# ఎస్ ఉద్యోగుల నూతన క్యాలండర్‌ను ప్రారంభించిన ఒమ్మి సన్యాసిరావు
## నిష్ణాతులను ఘనంగా సన్మానించిన సంఘ పెద్దలు



జ్ఞానాపురం, జనవరి 27, ప్రభాతవార్త

విశాఖ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం (ఎస్) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు, ఎస్ అధ్యక్షులు ఉరుకూటి రాజారావు, ప్రధాన కార్యదర్శి డొక్కర శ్రీనివాసరావు, రైల్వే ఉద్యోగి పట్లా సత్యనారాయణ, వైఎస్సార్ నాయకులతో పాటు ఇతర ఉద్యోగులు సంయుక్తంగా క్యాలండర్‌ను ప్రారంభించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు డాక్టర్ కె.వి. రవి తేజా మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ డయాబెటిస్, ఉచిత కంటి చికిత్స వంటి వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే నమ్మి మారు నాయుడు ఆర్మీలో ఉద్యోగం చేస్తూ జీవిత ప్రపంచ స్థాయి బాడీ బిల్డింగ్‌లో ఛాంపియన్‌గా నిలిచిన విజేతను ఘనంగా సన్మానించారు. ఎస్ సంఘం తొలిసారిగా క్యాలండర్‌ను విడుదల చేయడంతో ఉద్యోగులందరూ సంఘ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో పదవి బాధ్యతలు స్వీకరించిన నక్కాన చంద్రశేఖర్, బొట్టా గోవిందలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నాయకులు ఉరుకూటి అప్పారావు, జీవియంసి కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, జోగా నూకరాజు, సారిపల్లి కృష్ణ, ఒమ్మి కృష్ణ, వల్లి రమణ, వల్లి అప్పలరాజు, నూనెల జోజిబాబు, నమ్మి రాజగోపాల్‌తో పాటు అత్యధిక సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సినీనటి స్వర్గీయ జమున మరణం బాధాకరం
## పలువురు కళాభిమానుల నివాళులు



జగదాంబ, జనవరి 27, ప్రభాతవార్త

తెలుగు, హిందీ, తమిళ, మలయాళీ తదితర భాషల్లో నటించి ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్రగా మిగిలిన జమున అకాల మరణం సినీ రంగానికి తీరని లోటని, ఇది ప్రేక్షకులకు బాధాకరమని ఘంటసాల స్వర్ణోత్సవ్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాతిరుమలరావు తన సంతాపాన్ని తెలిపారు. జమున నటించిన మిస్సమ్మ, గుండమ్మ కథ, పూజా ఫలం, చిరంజీవులు, పండంటి కాపురం, మంగమ్మ శపథం వంటి చిత్రాలు ఎన్నో తరాలైనా చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. సంతాపం తెలిపిన వారిలో కళారంగ ప్రముఖులు కొంతాలరాజు, మహమ్మద్‌ఖాన్, సన్‌మూర్తి, ఎస్ఎస్ఎస్ రాజు, బొమ్మిడి సత్యనారాయణ, శ్యాంసుందర్ ఉన్నారు. గతంలో ఘంటసాల జయంతి సందర్భంగా టి.శరత్‌చంద్ర సంగీత సేవా ట్రస్టు గురజాడ కళాక్షేత్రంలో జమునను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వి.ఎస్.మూర్తి సత్కారం చేశారు. రాగమయి సంస్థ అధినేత్రి, గాయని కందర్పరాధ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ,డా.సి.నారాయణరెడ్డి చేతుల మీదుగా జమునను సత్కరించారు.గతంలో నగరంలోని కళాభారతి ఆడిటోరియంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో కథా నాయకి జమునను పుష్పగుచ్ఛంతో ఘంటసాలస్వర్ణోత్సవ్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు సత్కరించారు.

# ఏపిఎస్ఇఎ సర్వేయర్ల సమావేశం
## రాష్ట్రకమిటీ ప్రెసిడెంట్‌గా చిరంజీవి

జగదాంబ, జనవరి 27, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సర్వేయర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపిఎస్ఇఎ) జిల్లా అధ్యక్షులు వంపన కనకబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న రీసర్వేలో వివిధ విధానాలపై సుదీర్ఘంగాచర్చించుకుంటూ జరిగింది. జిల్లాలో 11 గ్రామాల్లో రీసర్వే దిగ్విజయంగాపూర్తి చేసిన గ్రామసర్వేయర్లు ప్రసాదరావుకపుకం గ్రామం, దేవి ఎన్‌జిఆర్ పురం గ్రామం, పద్మావతి చిన్నాపురంగ్రామం, లావణ్య బుద్ధివలస గ్రామం, అప్పలరెడ్డి ఆర్.వై.అగ్రహారం గ్రామం, వినోద్ నిడిగట్టు గ్రామం, లక్ష్మణ్ రాజుద్యపేట గ్రామ సర్వేయర్లకు ఏపిఎస్ఇఎ విశాఖ జిల్లా తరుపున చిరుసత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి ఐటిఎస్ ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శివేణుప్రసాద్, భీమిలి మండల సర్వేయర్ రమేష్, భీమిలి తాలూకా అధ్యక్షుడు మహేశంకర్, భీమిలితాలూకా కార్యదర్శి చైతన్య, విశాఖ తాలూకా అధ్యక్షుడు జగదీష్,కోశాధికారి మస్తాన్, సభ్యులందరూ పాల్గొన్నారు.ఏపిఎస్ఇఎకి నిరంతరం సహకారం అందించిన పెందుర్తి మండల సర్వేయర్ రాఘవేంద్ర, పద్మనాభం మండల సర్వేయర్‌లకు, ఆనందపురం మండల సర్వేయర్ బాలకృష్ణకు,సూర్యభగవాన్‌కు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ జిల్లా నుండే ఏపిఎస్ఇఎ రాష్ట్ర కమిటీ ప్రెసిడెంట్‌గా చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్‌గా రాజేశ్వరరావు ప్రాతినిధ్యం వహించడం జిల్లాకే గర్వకారణం అని వంపన కనకబాబు పేర్కొన్నారు.

# 2024 నాటికి దేశంలో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి

7వపేజీ తరువాయి

శకటం ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌కి చెందిన రైతులు దేశానికి అన్నం పెడుతున్నారని ఇది రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు.

**డబ్బుతో విశ్వసనీయత కొనలేరు:**

డబ్బుతో ఎన్ని వస్తువులైనా కొనొచ్చని గానీ విశ్వసనీయత కొనలేరని విజయసాయిరెడ్డి అన్నారు. ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు మీటింగ్‌లతో, తన పుత్రుడు కొత్త పాదుకులతో బిజిబిజీగా ఉంటే నాయకులు తమకేమీ సంబంధం లేనట్లుగా ఉన్నారని అన్నారు. 2019లో ఎన్నికల మాదిరి ఆ పార్టీ నేతలు ఎంత ఖర్చు చేసినా ప్రజల విశ్వసనీయత పొందలేరని అన్నారు.

# మజ్జి శ్రీనివాస్ కుమార్తె నిశ్చితార్థం

7వపేజీ తరువాయి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అతని కుటుంబ సభ్యులతో సహా పాల్గొని నిశ్చితార్థ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు సంఘీభావం

7వపేజీ తరువాయి

పసుపు కావిల్లు పట్టుకొని అమ్మవారికి సమర్పించారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి పోలమాంబ తల్లిని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరామ్, జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతున్న రెడ్డి బట్టా వెంకరమణ, కాళ్ళ శంకర్, గొలగాని మంగవేని పోలారపు, నోల్లి నూకరత్నం, నెక్కంటి సత్తిబాబు, ఓమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన తూర్పు తీర రక్షక దళ కమాండర్ శివమణి పరమేష్

7వపేజీ తరువాయి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వివరించిన ఏడీజీ శివమణి పరమేష్. ఈ సందర్భంగా సీఎంను కలిసిన కోస్ట్‌గార్డు ఉన్నతాధికారులు డీఐజీ యోగేంధర్ ధాకా, కమాండెంట్ కె మురళి, డిప్యూటీ కమాండెంట్ ఏబి రామమ్ ఉన్నారు.

# ప్రతీ సోమవారం మధ్యాహ్నం దేవదాయ శాఖ ఏసీ కార్యాలయంలో స్పందన

7వ పేజీ తరువాయి

అర్హులైన ఆరోగ్య శ్రీకార్డులు లేని అర్చకులు, సిబ్బంది సమీప గ్రామ వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కె.శిరీష తెలిపారు.

# ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం

7వపేజీ తరువాయి

ప్రసాదుల శ్రీనివాస్, వైసీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, బొడ్డు నరసింహపాత్రుడు పాల్గొన్నారు. దీక్షకు మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామ్యః స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు గాను చేపట్టనున్న గర్జనకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మద్దతు తెలిపి పాత గాజువాక ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు చేస్తున్న పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్లాంట్ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారని అటువంటి ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని అన్నారు.

# సుందరీకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

7వ పేజీ తరువాయి



పలకలను ఏర్పాటు చేయాలన్నారు. రోగులతో పాటు వచ్చే సహాయకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండాలా విశ్రాంతి గదులను తీర్చిదిద్దాలన్నారు. అత్యవసర శస్త్ర చికిత్స గదులలో అవసరమైన చోట ఎసిలను ఏర్పాటు చేసి రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విధులలో ఉన్న డాక్టర్లు అవసరమైన సమయంలో విశ్రాంతి తీసుకొనేందుకు ఆధునీకరించిన డాక్టర్స్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం దంత వైద్యవిభాగాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు ఉచితంగా పంపిణీ చేసే ఔషధ నిల్వ ఉంచే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అదేవిధంగా ఓపి రశీదుల విభాగంను పరిశీలించి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆధునీకరించడంతో పాటు వాహనాల పార్కింగ్ రోడ్డు నూతనంగా వేయాలని అన్నారు. ఓపి వద్ద ఉన్న ఓపి వద్ద ఉన్న గోడకు సుందరంగా పెయింటింగ్ వేయించాలని ప్రవేశ ముఖ ద్వారం సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్ కుమార్ ఆర్ ఎం ఓ వాసుదేవరావు, వివిధ విభాగాల డాక్టర్లు ఎ పి ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ ఆర్‌ఎం ఓ వాసుదేవరావు, వివిధ విభాగాల డాక్టర్లు ఎ పి ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సంగీత ప్రియులను అలరించే సరిగమప ఛాంపియన్

ఆరిలోవ, జనవరి 27, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లోని అత్యంత ప్రతిభావంతులైన గాయకులకు ప్రత్యేక వేదికను అందించాలనే లక్ష్యంతో సరిగమప ది సింగింగ్ సూపర్ స్టార్ సక్సెస్‌తో మరింత ఉత్సాహంగా సరికొత్త సీజన్ సరిగమప ఛాంపియన్ కార్యక్రమం జీతెలుగులో 29వ తేదీ నుండి ప్రతీ ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని మీడియా విభాగం తెలిపింది. ఈ షో అన్ని సీజన్లలో తమ స్వరంతో ప్రేక్షకులను అలరిస్తాయని గాయకుల మధ్య పోటీ కాన్సెప్ట్ ప్రారంభమైందని టాలెంట్ ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటామని తెలిపారు.

# యాదవ ఐక్యత ద్వారానే సామాజిక భద్రత : మాజీ ఎంఎల్ఏ పల్లా శ్రీనివాస్
## జ్ఞానాపురం యాదవ సంఘం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు

జ్ఞానాపురం, జనవరి 27, ప్రభాతవార్త



యాదవులంతా ఐఖ్యంగా ఉంటే రాజకీయ స్వాలంబన సాధ్యమని మాజీ ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావు అన్నారు. జ్ఞానాపురం యాదవులు ఏటా నిర్వహించే వనభోజన కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిదిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో లక్షలాదిమంది యాదవులు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. జ్ఞానాపురంలో ప్రతి ఏటా జనవరి 26వ తేదీ రిపబ్లిక్ రోజున మహిళలు, వృద్ధులు, బాలలతో వనభోజన కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించడం ఎంతో ఆనందించే విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసినావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత దారుణంగా వెనుకబడినట్టు ఆయన తెలిపారు. రిజర్వేషన్ల పరంగా కూడా యాదవులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎంతో అబివృద్ధి చెందిన కులాలతో యాదవ కులం పోటీపడలేక విద్య, రాజకీయం, సామాజికంగా ఇంకా వెనుకబడి వుందన్నారు. జ్ఞానాపురంలో ఏటా యాదవులంతా పద్దతిగా వనభోజనాల్లో పాల్గొని వారి ఐక్యతను చాటడం ద్వారా వారి ముందు చూపుకు నిదర్శనమన్నారు. శివాజీపార్కులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జ్ఞానాపుర యాదవ సంఘం ఆధ్వర్యంలో



ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు శ్రీముసిరి రాజేష్‌బాబు సారధ్యంలో నిర్వహించగా క్యాషియర్ బొట్టా విద్యాసాగర్, కార్యదర్శి బోని జ్యోతి సేవలను అందించారు. జ్ఞానాపురంలో కదుపుకుట్ల లియోజీరావు, నూనెల జోజిబాబు, దుక్క మరియదాసు, పాత్రపల్లి రాజేష్‌లు వారి సేవలను గుర్తించిన సంఘం ఘనంగా సన్మానించింది. అలాగే వివాహం జరిగి 25 వసంతాలు నిండిన పాత్రపల్లి ప్రసన్నకుమార్, నిర్మల, నమ్మి జ్యోతి ప్రసాద్, శ్యామల, దొప్ప ప్రసాద్, ఆశాజ్యోతి, ఉప్పిలి బాలసౌరి, సుధారాణిలకు పల్లా శ్రీనివాస్, ఒమ్మి సన్యాసిరావు, మాజీ అధ్యక్షులు ఉప్పల రాజు, ఎపిఎస్‌డబ్ల్యుఇఆర్‌ఐఇఎస్ ఐతి అనంత ప్రేమ్‌నాథ్ దుశ్శాలువ, పుష్పభిషేకాలతో ఘనంగా సన్మానించారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎంఎల్‌సి వంశీకృష్ణ యాదవ్‌లు అత్యవసరంగా బెంగుళూర్ వెళిన నేపధ్యంలో ఈ వనభోజనాలకు హాజరు కాలేకపోయినప్పటికి జ్ఞానాపురం యాదవులతో వారిఇరువురు శుబాబినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నమ్మి ఉజ్వలకు ప్రత్యేక బహుమతిని అందజేశారు. 10వ, ఇంటర్‌లలో కూడా ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బాలలు, మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అలరించారు. కార్యక్రమంలో నమ్మి రాజగోపాల్, ఐతి ఆశా పావని, పాత్రపల్లి జయప్రకాశ్ నాయుడు, బొట్ట ప్రసన్న కుమార్, చిన్ని రాజశేఖర్, పిల్లల బాలరాజు దాటిబాని మధు తదితర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర విజయవంతానికి ప్రత్యేక పూజలు

కొయ్యూరు, జనవరి 27, ప్రభాతవార్త



టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ యువగళం పేరుతో శుక్రవారం ప్రారంభించిన పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆ పార్టీనేతలు శుక్రవారం మండలంలోని చింతాలమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ పాదయాత్రకు అధికార పార్టీనేతలు ఎటువంటి ఆటంకాలు, అభ్యంతరాలు తలపెట్టకూడదని కోరుకున్నట్టు టిడిపినేతలు మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, రాష్ట్రఎస్టీసెల్ కార్యదర్శి కొర్రురామమూర్తి, సీనియర్ నాయకులు వై.వరహాలబాబు, మండలమహిళా అధ్యక్షరాలు బోనంగి సత్యవతి, పాడేరు నియోజకవర్గ మహిళా కార్యదర్శి ఏలూరిరత్నం, కితలోవవరలక్ష్మి, మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పొటుకూరి సన్యాసిరావు, ఆర్.ఆదిలక్ష్మి, సేవమిత్ర రమణమ్మ, ధర్మవరందేవి, పొటుకూరి ప్రసాద్ తదితరులు తెలియజేసారు.

# పాదయాత్రలో పాదంకలుపుతాం, యువగళం వినిపిస్తాం
## టిఎన్‌టియుసి పాడేరు ప్రధానకార్యదర్శి అనిశెట్టి చిరంజీవి



కొయ్యూరు, జనవరి 27, ప్రభాతవార్త

పాదయాత్రలో పాదంకలిపి, తమ యువగళం వినిపిస్తామని టిఎన్‌టియుసి పాడేరునియోజకవర్గ ప్రధానకార్యదర్శి అనిశెట్టిచిరంజీవి తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని కొయ్యూరు కనకదుర్గఆలయంలో సర్పంచ్ మాకాడబాలరాజు, రాజేంద్ర పాలెంసర్పంచ్ పీటాసింహాచలం, టిడిపినేతలు బి.శివరామరాజు, కాకూరు చంద్రరావు తదితరులతో కలిసి పాదయాత్ర విజయవంతంకోరుతూ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-ఇప్పటికే పాదయాత్రకు వస్తున్న అనూహ్యస్పందనను చూసి అధికారపార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారపార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ పాదయాత్ర ద్వారా తెలుస్తోందన్నారు. నిరుద్యోగయువతంతా పాదయాత్రలో స్వచ్ఛంధంగా పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నట్టు ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. కార్యకర్తలు, అభిమానులు,నేతలు పెద్దఎత్తున తరలివెళ్లి పాదయాత్రను విజయ వంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి మణికుమారిని విమర్శించేస్థాయి ఎక్కడిది?
## టిడిపినేత చల్లంగి లక్ష్మణరావుపై మాజీ ఎఎంసి డైరెక్టర్ ఫైర్

కొయ్యూరు, జనవరి 27, ప్రభాతవార్త



పార్టీకోసం కుటుంబపెద్దనే పోగొట్టుకుని, పార్టీకోసం అహర్నిశలు కష్టపడుతోన్న మాజీమంత్రి మణికుమారిని విమర్శించే నైతికస్థాయి టిడిపినేత చల్లంగిలక్ష్మణరావుకు లేదని టిడిపినేత, మాజీఎఎంసిడైరెక్టర్ కిముదుశ్రీరాములు ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ-స్థానిక ఎన్నికల్లో కనిపించని కొంతమందినేతలు ఇప్పుడు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏవో వ్యక్తిగతప్రయోజనాలు ఆశించి తెరపైకి వస్తూ పార్టీకోసం కష్టపడేవారిపైనే విమర్శలుగుప్పిస్తూ ఉనికి చాటుకోవడంకోసం తాపత్రయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎదుటవారిని విమర్శించేముందు తమవ్యక్తిగత చరిత్రను ఒకసారి గుర్తుచేసుకోవాలని అన్నారు. పార్టీకోసం కష్టపడుతున్న మాజీమంత్రి మణికుమారి, తదితర సీనియర్లను విమర్శించడం ద్వారా మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి మన్ననలు పొందడానికే ఈ ప్రయత్నమని శ్రీరాములు ఎద్దేవాచేసారు. తాను తొలినుండి టిడిపిలోనే ఉంటూ పార్టీకోసం కష్టపడుతున్నానని, కాని తానెప్పుడూ స్థాయిని మరిచి విమర్శలు చేయలేదన్నారు. ఇప్పటికైనా స్థాయినిమర్చి విమర్శలు చేయడం మాని వ్యక్తుల మెప్పుకోసంకాక పార్టీబలోపేతంకోసం అంతా కష్టపడదామని శ్రీరాములు హితవుపలికారు.

# 'యువగళం' పాదయాత్రలో యువనేత 'ఎంవివి'

కొయ్యూరు, జనవరి 27, ప్రభాతవార్త



యువగళం పేరుతో శుక్రవారం ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన నారా లోకేష్ పాదయాత్రలో మండలానికి చెందిన యువనేత జిసిసి మాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ జిల్లాకు చెందిన మాజీమంత్రి కిడారిశ్రావణ్‌కుమార్, టిడిపి రాష్ట్రనేత బొర్రానాగరాజు తదితరులతో కలిసి పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎంవివిప్రసాద్ స్థానిక విలేకరులకు పంపించిన ఒకప్రకటనలో ఇలా పేర్కొన్నారు. ఈ పాదయాత్ర రాష్ట్రంలో వైసిపిపాలనతో విసిగిపోయిఉన్న యువతలో కదలికవస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థికస్థితిగతులు ఆశాజనకంగా మారాలన్నా, అభివృద్ధిసంక్షేమం సమపాళ్లలో అమలుకావాలంటే టిడిపి అధికారంలోనికి రావాల్సిందేనన్నారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా వైసిపికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనడానికి ఈ పాదయాత్రకు వస్తున్న స్పందనే నిదర్శనమన్నారు.

# రాజులబాబు పండుగలో సంతూర్ ముగ్గుల పోటీలు



గొలుగొండ జనవరి 27, ప్రభాతవార్త

అడవిరాజులుబాబు పండగ సందర్భంగా చీడిగుమ్మల గ్రామంలో విప్రో సంతూర్ అధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు పోటీల్లో విజేతలకు శుక్రవారం బహు మతులు అందజేశారు. విజేతలకు జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు,మండల వైసిపి పార్టీ అధ్యక్షడు లెక్కల సత్యనారాయణ, సచివాలయాల కన్వీనర్ ఫణిశాంతారాం, ఎంపిటీసి లెక్కల అప్పలనాయుడు చేతులు మీదిగా బహుమతులు అందించారు. ఈ పోటీలలో మహిళలు పాల్గోని అందమైన రంగవల్లు వేసారు. వీటిలో ఉత్తమ ముగ్గులను గర్తించి విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలల్లో ప్రథమ బహుమతి మిక్సీ, రెండవ బహుమతి కుక్కర్,మూడో బహుమతితోపాటు ప్రోత్సాహక బహుమతులును 10మందకి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షుడు యిసంశెట్టి రామకృష్ణ, ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ,సర్పంచ్ చిన్నబ్బాయి,వైస్ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ,గ్రామ పెద్దలు నిర్వహుకులు పాల్గోన్నారు.

# 29న వివేకానంద సంస్థలో ఉచిత కంటి వైద్యశిబిరం

జగదాంబ, జనవరి 27, ప్రభాతవార్త



జిల్లా అంధత్వ నివారణ సంస్థ శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో శ్రీ వి వే కా నం ద స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 29వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 39వ వార్డు వన్‌టౌన్‌లో గల తమ సంస్థలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు.

ఈ వైద్య శిబిరానికి ఎఎన్‌బీచ్ ఆసుపత్రి ఎం.డి.డాక్టర్ జహీర్ అహ్మద్, పిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ ముస్తఫా అహమద్, రౌండ్ టేబుల్ చైర్మ్ మక్సుద్ అహ్మద్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా క్యాంపు కోఆర్డినేటర్ ఎం.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ప్రత్యేకంగా నిరుపేదలకు డాక్టర్ సలహామేరకు కాటరాక్ట్ శస్త్రచికిత్స-లెన్స్ అమర్చి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని, ఈ శుక్లము ఏర్పడిన వారికి ఆపరేషనుల ఉచితంగా చేస్తారని తెలిపారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ చుట్టుపక్కల పేదవారు 39వ వార్డులోని ప్రజలంతా ఈ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



## – కలెక్టర్ సూర్యకుమారి

**శృంగవరపుకోట, జనవరి 27 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సూర్యకుమారి తెలిపారు. శుక్రవారం మండలంలోని బొడ్డవర సచివాలయంలో కలెక్టర్ సూర్య కుమారి తనిఖీలు నిర్వహించారు. ముందుగా సిబ్బంది హాజరు, తదితర రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు వేగ వంతానికి తగిన చర్యలు తీసుకోవాలని, జగనన్న లేఅవుట్ లతో పాటు సొంతస్థలాల్లో మంజూరు చేసిన ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులతో అధికారులు, ప్రజా ప్రతినిధులుతో మాట్లాడి వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయించి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆమె సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపులు అయ్యేలా వివరాలను ఆన్‌లైన్ చేయాలన్నారు. అలాగే సచివాలయం పరిధిలో ఉన్న ప్రభుత్వ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని సిబ్బందికి ఆమె సూచించారు. ఆర్‌బికే, అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పోషకాహార పంపిణీ, మధ్యాహ్నం భోజనం అమలు, ఆరోగ్య తనిఖీలు, చిన్నారులకు వేక్సినేషన్‌లపై ఆమె ఆరాతీశారు. ఇంకా పలు శాఖలపై సంబంధిత అధికారులుతో కలెక్టర్ సూర్యకుమారి సమీక్ష నిర్వహించారు. ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనువాసరావు, ఎంపీడీవో శ్రీను వాసరావు, అంగన్వాడీ పిఓ ఉమా, గ్రామ సర్పంచ్ దేవాపురపు మీన, ఎంపీటీసీ లక్ష్మీ, వైసీపీ నేతలు బుద్ధరాజు మురళీమోహన్ రాజు, దేవాపురపు దేముడు, కేతవీరన్న, ఈశ్వరరావు, సచివాలయం సిబ్బంది, గ్రామ సెక్రటరీ బంగారు నాయుడు, వీఆర్వో సోమరాజు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలపై పీఓకు వినతి



**సాలూరు, జనవరి 27 ప్రభాతవార్త :** అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలు మౌళిక సౌకర్యాలు కల్పించాలని ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ అంగన్వాడీ అధ్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో సెక్టార్ లీడర్లు, కార్యకర్తలు పి.ఓ.సత్యవతి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం ఉదయం పట్టణ సమగ్ర శిశు అభివృద్ధి కార్యాలయం దగ్గర అంగన్వాడీలు ధర్నా చేపట్టి నిరసన తెలియజేశారు. అనంతరం రాధ సమస్యలపై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న పేద గర్భిణీల బాలింతలకు చిన్న పిల్లలకు అంగన్వాడీల అనేక సేవలు అందిస్తున్నారన్నారు. కనీస వేతనం 26వేల చేయాలని, అలాగే గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలన్నారు. అంతే కాకుండా 2017 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలని కోరారు. అలాగే ర్యాలీలు, సభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ వన్‌ను రద్దు చేయాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.వై.నాయుడు, సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, శ్యామల, సత్య సూర్యకళ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రలో పాల్గొన్న కె.ఎ.నాయుడు



**గజపతినగరం, జనవరి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట కుప్పం నుంచి శుక్రవారం ప్రారంభించిన పాద యాత్రలో మాజీ ఎమ్మెల్యే, గజపతినగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కె.అప్పల నాయుడు పాల్గొన్నారు. నారా లోకేష్‌కు తన సంఘీభావం తెలిపారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# పోటాపోటీగా సాగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలు



**గంట్యాడ, జనవరి 27 ప్రభాతవార్త :** మండలంలోని తాటిపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ రావాడ రామచంద్రరావు ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు హోరాహోరీగా సాగాయి. సుమారు నాలుగు వందల మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. విజేతలకు రావాడ నాయుడు బహుమతులను అందజేశారు. 40 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. తమ తల్లి స్వర్గీయ రావాడ మంగమ్మ జ్ఞాపకార్థం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# కత్తితో బెదిరించిన వ్యక్తి అరెస్టు!



**విజయనగరం క్రైం, జనవరి 27 ప్రభాతవార్త :** కత్తితో బెదిరించి సెల్‌ఫోన్‌ను అపహరించిన వ్యక్తిని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న రాత్రి స్థానిక బాలాజీ కూడలిలో ఓ వ్యక్తి కత్తితో బెదిరించి సెల్‌ఫోన్ దొంగలించడంపై కొత్తపేటకు చెందిన రెడ్డి సన్యాసిరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు విచారణ జరపగా స్థానిక ఎస్.బి.ఐ మెయిన్ వద్ద మంగళవీధికి చెందిన షేక్ హుస్సేన్ అనే వ్యక్తి అదుపులోకి తీసుకున్నారు. నేరం చేసినట్లు అంగీకరించడంతో ఆ వ్యక్తి అరెస్టు చేసి సెల్‌పోన్, రెండు కత్తులు స్వాదీనం చేసుకున్నట్లు సిఐ వెంకట్రావు తెలిపారు. ఎస్ఐ వి.అశోక్‌కుమార్, హెచ్‌సి ఎం.అచ్చిరాజు, కానిస్టేబుల్స్ టి.శ్రీనివాసరావు, పి.శివశంకర్ విచారణ చేసినట్లు సిఐ తెలిపారు.

# పాఠశాలల పనితీరు సక్రమంగా ఉండాలి

## – ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఇఓ



**రామభద్రపురం, జనవరి 27 ప్రభాతవార్త :** మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ పాఠశాలల పనితీరు సక్రమంగా ఉండాలని పిల్లలు అభ్యాసన సామర్థ్యాలు తరగతి వారీగా అందరి పిల్లలకు ఉండాలని ఉపాధ్యాయులు టిఎల్ఎం ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం.వేణుగోపాలరావు, హెచ్ఎం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే యువగళం



**విజయనగరం (ప్రభాత వార్త) :** భవిష్యత్ తరాల కోసమే నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర ప్రారంభించారని టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రారంభించిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని సంఘీభావంగా కోట వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బెలూన్లు ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, నగర పార్టీ అధ్యక్షులు ప్రసాద్ లక్ష్మీ వరప్రసాద్, బంగారుబాబు, నర్సింగరావు, మురళీనాయుడు తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన పోవాలని, నీచమైన రాజకీయాలకు స్వస్థి పలకాలని చేపడుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ప్యాకేజీ తీసుకున్న ఆంధ్రుల ద్రోహి జగన్

## – జనసేన నాయకులు గురాన అయ్యాలు




**విజయనగరం (ప్రభాత వార్త) :** గత ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ దగ్గర ప్యాకేజీ తీసుకుని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆస్తులను తెలంగాణాకు దారాదత్తం చేసిన ఆంధ్రుల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని జనసేన నాయకుడు గురాన అయ్యాలు ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ దత్త పుత్రుడు సీఎం జగన్ అని రాష్ట్ర ప్రజలు మాట్లాడుకుంటున్నారన్నారు. తెలంగాణ మంత్రులు నోటికి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి, పాలన గురించి మాట్లాడుతుంటే వైసీపీ నాయకులు ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. సీఎం జగన్ కేసీఆర్ చేతిలో కీలుబొమ్మ అన్నారు. అత్యున్నత భావాలు కలిగి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం గురించి ఆలోచించే తమ నాయకుడు పవన్ కల్యాణ్ గురించి వైకాపా నాయకులు విమర్శలు చేయడం విచారకరమన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వా సలహాదారో? వైసీపీ పార్టీ సలహాదారో? అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సజ్జల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ఏదో చెప్పగలరా అని నిలదీశారు. జనసేన పొత్తుల గురించి వైసీపీ నాయకులకు అనవసరమన్నారు. పొత్తు ఉంటుందో లేదో తెలియకుండానే ఎందుకు వైకాపా నాయకులు వణికిపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. పొత్తున్నా.. లేకపోయినా.. వైకాపా పార్టీని అధికారం నుంచి దించడం ఖాయమన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి సలహాదారుల కారణంగా రాష్ట్రం ఇలా తగలబడిందని ఎద్దేవా చేశారు. కేంద్రంలో బీజేపీ నాయకుల కాళ్లు ఒత్తుతూ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. గతంలో జగన్మోహన్‌రెడ్డిపై అనేక ఆరోపణలు చేసి, రాజకీయ లబ్ధికోసం ఆ పార్టీలో చేరి పదవులు అనుభవిస్తున్న నేతలు నైతికత గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తండ్రి శవాన్ని అడ్డం పెట్టుకుని సీఎం కావాలని సంతకాలు చేయించుకున్న జగన్మోహన్‌రెడ్డికి, పేద ప్రజల కోసం తన కష్టార్జితాన్ని దారపోస్తున్న తమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు అసలు పోలికే లేదన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలను దొంగలుగా, దోపిడీ దారులుగా అభివర్ణించిన టీఆర్ఎస్ పార్టీకి లబ్ధిచేకూర్చడానికి తెలంగాణాలో షర్మిలాతో పార్టీ పెట్టించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో ఎన్నికల ఫండ్ రూపంలో వేల కోట్లు తీసుకున్న జగన్మోహన్‌రెడ్డి తొత్తులు ప్యాకేజీల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వారాహి వాహనంతో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించడానికి తమ నాయకుడు సిద్ధమైతే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంత్రులు జగన్మోహన్‌రెడ్డి మెప్పు పొందడం కోసం పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ జనసేనాని నిస్వార్థంగా ప్రజా సేవ చేయడానికి అడుగులు వేస్తున్నారని, ఆయనకు వస్తున్న స్పందన చూసి వైసీపీ నాయకులు ఓర్చుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. 175 సీట్లలో పోటీ చేసే దమ్ముందా అంటూ పదే పదే ఎందుకు ప్యాంట్‌లు తడుపుకుంటున్నారని ప్రశ్నించారు. ఒక పవన్ కల్యాణ్‌ను విమర్శించేందుకు వైకాపా ముఖ్య క్యాడర్ మొత్తం రంగంలోకి దిగిందంటే పవన్ ఎంత పవర్‌ఫుల్ నాయకుడో అర్థం చేసుకోవచ్చునన్నారు. పవన్ కల్యాణ్‌పై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే తప్పక తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు.

# అవ్వ తాతలకు నేత్ర శస్త్ర చికిత్సలు



**కురుపాం, జనవరి 27 ప్రభాతవార్త :** అవ్వ తాతలు నేత్ర చికిత్స నిమిత్తం 35 మందిని విజయనగరంలో గల పుష్పగిరి ఆసుపత్రికి శుక్రవారం తరలించినట్లు కంటివైద్య నిపుణులు నగేష్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న డాక్టర్ వై.ఎస్.ఆర్ అవ్వ తాత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో సచివాలయంల పరిధిలో ఉన్న గ్రామాలల్లో గతంలో నిర్వహించిన డాక్టర్ వై.ఎస్.ఆర్.అవ్వతాత కంటి వెలుగు వైద్య శిబిరంలో ఇప్పటివరకు నిర్వహించిన నేత్ర పరీక్షలులో కేటారాక్ట్,టేరిజియం ఉన్న వారిని గుర్తించారు. వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరానికి చెందిన 35 మందిని తరలించి శనివారం శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి నగేష్‌రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా, వసతి, భోజనం, కళ్ల జోళ్లు, మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలకు వెళుతున్న రోగులకు పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు రోజా, మల్లిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**శృంగవరపుకోట, జనవరి 27 ప్రభాతవార్త :** ఎస్.కోటలోని దేవీబొమ్మ జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో వ్యక్తి మృతి చెందాడు. అప్పారావు అనే యాచకుడును దేవిబొమ్మ జంక్షన్‌లో ఆర్టీసీ బస్సు ఢీ కొనటంతో యాచకుడు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో స్థానికులు వెంటనే అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అతని పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించగా మార్గమధ్యంలో యాచకుడు అప్పారావు మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి

## – చైతన్య మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం

## – కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దంపతులు



**కొత్తవలస, జనవరి 27 ప్రభాతవార్త :** కొత్తవలస మండలము, కొత్తవలస గ్రామంలో స్థానికంగా ఉన్న చైతన్య మానసిక వికలాంగుల పాఠశాల ఆశ్రమంలోని ఉంటున్న 100 మంది మానసిక వికలాంగులకు టీడీపీ నాయకులు అన్నదానం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు పాదయాత్ర మొదలవుతున్న సందర్భంగా కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4000 కిలోమటర్ల దూరం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని కోరుకుంటూ శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ అన్నదానం, ఆర్థికసాయం చేశారు. అన్నదాన సహాయం కొత్తవలస తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అందించారు. అనంతరం పాఠశాల ఆశ్రమం నిర్వాహకులు, మానసిక వికలాంగుల పిల్లలు నారా లోకేష్ బాబు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతం అవ్వాలని, అదేవిధంగా తమ ఆశ్రమంలో ఉన్న వారికి అన్నదానం అందించిన కోళ్ళ లలిత కుమారి, కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), విశాఖ టీడీపీ పార్లమెంట్ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొరుపోలు అప్పారావు, కొత్తవలస మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, కొత్తవలస మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, గొంప దుర్గా ప్రసాద్, విశాఖ టీడీపీ పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, గొంప పోతునాయుడు, సిరిమల్ల పైడిరాజు, అన్నింరెడ్డి వెంకట రమణ, చిన్న, స్వామి, టీడీపీ సీనియర్ కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్నే రావాలి ఎమ్మెల్యే



**శృంగవరపుకోట, జనవరి 27 ప్రభాతవార్త :** మళ్లి జగనన్నే రావాలని ప్రజలు కోరు కుంటున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాస రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో అన్ని రంగాల వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి పక్షాలు ఎంతరాద్ధాంతం చేసిన ప్రజలు వైసీపీ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారనితెలిపారు. ఈమేరకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయె లేదోనని ఆయన నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వైసీపీ నాయకులు రెహమాన్, వెంకటరావు, ఏఎంసి డైరెక్టర్ పార్వవతి ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

శనివారం, 28 జనవరి 2023

# విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మకాలు

## – అటకెక్కిన ప్లాస్టిక్ నిషేధం
## – స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ ఏమైంది?
## – హెల్త్‌ఆఫీసర్ పనితీరుపై విమర్శలు





**విజయనగరం కార్పొరేషన్, జనవరి 27 ప్రభాతవార్త :** నగరంలో ప్లాస్టిక్ అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్లాస్టిక్ నిషేధం అమలు కేవలం కాగితాలకే పరిమితమవుతోంది. అమ్మకాలను నియంత్రించాల్సిన నగరపాలక సంస్థ అధికారులు ఇది 'మామూలే' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్లాస్టిక్ నియంత్రణపై ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు అటకెక్కాయి. నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారుల నిర్లక్ష్యం వల్ల నగరంలో అన్నిచోట్ల యధావిధిగా అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. నగరంలో మచ్చుకైనా నిషేధం అమలు ఎక్కడా కనిపించడం లేదు. ఈ నెల 26వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్, ఫ్లెక్సీలను నియంత్రణ అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి చేసిన ప్రకటనలు కేవలం ప్రచారానికే పరిమితమవుతున్నాయి. నగరంలో ప్లాస్టిక్ అమ్మకాలను నియంత్రించేందుకు నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ కూడా నిద్రమత్తులో ఉంది. టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసిన మొదట్లో హడావుడి చేసిన అధికారులు క్రమేపీ మిన్నకుండిపోయారు. అదేవిధంగా వార్డు శానిటరీ సెక్రటరీలు కూడా ప్లాస్టిక్‌నియంత్రణ గురించి కనీసం పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా క్రరీపాయింట్లు, హోటళ్లు, టిఫిన్ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను విరివిగా ఉపయోగిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ ఆయా దుకాణాల యాజమానులు ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. యూజ్‌అండ్‌త్రో ప్లాస్టిక్ కవర్లు వినియోగించే దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ చేసిన ప్రకటనలు గాలిలో కలిసిపోయాయి. ప్లాస్టిక్ వస్తువులను వాడటంవల్ల మానవజీవితంపై పెనుప్రమాదాన్ని చూపుతున్నాయని పర్యావరణవేత్తలు, వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నా ప్లాస్టిక్ వినియోగం తగ్గడం లేదు. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లు, కప్పుల్లో వేడివేడి ఆహార, పానీయాలు తీసుకోవడం క్యాన్సర్ వ్యాధి సోకే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నా, ప్లాస్టిక్ నియంత్రించడంలో నగరపాలక సంస్థ అధికారులు ఏ మాత్రం దృష్టి సారించడం లేదు. కొద్దిరోజుల క్రితం నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం చేసిన దాడుల్లో స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ సామాగ్రి దారి తప్పిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా సచివాలయాల్లో శానిటరీ సెక్రటరీలు స్వాధీనం చేసుకున్న సామాగ్రిపై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నియంత్రించాల్సిన నగరపాలకసంస్థ ప్రజారోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ పట్టించుకోలేదనే విమర్శలు వెల్లివెత్తుతున్నాయి.

# చంద్రబాబును కలిసిన అశోక్ గజపతిరాజు



**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శుక్రవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు కలిశారు. చంద్రబాబు ఆహ్వానం మేరకు ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై సమీక్షించారు.

# సర్పంచ్‌ల వ్యవస్థను రాష్ట్ర గవర్నర్ రద్దు చేస్తారా?

## – లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి




**విజయనగరం (ప్రభాత వార్త) :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ మాట్లాడుతూ 43 నెలల్లోనే రాష్ట్రంలో వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం తెచ్చామని చెప్పడం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, సర్పంచ్‌ల వ్యవస్థను అవమానించడమేనని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. శుక్రవారం విశాఖపట్నం శ్రీనగర్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్ రాష్ట్రంలోని స్థానిక ప్రభుత్వాలకు నిధులు, విధులు, నియామకాలు చేయకుండా సర్పంచులను ఉత్సవ విగ్రహాల్లా చేస్తూ పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంటే దానిపై మాట్లాడకుండా సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం సాధించామని చెప్పడం విచిత్రంగా ఉందని అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కోరుకున్న గ్రామ స్వరాజ్యమంటే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మునిసిపాలిటీ, కార్పొరేషన్‌లకు పూర్తి స్థాయిలో అధికారాలు ఉండటమేనని ఆలోచన రాజకీయాల్లో సీనియర్, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కి తెలియకపోవడంమేమిటని, రాష్ట్ర గవర్నర్ ప్రసంగాన్ని లోక్ సత్తా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ వార్డు సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ గొప్పదని భావిస్తే సర్పంచ్‌ల వ్యవస్థని రాష్ట్రంలో రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలోని సర్పంచ్‌లు ఆందోళనలు చేస్తున్నారని, గవర్నర్‌ని కలసి తమ గోడు వినిపించారని, రాష్ట్రంలోని జిల్లా పరిషత్ చైర్మన్‌లు పనిలేక కాలక్షేపం చేస్తున్నారని ఎద్దేవాచేశారు. ఈ సమావేశంలో లోక్ సత్తా ఉద్యమ సంస్థ నేత నాయుడు, వేణుగోపాల్, దండా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా పాఠశాలల నిర్వహణ



**నెల్లిమర్ల (ప్రభాత వార్త) :** ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల అభ్యసన సక్రమంగా అమలు చేయాలని డిఇఓ బి.లింగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని డిఇఓ అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభా పాటవాలను నిరంతరం పరిశీలించి, వెనుక బడ్డ వారిని ముందుకు తీసుకువచ్చే బాధ్యత హెచ్ఎం, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల మార్క్‌షీట్లను అకడమిక్ ప్రకారం సిద్ధంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థుల స్థాయి పరిశీలించి ఆయా పరీక్షల్లో మార్కులు వేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు చేస్తామని, అందులో తేడాలు కనిపిస్తే చర్యలు తప్పవని డిఇఓ హెచ్చరించారు. ఈ సమావేశంలో సారిపల్లి హైస్కూల్ హెచ్ఎం డి.రాము, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పైడితల్లమ్మ ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం



**గజపతినగరం, జనవరి 27 ప్రభాతవార్త :** ప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లమ్మ ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజైన శుక్రవారం పలు పూజా కార్యక్రమాలు వేదపండితులతో శాస్త్రోక్తంగా చేపట్టారు. ఉదయం 10 గంటలకు విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి, పుణ్యాహవచనం, రక్షాబంధన, దీక్షధారణ, పంచగవ్యప్రాసవ, మండపారాధాన, కలశ ఊరేగింపు, జలా దివాస, క్షీరాది వాస వంటి పూజలతో గజపతినగరంలో ఆద్యాత్మిక శోభ సంతరించుకుంది. సాయంత్రం నాలుగు గంటలకు హవనం కార్యక్రమంతో తొలి రోజు కార్యక్రమాలు ముగిశాయి. 28వ ఆలయ శిఖర ప్రతిష్ట జరుగుతుందని, మద్యాహ్నం అన్న సమారాధన చేపడుతామని నిర్వాహకులు, శ్రీరామదూత యువజన సంఘం అధ్యక్షులు కందుల చిన్నయ్యస్వామి తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్స య్య, ఆలయ పునర్నిర్మాణ కర్త కందుల చిన్నయ్యస్వామి, వైస్ ఎంపిపి కర్రిదేవి, వైకాపా నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, పల్లి సంజీవరావు, కరణం ఆదినారాయణ, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం



**గరివిడి, జనవరి 27 ప్రభాతవార్త :** గరివిడికి చెందిన వ్యవసాయ విస్తరణాధికారి గౌరి ఉత్తమ ఎఇఒగా అవార్డు పొందడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు. గరివిడి బి.పి కాలనీలో నివాస ముంటున్న గౌరి గరివిడి, చీపురుపల్లి మండలాల్లో విస్తరణాధికారిగా రైతులకు విశేష సేవలందించి రైతు అభిమానాన్ని పొందారు. ఈమె నిరంతరం రైతులతో మమేకమవుతూ వారికి వ్యవసాయపరమైన అంశాలు తెలపడం, వారి సందేహాలు నివృత్తి చేయడంలో ముందుండేవారు. వ్యవసాయపరమైన మెళకువలు రైతులకు అందించి వారి అభిమానాన్ని చూరగొన్న గౌరి కలెక్టర సూర్యకుమారి చేతుల మీదుగా అవార్డు పొందడం పట్ల జంట మండలాల అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం గౌరి లభించడం అభినందనీయం.

## ఉత్తమ ఎస్ఐగా సి.హెచ్.గంగరాజుకు అవార్డు



**గజపతినగరం, జనవరి 27 ప్రభాతవార్త :** గజపతినగరం పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.గంగరాజు ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గురువారం విజయ నగరం పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో జరిగిన 74వ గణతంత్ర దినో త్సవ వేడుకల్లో ఎస్.ఐ గంగ రాజు ఈ అవార్డును అందుకున్నారు. విధి నిర్వ హణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకి అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఎస్.ఐ గంగరాజును సి.ఐ ఎల్.అప్పలనాయుడు, జడ్పీటీసీ గార తవుడు, ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, పోలీస్ సిబ్బంది అభినందించారు.

## దేవాడ మైనింగ్ తవ్వకాలకు అనుమతివ్వొద్దు : తుమ్మగుంట

**గరివిడి, జనవరి 27 ప్రభాతవార్త :** మండలంలోని దువ్వాం, కోడూరు, గరివిడి రెవెన్యూ పరిధిలో గల దేవాడ మైనింగ్ తవ్వకాలకు అనుమతి నిరాకరించాలని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు తుమ్మగుంట సూరినాయుడు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రతులను స్థానిక విలేకర్లకు అందించారు. 200 ఎకరాల మైనింగ్ బ్లాక్‌లో ముడిఖనిజ తవ్వాకాలకి అనుమతికి సంబంధించి గత ఏడాది నవంబర్‌లో జరిగిన ప్రజాభిప్రాయసేకరణలో తీవ్రవ్యతిరేకత వ్యక్తమైన సంగతి విదితమేనని ఆయన తన ఫిర్యాదులో స్పష్టం చేశారు. మైనింగ్ తవ్వకాలు వలన ఈ ప్రాంతంలో పర్యావరణానికి ముప్పు ఉందని ఆయన అన్నారు. పశువులుకి పంటలకు ముప్పు, ప్రజాజీవనానికి తీవ్రనష్టం కలిగించే మైనింగ్ తవ్వకాలుకి ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దని కలెక్టర్ ఆయన విన్నవించారు. ప్రజలు ఆరోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇక్కడ బడా వ్యాపారులు, కొందరు నాయకులు స్వప్రయోజనాలు కోసం మైనింగ్ తవ్వకాలకు లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల ప్రాణాలు పోయే ఈ మైనింగ్‌కి అనుమతిస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని తుమ్మగుంట హెచ్చరించారు. కాగా కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదు కాపీలను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్, మైనింగ్ ఉన్నతాధికారులకు, కాలుష్య నియంత్రణ మండలి, ఆర్డీఓ, ఇతర సంబందిత అధికారులకు పంపించారు.

## పాఠశాలను సందర్శించిన నాగేంద్ర ప్రసాద్



**సంతకవిటి, జనవరి 27 ప్రభాతవార్త :** మండలంలో శ్రీహరి నాయుడుపేట గ్రామంలో గల ఎంపీపీ పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యు నాగేంద్ర ప్రసాద్ పాఠశాలను సందర్శించడం జరిగింది. పిల్లలకు హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, వేలకు భోజనం చేయాలని, ప్రతి విద్యార్థి కూడా గురువారం నాడు ఐరన్ మాత్రలు వేసుకోవాలని చెప్పడం జరిగింది. మనకి రక్తం లేకపోతే లేనిపోని రోగాలు వస్తాయని చెప్పడం జరిగింది. వారానికొకసారి గోళ్ల కత్తిరించుకోవాలని చెప్పారు. భోజనం తినేముందు చేతులు ఏ విధంగా కడుక్కోవాలో చెప్పడం జరిగింది. చేతులు కడుక్కోకపోతే మన గోళ్లలో ఉన్న మట్టి కడుపులోకి వెళ్ళిపోతుందని చెప్పారు. కడుపులో పొట్టపురుగులు తయారవుతాయని చెప్పారు. ఆరోగ్య సూత్రాలు గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ యు.నాగేంద్రప్రసాద్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ సత్యనారాయణ ఎఎన్ఎం మంగమ్మ,సిహెచ్ఓ శిరీష్ ఆశవర్కర్ స్కూల్ హెచ్ఎం పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రాజారావుకు అవార్డు



**రేగిడి, జనవరి 27 ప్రభాతవార్త :** మండలం ఉంగరాడ మెట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై రాజారావుకు అవార్డు లభించింది. విధులు నిర్వహణలో తనదైన శైలీలో ప్రతిభ కనబర్చినందుకు గణతంత్ర దినోత్స వం రోజున జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, జిల్లా ఎస్పి దీపికల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఎఎస్సై రాజారావు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. అవార్డు గ్రహీత ఎఎస్ఐ రాజారావుకు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు. తమ సేవలను గుర్తించి అవార్డు అందజేసిన ఉన్నతాధికారులకు ఎఎస్సై రాజారావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి పనుల పరిశీలన



**సీతానగరం (ప్రభాత వార్త) :** మండలంలోని అప్పయ్యపేటలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపిడిఒ బి.కృష్ణ మహేశ్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులకు వచ్చిన వారి పేర్లు మాస్టర్ రోల్లో పరిశీలించి ఉపాధి పని చేస్తున్న వారికి ప్రభుత్వ నిబంధన ప్రకారం పనిచేస్తే గిట్టుబాటు అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రెండు పూటలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ జి.నాగలక్ష్మి, ఇఒపిఆర్‌డి కెకె వర్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

**ఇంటి పన్ను వసూళ్ల వేగవంతం చేయాలి :** ఇంటి పన్ను వసూళ్ల వేగవంతం చేయాలని ఎంపిడిఒ బి.కృష్ణమహేశ్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లు నూరు శాతం చేయాలన్నారు. జగనన్న సంకల్పం, జగనన్న కాలనీల్లో పారిశుధ్యం పనులు చేపట్టాలన్నారు. గృహాల లబ్ధిదారులతో మాట్లాడే ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. అన్ని రికార్డులు ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు పూర్తి చేయాలన్నారు.

## ఉత్తరాంధ్ర ద్రోహులు ధర్మాన, బొత్స..

### - జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు



**విజయనగరం, శుక్రవారం, జనవరి 27 (ప్రభాత వార్త) :** విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణపై జనసేన నాయకులు ఆదాడ మోహనరావు విరుచుకు పడ్డారు. గణతంత్ర దినోత్సవంనాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రం విభజన ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని, దానికి కొందరు అప్పటి నాయకులు కొందరు రాష్ట్రానికి ద్రోహం చేశారన్న మాటలకు, హుటాహుటిన బొత్స సత్యనారాయణ మీడియా సమా వేశం ఏర్పాటు చేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలను చేశారు. ఈ వాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఉదయం ఆదాడ మోహనరావు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ... ఉత్తరాంధ్రను అభివృద్ధి కోసం కాకుండా మీ స్వాలాభాల కోసం, మీ రాజకీయ ఎదుగుదల కోసం, ఆస్తులను పెంచుకొని, దాచుకోవడం కోసం మీరు పాటు పడ్డారే తప్పా... ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మీరేమి చేయలేదని, కనీసం ఒక్క పరిశ్రమ గానీ, యువతకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో పూర్తిగా విఫలమయ్యారని, ఉత్తరాంధ్ర ద్రోహులు మంత్రులు ధర్మాన ప్రసాద్, బొత్స సత్యనారాయణపై విరుచుకుపడ్డారు. కనీసం రాజ్యాంగంపై అవగాహన లేని, రాజకీయ సన్నాసులు మీరేనని ఏద్దేవా చేశారు. గుమ్మడికాయ దింగ అంటే బుజాలు తడుముకున్న నాయకుడు బొత్స సత్యనారాయణ, నీతికి, నిజాయితీ మారుపేరైన పవన్ కళ్యాణ్‌ను అనే అర్హత మీకు లేదని, మీ తాటాకు చప్పుళ్లకు జనసేన బెదిరేది లేదని, ఇకపైన అవాక్కులు చవాకులు వాగితే జనసేన చూస్తూ ఊరుకోదని.. హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రేగిడి లక్ష్మణరావు, త్యాడ రామకృష్ణారావు(బాలు) పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలనే లక్ష్యం



**మెంటాడ (ప్రభాత వార్త) :** అవినీతి రహిత పాలనే ప్రభుత్వ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి పి.రాజన్న దొర తెలిపారు. మండలంలోని బడేవలస గ్రామంలో శుక్రవారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఇంటింటికీ రాజన్నదొర వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని అడిడి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. తమకు ఇళ్లు మంజూరు కాలేదని కొంతమంది ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇళ్ల మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి సారిక ఈశ్వరరావు, లెంక రత్నాకర్ నాయుడు, సర్పంచ్ మీసాల పార్వతి, ఎంపిటిసి సువాని విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ తాడ్డి రామనాయుడు, సర్పంచులు మహంతి రామనాయుడు, కాపారపు నాయుడు బాబు, ఎంపిడిఒ పాండ్రంకి త్రివిక్రమరావు, తహశీల్దార్ ఆదిబాబు, పంచాయతీ అధికారి వి.వి.రవికుమార్, ఎఒ గోకులకృష్ణ, హౌసింగ్ ఎఇ దేవిడ్ ప్రసన్న కుమార్, ఎపిఎం దేవుడుబాబు, బాయి అప్పారావు, సిరిశెట్టి నారాయణరావు, తాడ్డి గురునాయుడు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది




**భోగాపురం (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, సైకో పోవాలి సైకిల్ రావాలని, ఎన్ని ఆంక్షలు విధించిన లోకేష్ బాబు పాదయాత్ర ముందుకు సాగాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగారు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు రవిశేఖర్ అన్నారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు మద్దతుగా పోలిపల్లి గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బంగార్రాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పోలిపల్లి, బంగార్రాజుపేట, కొండరాజుపేట మీదుగా దాకమర్రిలోని తాజుద్దీన్ బాబా ఆశ్రమానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు బంగార్రాజు తెలిపారు. 400 రోజులు, 4000 కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతంగా సాగాలని, టిడిపి అధికారంలోకి రావాలని కోరారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ బాబా ఊరేగింపు రథం, కోలాటం, సామి గారిడీలు, సాలూరు పొడుగు బొమ్మలు, తీన్మార్ డప్పులు, దాండియా నృత్యం, తప్పెటగుళ్లు, సంస్కృతి కార్యక్రమాలతో పాదయాత్ర సాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, టిడిపి నాయకులు కర్రోతు రాజు, నీలాపు అప్పలరామిరెడ్డి, తోగులరెడ్డి, దాసరి అప్పలస్వామి, ఆటో బంగారురాజు, జయరాం టిడిపి ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సఖి ద్వారా బాలికలకు అవగాహన



**నెల్లిమర్ల (ప్రభాత వార్త) :** బాలికలకు సఖి గ్రూపుల ద్వారా ఆరోగ్యం, పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఎ.సిరి సూచించారు. శుక్రవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్‌జెడి జి.చిన్మయి దేవి, సిడిపిఒ బి.శాంతకుమారితో ఆమె కలిసి కొండవెలగాడ హైస్కూల్, నగర పంచాయతీ పరిధిలోని థామస్‌పేట ప్రాథమిక పాఠశాలను సందర్శిం చారు. అనంతరం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో 9 నుంచి 21 ఏళ్ల బాలికలను గుర్తించి సఖి గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్యం, మైనర్ వివాహాలు, రక్షణ, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిడిపిఒ ఎం.సత్యవతి, కె.రాధిక, కొండవెలగాడ హైస్కూల్ హెచ్ఎం పి.విక్టోరియా రాణి, మహిళా పోలీస్ డి.ఆరుద్ర, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు సంఘీభావం



**గుమ్మలక్ష్మీపురం (ప్రభాత వార్త) :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో కుప్పం నుంచి చేపడుతున్న పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు కురుపాం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి తోయక జగదీశ్వరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. యువత భవిష్యత్తు కోసం 400 రోజులు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని, అందుకోసం యువత, నిరుద్యోగులు, మహిళలు పెద్ద సంఖ్యలో మద్దతు తెలపాలని కోరారు.

## భ్రష్టుపట్టిన వాటర్‌వర్క్స్ నిర్వహణ

### - ఎక్కడికక్కడే లీకులు - తడిసి ముద్దవుతున్న రోడ్లు



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 27 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలక సంస్థ ఇంజనీరు విభాగం వాటర్‌వర్క్స్ నిర్వ హణ పూర్తిస్థాయిలో భ్రష్టుపట్టింది. నగరంలో అనేక ప్రాంతాల్లో ప్రధానపైపు లైన్లతో పాటు, కొళాయిలకు మంచినీరు వెళ్ళే పైపులైన్లు కూడా లీకులు అవుతు న్నాయి. వీటిని అరికట్టడంలో వాటర్‌వర్క్స్ ఇంజనీరింగ్ అధికారులు విఫలమవుతున్నారు. పైపులైన్ల లీకుల వల్ల మంచినీరు వృధాగా పోయి రోడ్లు తడసి ముద్దవుతున్నా, ఇంజనీరింగ్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారి కె.శ్రీనివాస రావు, వాటర్‌వర్క్స్ డీఈ ఎస్.అప్పారావు, ఏఈ రామా నాయుడుతో పాటు ఫిట్టర్లు, వార్డు ఎమినిటీ సెక్రటరీలు తమకేమీ పట్లనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పైపులైన్ల లీకులపై ఎన్నిసార్లు ఫిర్యాదులు అందుతున్నా, లీకులను అరికట్టకుండా కాలయాపన చేయడం వల్ల రంగుమారిన మంచినీరు సరఫరా కావడమే కాకుండా కలుషితమయ్యే ప్రమాదం ఉంది. నగరంలో మంచినీటి సరఫరా నిర్వహణపై గతంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాలకవర్గ సభ్యులు గగ్గోలు పెట్టినా అధికారుల పనితీరులో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదు. వాటర్‌వర్క్స్ నిర్వహణ కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్న నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు మంచినీటి సరఫరాపై దృష్టి సారించకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భూ పట్టాల పంపిణీకి ప్రతిపాదనలు పంపాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** పేదలు సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూములకు సంబంధించి, పట్టాల పంపిణీకి తాహశీల్దార్లు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు కోరారు. భూ పంపిణీకి వచ్చిన ప్రతిపాదనలపై తన ఛాంబర్‌లో మండలాల వారీగా ఆయన శుక్రవారం సమీక్షించారు. ప్రతీ తాహశీల్దార్ తమ మండలానికి ఇచ్చిన లక్ష్యం మేరకు, వెంటనే ప్రతిపాదనలు సిద్దం చేసి అందజేయాలని ఆదేశించారు. లోకాయుక్త కేసులకు సంబంధించి, వివిధ శాఖల వారీగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో, కేసుల గురించి వివరింగా చర్చించారు. లోకాయుక్త కేసులకు సంబంధించి, సమగ్ర వివరాలతో వారం రోజుల్లో నివేదికలను పంపించాలని ఆదేశించారు. ఇలాంటి విషయాల్లో జాప్యం చేస్తే, తరువాత ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై

## బొత్స చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని ఉత్తరాంధ్ర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్ డిమార్‌చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడిన వ్యాఖ్యల్లో తప్పులు వెతుకుతూ గుమ్మడి కాయల దొంగ ఎవరా అంటే నేనే అనుకుని ముందుకొచ్చే బొత్స సత్యనారాయణ పవన్ కళ్యాణ్ ఎక్కడ ఎవరి కోసం మాట్లాడిన అది మమ్మల్ని అన్నట్టు బుజాలు తడుముకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని విడగొట్టే హక్కు మీకు ఎక్కడ ఉందని, నిజంగా రాష్ట్ర మీద ప్రేమ ఉంటే ఉత్తరాంధ్రని అభివృద్ధి చేయాలన్నారు. రాయలసీమని అభివృద్ధి చేయాలని ఆందోళన వ్యక్తం చేస్తే ఆయన మాత్రం మమ్మల్ని సన్నాసులు అన్నారని, రాలిపోయిన పసుపు రాసుకుంటున్నారన్నారని విమర్శించారు. ఇప్పటికైనా వ్యాఖ్యలను వెనుకకు తీసుకుని, విజయనగరం అభివృద్ధి కోసం మీ రాజకీయ అనుభవాన్ని ఉపయోగించాలన్నారు.

## క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు : మేయర్




**విజయనగరం (ప్రభాత వార్త) :** క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మేయర్ వి.విజయలక్ష్మి అన్నారు. కంచెర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో రాష్ట్రస్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ విజయనగరం కస్పా స్కూల్లో చదివి క్రీడాకారుడుగా రాణించి అమెరికాలో స్థిరపడి క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చి రాష్ట్ర పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విజయనగరం లో క్రీడలు ప్రోత్సా హానికి, నగరాభివృద్ధికి కంచెర్ల ఫౌండేషన్ సహరించాలని కోరారు. కంచెర్ల ఫౌండేషన్ సభ్యులు కె.కుమార్ మాట్లాడుతూ చదువుకున్న ఊరికి, నాకు క్రీడా పాఠాలు నేర్పిన ఊరిలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేశామన్నారు. క్రీడాకారులు జీవితంలో స్థిరపడే విధంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు మద్దతు



**పార్వతీపురం (ప్రభాత వార్త) :** ఈ నెల 30, 31 తేదీల్లో జరుగు బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియ జేసింది. ఈ మేరకు జిల్లా కేంద్రంలో గల పలు బ్యాంకుల్లో సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మథరావు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులకు 2022 నవంబర్ నుంచి రావాల్సిన వేతన సవరణ, ఐదు రోజుల బ్యాంకింగ్, ఖాళీల భర్తీ పెన్షన్ అప్డేషన్, సిపిఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కారం కోసం రెండు రోజుల పాటు బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం విధానాల వల్ల ఉద్యోగుల జీవనం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతుందన్నారు. బ్యాంకుల్లో ఖాళీలను భర్తీ చేయకుండా ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఫిక్స్‌డ్ టెర్మ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని ప్రవేశపెట్టి భద్రత లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించేందుకు మోడీ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని, కావున ఇందుకు వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగులు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రజలను విభజించి పాలించే మోడీ ప్రభుత్వ విధానాల పట్ల బ్యాంకు ఉద్యోగులు అప్రమత్తంగా మెలగాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే తప్ప మరొకటి కాదని, వీరి పోరాటానికి సంపూర్ణం మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి జి.వెంకటరమణ, ఉపాధ్యక్షులు వి.ఇందిర తదితరులు పాల్గొన్నారు.





# వెండి'తెర' సత్యభామ

టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ నటి జమున (86) మృతితో తెలుగు చిత్రపరిశ్రమకు మరో అరుదైన కథానాయిక శాశ్వతంగా దూరమై అనంత లోకాలకు చేరింది. తెలుగు, తమిళం సహా ఇతర దక్షిణాది భారత భాషల్లో 200కు పైగా చిత్రాల్లో సమున నటించారు..అంతేకాదు, హిందీ సినిమాల్లోనూ నటించారు. 'మిలన్' (1967)లో ఉత్తమ సహాయ నటిగా ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు గెలుచుకున్నారు.. ఇది మూగ మనసులు (1964) కి హిందీ రీమేక్.. జమున వ్యక్తి గతం గురించి పరిశీలిస్తే ఆమె కర్ణాటకలోని హంపిలో జన్మించారు.. ఆమె అసలు పేరు జానాబాయి.. ఆమెతల్లిదండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యా దేవి.. జమున తల్లిదండ్రులు కులాంతర వివాహం చేసుకున్నారు.. ఇది ఆ కాలంలో చాలా అరుదైన సంఘటన.. తండ్రి శ్రీనివాసరావు వ్యాపారవేత్త.కాగా జమున బాల్యం గుంటూరుజిల్లా దుగ్గిరాలలో గడిచింది.. అసలు పేరు జనాబాయి. జన్మనక్షత్రం రీత్యా నది పేరు ఉండాలని జోతిష్యులు చెప్పటంతో ఆమె పేరు ను జమునగా మార్చారు. అంతేకానీ సినిమా కోసం ప్రత్యేకంగా ఆమె పేరు మార్చుకోలేదు.. సీనియర్ నటుడు దివంగత జగయ్యది కూడ దుగ్గిరాల కావటంతో జమున కుటుంబానికి జగ్గయ్యతో కొంత పరిచయం ఏర్పడింది. సహజంగా బెరుకు అనేది లేని జమున పాఠశాల విద్యనుంచే నాటకాలపై ఆకర్షితురాలయ్యారు.



ఆంధ్రప్రదేశ్‌లోని, గుంటూరు జిల్లా, 'ఆంధ్రాప్యారిస్' తెనాలికి సమీపంలోని మండూరు గ్రామంలో 'ఖిల్జీ రాజ్యపతనం' అనే నాటిక ప్రదర్శన కోసం నటుడు జగ్గయ్య ప్రత్యేకంగా జమునను ఎంపికచేసి తీసుకెళ్లారు. ఇదే నాటికలో మరో ప్రముఖ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు కూడ నటించారు.. ఆపై నాటక ప్రదర్శనల్లో జమున ప్రతిభ నలుమూలలా పాకటంతో సినిమా అవకాశాలు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి..

**స్వగతం:** 1936 ఆగస్టు 30న జమున జన్మించారు. పాఠశాలలోనే రంగస్థల నటిగా కెరీర్ ప్రారంభి ఆ తర్వాత జమున తల్లి ప్రోత్సాహంతో గాత్ర సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. అప్పట్లో డాక్టర్ గరికిపాటి రాజారావు తను నటించిన 'మా భూమి' అనే స్టేజీ షో చూసి 1952లో ఆయన తీసిన 'పుట్టిల్లు' సినిమా లో నటించే అవకాశం కల్పించారు.. జమున భర్త జూలూరి రమణారావు శ్రీ వెంక టేశ్వర విశ్వ విద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జమునతో ఆయన వివాహం 1965 లో జరిగింది.. కాగా జమున భర్త 2014లో గుండెపోటుతో మృతి చెందారు.వీరికి కుమారుడు వంశీ కృష్ణ, కుమార్తె స్రవంతి ఉన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వీరుం టున్నారు.

**తొలి అడుగు:** బివి రామానందం తీసిన 'పుట్టిల్లు' ఆమె తొలి చిత్రమైంది.. ఆ తర్వాత అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, నందమూరి తారక రామారావు వంటి నటుల సరసన నాయికగా నటించి ప్రేక్షకు లను మెప్పించారు.

**సినీ'తెర' సత్యభామ:** దాదాపు 200 చిత్రాల్లో తిరుగులేని కథానాయికగా నిలిచిన జమున టాలీవుడ్ లెజండరీ హీరోల సరసన నటించారు. అక్కినేని, ఎన్టీఆర్, జగ్గయ్య, శోభన్‌బాబు తదితర నటుల సరసన హీరోయిన్‌గా తెరపై మెప్పించారు. ఎన్ని పాత్రల్లో నటించినా ఆమెకు బాగా పేరొచ్చింది సత్యభామ పాత్రే... ఆ పాత్రలో ఇప్పటికీ ఆమె తప్ప మరొకరిని ఊహించలేం అన్నట్టు గా నటించారు. 'వినాయకచవితి' చిత్రంలో తొలిసారిగా సత్యభామ గా ఆమె కన్పించారు. ఆ తర్వాత 'శ్రీకృష్ణ తులా భారం' చిత్రంలో కూడ అదే పాత్రలో కన్పించారు. ఈసినిమాలో సత్యభామ ఆహార్యం గురించి ఆమె ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారట.. దర్శకుడు కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలోని పాత్రే ఆమె పేరు తెచ్చి పెట్టింది. కళపై ఉన్న ఆసక్తితో నాటకాల్లో 'బుర్రకథ బ్రహ్మ' నాజర్ వద్ద శిక్షణ తీసుకోవటం తన నట జీవితానికి పట్టం కట్టిందన్నారు. ఆమె చేసిన 'మిస్సమ్మ', 'ఇల్లరికం', 'లేత మన సులు', 'గుం డమ్మ కథ' చిత్రంగా విజయవంతమై రజ తోత్సవాలు జరుపుకున్నాయి. 'మహానటి' సావిత్రిని 'అక్కా..'. అని పిలిచే జమున అప్పట్లో మహా నటి సావిత్రికి జమున సమకాలికురాలు అయి నప్పటికీ సావిత్రిని అక్కయ్యా.. అని పిలిచేవారు.. అయితే జమున అంద చందాలకు ఆ రోజుల్లో వీరాభిమా నులు, యువ తరం లేనే లేరు.. అమె అందాల రూపాన్నే ఊహించుకునే అభిమానులు ఎందరో.. పలు క్లాసిక్ చిత్రాల మేటి హీరోయిన్‌గా ఆ స్ఫురద్రూపాన్ని మర్చి పోవటం అంత తేలిక య్యేది కాదు.

**ఓసారి దుగ్గిరాలలో..** మహానటి సావిత్రి సైతం నాటక ప్రదర్శనలు ఇచ్చేవారు.. ఓసారి అనుకోకుండా దుగ్గిరాలలో సావిత్రి ప్రదర్శన ఇచ్చే తరుణంలో జమున ఇంటిలోనే వారు దిగారు. అలా చిత్ర సీమకు ముందే సావిత్రిని 'అక్కా' అని పిలుస్తూ సాగా రామె.. సావిత్రి స్ఫూర్తితో జమున నాటకాల్లో నటిం చటం మొదలు పెట్టారు. ఆ తరుణంలోనే ప్రముఖ నటుడు జగ్గయ్య వీరిద్దరికీ నాటకాల్లో అవకా శాలు కల్పిస్తూ వాటికి ఆయనే దర్శ కత్వం వహించేవారు.



## సావిత్రిని మించిన అందగత్తెగా మంచి ఫాలోయింగ్

అప్పట్లో సావిత్రిని మించిన అందగత్తెగా జమునకు మంచి ఫాలోయింగ్ ఉండేదంటే అతిశయోక్తి కాదు. జమున తెలుగు సినిమా నటి గా ఖ్యాతి ఘడించారు. తెలుగు మాతృభాష కాకపోయినప్పటికీ తెలుగు నేలపై పెరిగి, తెలుగు చలన చిత్రసీమలో అరుదైన కథానాయికగా గుర్తింపు పొందారు.



## సత్యభామగా ఎనలేని క్రేజ్

ఎన్ని పాత్రల్లో నటించినా బాగా పేరొచ్చింది సత్యభామ పాత్రే.. ఆ పాత్రలో ఇప్పటికీ ఆమె తప్ప మరొకరిని ఊహించలేం అన్నట్టుగా నటించారు. 'వినాయకచవితి' చిత్రంలో తొలిసారిగా సత్య భామగా ఆమె కన్పించారు. ఆ తర్వాత 'శ్రీకృష్ణతులాభారం' చిత్రంలో కూడ అదే పాత్రలో కన్పించారు. ఈసినిమాలో సత్యభామ ఆహార్యం గురించి ఆమె ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారట..

**తొలిచిత్రం 'పుట్టిల్లు':** జమున తొలిచిత్రం 'పుట్టిల్లు' ఆ తర్వాత 'దొంగరా ముడు', 'మిస్సమ్మ', 'చిరంజీవులు', 'ముద్దుబిడ్డ', 'భాగ్యరేఖ', 'భూకైలాస్', 'ఇల్లరికం', 'గులేబకావళి కథ', 'గుం డమ్మ కథ', 'బొబ్బిలి యుద్ధం', 'మంచి మనిషి', 'మూగమనసులు', 'రాముడు–భీముడు', 'మంగ మ్మ శప థం', 'దొరికితే దొం గలు', 'తోడు–నీడ', 'పూల రంగడు', 'రాము', 'మట్టిలో మాణిక్యం', 'పడంటి కాపురం', 'తాసి ల్దార్ గారి అమ్మాయి', 'సంసారం', 'మనుషులంతా ఒక్కటే', 'ఉండమ్మా బొట్టుపెడతా' .. ఇవన్నీ జమున కెరీర్‌లో చరిత్రలో నిలిచిపోయే క్లాసిక్ మూవీస్..

**ఎన్టీఆర్, ఎఎన్నార్‌లకు సరిజోడు:** అగ్ర హీరోలు ఎన్టీఆర్, ఎఎన్నా ర్‌ల సరసన సరిజోడు హీరోయిన్ జమున తన నటనా విశ్వరూ పాన్ని చాటుకున్నారు. 'ఉండమ్మా బొట్టుపెడతా' చిత్రంలో కృష్ణ సరసన నటించారు. ఆసినిమాతో కృష్ణకు ఫ్యామిలీ ఆడియెన్స్ లోనూ అప్పట్లో మంచి గుర్తింపు దక్కింది.. అంతేకాకుండా స్టార్‌డమ్ కోసం దాదాపు 12 ఏళ్లుగా పరితపిస్తున్న శోభన్‌బాబుకు జమునతో నటించిన 'తాసిల్దార్ గారి అమ్మాయి' ఆయ నకు పెద్ద బ్రేక్ ఇచ్చింది.. అంతేకా కుండా హరనాథ్‌తో జమున నటిం చిన చిత్రాలే ఆయనికి హీరోగా మంచి పేరుతెచ్చిపెట్టాయి.. కృష్ణం రాజును 'రెబల్‌స్టార్'గా నిలిపిన 'కటకటాల రుద్రయ్య'లో జమున కృష్ణంరాజుకు జోడీగా, అలాగే తల్లిపాత్రలో విలక్షణ పాత్రల్లో నటించారు. ఇలా అనేక మంది స్టార్‌హీరోలకు విజయనాయికగా ఆమె అలరించారు.

**అందుకున్న పురస్కారాలు:**
1968లో ఉత్తమ సహాయ నటిగా 'మిలన్' చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ పుర స్కారం. 1964లో ఉత్తమ సహా య నటిగా 'మూగ మనసులు' చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు, 2008 లో ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, 2021 సెప్టెంబర్ 17న సాక్షి మీడియా 2019, 2020 ఎక్స్‌లెన్స్ అవార్డుల కార్యక్రమంలో 'జీవిత సాఫల్య పురస్కారం' అందుకున్నారు.

**రాజకీయరంగ ప్రవేశం:**
సినిమా తారలుగా రాణించి రాజకీయాల్లో ప్రవేశించిన కథానాయికల్లో జమున ముందువరుసగా ఉంటారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ అంటే ఆమెకు ఎనలేని అభిమానం, గౌరవం నన్ను రాజకీయాల్లోకి లాక్కొచ్చాయని అమె అనేవారు.అంటూ ఆమె తన రాజకీయ జీవితం గురించి చెప్పేవారు.. 1980ల్లో కాంగ్రెస్ పార్టీ చేరిన జమున రాజమండ్రి నియోజక వర్గం నుంచి 1989లో లోక్‌సభకు పోటీ చేసి ఎన్నికల్లో విజయం సాధించారు.. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు. 1990లో బిజెపీ తరపున పార్టీ ప్రచారం చేశారు.

**ఆమె చేసిన కొన్ని చిత్రాలు**
పుట్టిల్లు, నిరుపేదలు, బంగారు పాప, వదినగారి గాజుఉల, దొంగరాముడు, సంతోషం, చింతామణి, చిరంజీవులు, తెనాలి కామకృష్ణ, భాగ్యరేఖ, దొంగల్లో దొర, వినాయక చవితి, సతీ అనసూ య, భూకైలాస్, పెళ్లినాటి ప్రమా ణాలు, శ్రీకృష్ణ మాయ, పెళ్లినాటి ప్రమా ణాలు, శ్రీకృష్ణమాయ, అప్పు చేసి పప్పు కూడు, ఇల్లరికం, వచ్చిన కోడలు నచ్చింది, సిపాయి కూతురు, కృష్ణప్రేమ, మోహినీ రుక్మాంగద, ఖడ్గవీరుడు, ఈడూ జోడూ, వీర సేనాపతి, రాముడు–భీముడు,



దొరికితే దొంగలు, పల్నాటి యుద్ధం, శ్రీకాకుళ ఆంధ్ర మహా విష్ణుకథ, పెళ్లిరోజు, అత్తా ఓ కోడలే, ఏకవీర, మేనకోడలువంటి చిత్రాలతోపాటు 2021లో అన్న పూర్ణమ్మగారి మనవడు చిత్రాల్లో నటించారు.



తన కంటే చిన్న వారితో సైతం హీరో యిన్‌గా నటించి అలరించారామె. సత్య భామగా తెరపై ఆమె అభినయం తీరు, అనితర సాధ్యం.. అమె ఎందరో నవ తరం హీరోలకు జీవితాన్నిచ్చారు కూడ.. తనకంటే చిన్న వయసు హీరోల సరసన నటించిన వారికి జీవితాన్నిచ్చిన అరుదైన నటి.

**200 చిత్రాల హీరోయిన్‌గా జమున చరిత్రలో నిలిచారు. భౌతికంగా దూరమైనా.. ఇప్పటికీ, ఎప్పటికీ తెలుగు లోగిళ్లలో జమున వెలుగులు ప్రసరిస్తూనే ఉంటాయి..**


................ ✦ కె.సురేష్‌బాబు


















## 'రావణాసుర' ఫస్ట్ గ్లింప్స్

ధమాకా, వాల్తేరు వీరయ్య చిత్రాల్లో రెండు విభిన్నమైన పాత్రల్లో అలరించిన మాస్ మహా రాజ రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శ కత్వం వహిస్తున్న తన తాజా చిత్రం 'రావణా సుర'లో యాక్షన్ ప్యాక్డ్



పాత్రలో కన్పించ నున్నారు. ఈ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ రవితేజ ఆర్‌టి టీమ్‌వర్క్స్, అభిషేక్ నామా అభిషేక్ పిక్చర్స్ నిర్మాణంలో గ్రాండ్‌గా రూపొందుతోంది.. రవితేజకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మేకర్స్ ఈచిత్రంలో రవితేజ పాత్రను పరిచ యం చేస్తూ గ్లింప్స్‌ను విడుదల చేశారు. రవితేజ డ్యూయల్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో కన్పించారు. లాయర్‌గా పవర్ ఫుల్‌గా కన్పిస్తూనే మరో గెటప్‌లో స్టైలిష్‌గా ఆకట్టుకున్నారు. రెండు గెటప్‌ల్లో సిగార్ తాగుతూ కన్పించారు. ఓ అజ్ఞాత వ్యక్త అమ్మాయిలను చంపటం కూడ వీడియోలో కన్పిస్తుంది. టీజర్ అవుట్ స్టాండింగ్‌గా ఉంది. రవితేజపాత్ర చాలా ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది. సుధీర్‌వర్మ ఈచిత్రంలో రవితేజను లాయర్ పాత్రలో ముందు పెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో అనూఇమ్మా న్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా,దీక్షా నగార్కర్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఏప్రిల్ 7న వేసవిలో రావణాసుర థియేటర్లలో విడుదల కానుంది.

## 'హంట్' డిఫరెంట్ మూవీ:

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనందప్రసాద్ నిర్మించిన చిత్రం హంట్.. సీనియర్ హీరో శ్రీకాంత్, భరత్‌నివాస్ ప్రధానపాత్రల్లో నటించారు.. మహేష్ దర్శకత్వం



వహించారు. గురువారం థియేటర్లలో విడుదలై హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. సుధీర్‌బాబు మాట్లాడుతూ, సినిమాకు మంచి స్పందన వస్తోందన్నారు. అందరినీ ధన్యవాదాలు అని అన్నారు. దర్శకుడు మహేష్, నటుడు భరత్, సినిమాటోగ్రాఫర్ అరుల్ విన్సెంట్ తదితరులు మాట్లాడారు.

## రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా



యువ హీరో రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి ప్రసాద్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం శశివదనే.. గోదావరి నేపథ్యంలో సినిమా తెరకెక్కుతుంది.. గౌరి నాయుడు సమర్పణ లో ఎస్‌వీఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి ఎజి ఫిల్మ్ కంపెనీ పతాకాలపై సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో అహితేజ బెల్లంకొండ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. త్వరలోనే ఈసినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది.. శుక్రవారం నిర్మాత అహితేజ బెల్లంకొండ టైటిల్ ప్రోమోను విడుదల చేశారు.

## 'మైఖేల్' ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తుంది:

హీరో సందీప్‌కిషన్ గతంలో ఎన్నడూ లేనివిధంగా యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కన్పించనున్న ప్రతిష్టాత్మక చిత్రం మైఖేల్... సందీప్ కిషన్ తొలి పాన్‌ఇండియా చిత్రమిది.. రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుపతి, వరలక్ష్మీశరత్‌కుమార్, దివ్యాంక కౌశిక్, వరుణ్ సందేశ్,



గౌతమ్‌మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. కరణ్ సి ప్రొడక్షన్స్, ఎల్‌ఎల్‌పి , మోస్ట్ హ్యాపె నింగ్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహనరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి నారా యణదాస్ నారంగ్ సమర్పకులు.. ఫిబ్రవరి 3న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో దర్శకుడు రంజిత్ జయకోడి మీడియాతో మాట్లాడారు. మాది చెన్నై, దర్శకుడిగా మూడు సినిమాలు చేశాను. నా తొలి చిత్రం విజయ్ సేతుపతిగారితో చేశాను. తర్వాత హరీష్ కళ్యాణ్‌తో మరో సినిమా చేశాను.. మూడో సినిమా కూడ విడుదలకు సిద్ధమవుతోంది.. మైఖేల్ నాకు నాలుగో సినిమా..మైఖేల్ మూవీ ఒక జోనర్ అని చెప్పలేం.. ఇందులో 70,80 90 అలా మూడు కాలాలు ఉంటాయి.. ఎక్కువ భాగం 90లో ఉంటుంది. కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. గ్యాంగ్‌స్టర్ డ్రామా ఉన్న బ్యూటిఫుల్ రొమాంటిక్ లవ్‌స్టోరీ ఇది.. మా నిర్మాతల ప్రోత్సాహాన్ని అభినందించాలి.. సినిమాను క్వాలిటీగా తీయంటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు... సినిమా అయిదు భాషల్లో విడుదల చేస్తున్నాం..

## ధోని ఎంటర్‌టైన్‌మెంట్స్ 'ఎల్‌జిఎం' ప్రారంభం



మహేంద్ర సింగ్ ధోనీ సాక్షి ప్రొడక్షన్ హౌస్, ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న ఎల్‌జీఎం షూటింగ్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.. సాక్షితో పాటు పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమానికి హాజరయ్యారు.. నూతన దర్శకుడు రమేష్ తమిళమణి దర్శకత్వం వహిస్తున్నారు. సాక్షి కాన్సెప్ట్‌తో స్వయంగా రూపొందిస్తున్నారు. నటులు హరీష్ కళ్యాణ్, నదియా, ఇవానా ప్రధానపాత్రలు పోషిస్తున్నారు.

# రాష్ట్ర ప్రజల విముక్తి కోసమే లోకేష్ పాదయాత్ర



పలాస, జనవరి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని, రాష్ట్ర ప్రజలు విముక్తి కోసమే నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించారని మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీ అన్నారు. పలాస టీడీపీ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా శుక్రవారం పలాస టీడీపీ కార్యాలయం నుంచి పాదయాత్ర చేపట్టారు. అనంతరం గౌతు లచ్చన్న, నందమూరి తారక రామారావు, మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. పలాస జూనియర్ కళాశాల, పలాస ఇందిరా చౌక్, పలాస ఆర్టీసీ కాంప్లెక్స్, శ్రీనివాస్ లాడ్జి జంక్షన్, కాశీబుగ్గ బస్టాండ్, మూడు రోడ్ల జంక్షన్ వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం గౌతు శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యులు బ్రతకడం కష్టంగా మారిందని, ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలు చెప్పేందుకే నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించారని చెప్పారు. ప్రజల పక్షాన టీడీపీ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. 400 రోజుల పాటు రోజుకు10 కిలోమీటర్ల చొప్పున 4వేలు కిలోమీటర్లు పాదయాత్ర ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడు రోజులు పాదయాత్ర చేసి మరలా ఆపి మళ్లీ చేయడం వంటి పరిస్థితి నారా లోకేష్‌కు లేదన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠలరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవి, శంకర్‌గుప్తా, తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు, కుత్తుం లక్ష్మణకుమార్, బి.నాగరాజు, ఎస్.నవీన్, ఎల్.రుద్రయ్య, బావన దుర్యోధన, సూరాడ మోహనరావు, రట్టి లింగరాజు, కె.రమణ, శిమాషణ్, బూరెల కృష్ణంరాజు, బూరెల విజయకుమార్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పాదయాత్రలో స్వల్ప ఉద్రిక్తత:** యువగళం నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీడీపీ నాయకులు పలాస టీడీపీ కార్యాలయం నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వరకు వచ్చేసరికి పాదయాత్రలో భాగంగా డీజేకు అనుమతి లేదని కాశీబుగ్గ పోలీసులు పాదయాత్రను అడ్డుకున్నారు. దీంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పోలీసులు వాగ్వివాదానికి దిగగా చివరకు తోపులాటకు దారి తీసింది. వాగ్వివాదానికి పలాస టీడీపీ కార్యాలయం నుంచి పద్మనాభపురం వరకు పాదయాత్ర చేయాల్సి ఉన్నప్పటికి పోలీసులు అనుమతించకపోవడంతో కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వరకు పాదయాత్ర చేసి వెనుదిరిగారు.

# పరామర్శ



పాతపట్నం, జనవరి 27 ప్రభాతవార్త

పాతపట్నం మండల వైఎస్సార్ సీపీ నాయకులు గురాడి అప్పన్న కాలికి గాయమై శస్త్రచికిత్స జరిగినందున, పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి కొదురు గ్రామంలోని అతని నివాస గృహంలో అప్పన్నను కలిసి పరామర్శించి ఆరోగ్యస్థితి గూర్చి అడిగి తెలుసుకున్నారు.

# కృషి, పట్టుదల ఉన్నతస్థితికి నిదర్శనం



మందస, జనవరి 27 ప్రభాతవార్త

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి నిదర్శనం వంక సురేష్ అని పలువురు కొనియాడారు. వివరాల్లోకి వెళితే మందస మండలం, గెద్దలూరు అనే మత్స్యకార గ్రామ తల్లిదండ్రులు (వంక మోహనరావు, జానకమ్మ) బ్రతుకు తెరువు కోసం భిలాయ్ వలస వెళ్లిపోవడంతో తన చిన్న విద్యాభ్యాసం అంతా అమ్మమ్మ, చిన్నాన్న దగ్గరే జరిగింది. టీచర్ ట్రైనింగ్ చేసి గవర్నమెంట్ టీచర్ ఉద్యోగం ఎస్జీటిలో కొన్ని సంవత్సరాలు చేసినా ఆత్మ సంతృప్తి ఇవ్వకపోవడంతో ఉన్న టీచర్ జాబ్‌ను రాజీనామా చేసి కృషి, పట్టుదలతో దెబిల్ కాగ్ విభాగంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఉద్యోగం 2021-22 సంవత్సరంగాను ఉత్తమ సేవలను అందించడంలోను మెరిటోరియస్ అవార్డ్ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ ఐందు అగర్వాల్ ఐఏఎస్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. ఈ క్వాడర్ ఈ అవార్డు అందుకోవడం ఇది రెండోసారి. ఈ సందర్భంగా వంక సురేష్‌కు గ్రామస్తులు, పూజ మందిర మిత్రులు, ఆత్మీయులు ఆనందాన్ని వ్యక్తపరచారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మెరిసిన మెహెర్ నృత్య కళాకారులు

నరసన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వందే భారతం నృత్యోత్సవంలో పాల్గొని ప్రథమస్థానంలో నిలిచి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని నృత్య ప్రదర్శన చేశారు మెహెర్ నృత్య కళానికేతన్ బృందం. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం నగరానికి చెందిన మెహెర్ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు డి.మెహెర్ ప్రభాకర్ వారి శిష్య బృందం కుమారి సంధ్య, శ్రీప్రతీక, అనురాధ, చాందిని, టీనా, లక్ష్మీప్రసన్నలతో కలిసి ఆంధ్రప్రదేశ్ తరపున రిపబ్లిక్ డే పరేడ్‌లో అద్భుతమైన బృంద నాట్య ప్రదర్శన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వందేభారతం నృత్యోత్సవంలో మూడు విభాగాల్లో జరిగిన పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారని మెహెర్ ప్రభాకర్ తెలిపారు.

# సాంప్రదాయ నుండి ఆధునిక ప్రదర్శన

ఎల్.ఎన్.పేట, జనవరి 27 ప్రభాతవార్త

ప్రత్యేకంగా రూపొందించిన డిజైన్లతో వైజాగ్‌లోని ఆభరణాల బొత్తాలికుల వివేచనను దృష్టిలో ఉంచుకుని పీఎంజె జ్యువెల్స్ నోవాటెల్ హోటల్‌లో ఈ నెల 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు వివాహ ఆభరణాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో ప్యూరిస్ట్ డిజైన్ వెడ్డింగ్ ఆభరణాలు, వజ్రాలు, బంగారం సాంప్రదాయ నుండి ఆధునిక ప్రత్యేక వివాహ ఆభరణాలు ప్రదర్శిస్తున్నామని తెలిపారు.

# సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ



మెళియాపుట్టి, జనవరి 27 ప్రభాతవార్త


మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ రాణి ఈశ్వరమ్మ అధ్యక్షతన శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు శాఖలపై చర్చ గోష్టి జరిగింది. తహశీల్దార్ సరోజిని మాట్లాడుతున్న సమయంలో మర్రిపాడు-సి ఎంపీటీసీ ప్రతినిధి నక్క బాబూరావు మాట్లాడుతూ మండలంలో ఇష్టారీతిలో వెంచర్లు వేస్తున్నారని, అసలు అనుమతులు ఉన్నాయా లేవా అనే దానిపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. దాని వలన ప్రభుత్వానికి రావల్సిన రెవెన్యూ రావడం లేదని అన్నారు. అదే విధంగా దీనబంధుపురం జగనన్న కాలనీ పక్కన ఓ ప్రైవేటు వ్యక్తి రోడ్డు నిర్మాణం చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ అధికారులు సమావేశాలు నిర్వహించేటప్పుడు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని అన్నారు. గొప్పిలికి చెందిన వైసీపీ మండల కన్వీనర్ పల్లి యోగి మాట్లాడుతూ సుమారు 15 మందికి ఉచిత బియ్యం 9 నెలలుగా రావడం లేదని సివిల్ సప్లయ్ డిటి భీమారావు పట్టించుకోవడం లేదని అన్నారు. అదేవిధంగా చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు మాట్లాడుతూ పలువురికి తదితర వస్తువులు డీలర్ ఇవ్వడం లేదని, డీలర్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. పద్ద సర్పంచ్ రామచంద్ర మజ్జి మాట్లాడుతూ పది మంది హరిజన గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. సుందరాడ సర్పంచ్ భాస్కరరావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని కూర్మన్నపేట గ్రామంలో ఓ ప్రైవేటు వ్యక్తి తన జీడి ఫ్యాక్టరీకి ప్రభుత్వ భూమిని వాడుకుంటున్నారని అన్నారు. దీనబంధుపురం సర్పంచ్ ప్రతినిధి వెంకటేష్ మాట్లాడుతూ గేదెల పోలురావు నిర్మాణం చేపట్టిన అంగన్వాడీ భవనానికి సంబంధించిన నిధులు వెనక్కి వెళ్లిపోవడంతో బిల్లులు రాలేదని వాపోయారు. అదే విధంగా పలు గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు శిథిలావస్థలో ఉన్నట్లు సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా దానిపై పరిశీలన చేస్తామని సీడీపీఓ కామాక్షి అన్నారు. అనంతరం ఎంపీపీ రాణి ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా అధికారులు పని చేయాలని, వారం రోజుల్లో మండలంలోని రహదారులు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి ఏఈ ఎస్.ఎల్.నాయుడును సూచించారు. అదే విధంగా రానున్న వేసవిలో మండలంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య ఏర్పడకుండా అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా అధికారులు ఎటువంటి కార్యక్రమాలు చేయడం సమంజసం కాదని అన్నారు. సమయం లేకపోవడం వల్ల కొన్ని శాఖలకు సంబంధించి చర్చ జరగలేదు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మతో పాటు పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, ట్రైకార్ డైరెక్టర్ సవర ఈశ్వరమ్మ, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ అలికాన మాధవరావు, ఎంపీడీఓ చంద్రకుమార్, తహశీల్దార్ సరోజిని, ఏ.ఈ. దానకర్ణుడు, మండల పరిషత్ అధికారి తిరుపతి పట్నాయక్, ఈఓపీఆర్డీ తారకేశ్వర్, గృహనిర్మాణశాఖ ఏఇ శ్రీనివాసరావు, ఎపిఒ రవి, ఏపీఎం లలిత తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉమాశ్రీ కుటుంబ సభ్యులకు పరామర్శ

మెళియాపుట్టి, జనవరి 27 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం బాణాపురం పంచాయతీ సవర బాణాపురం గ్రామానికి చెందిన సవర మోహనరావు కుమార్తె ఉమాశ్రీ ఇటీవల అగ్నిప్రమాదానికి గురైంది. విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ చిన్నారి వైద్య ఖర్చులు కోసం తనవంతుగా కొంత ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సరతి సర్పంచ్ పడాల షన్ముఖరావు, పైల భాస్కరరావు, నాగులపల్లి నాగేశ్వరరావు తదితర సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

# లోకేష్‌బాబు పాదయాత్రలో పాల్గొన్న గొండు శంకర్



శ్రీకాకుళం, జనవరి 27 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. కుప్పలంలో శుక్రవారం ప్రారంభమైన పాదయాత్రలో జిల్లా సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు, టీడీపీ నియోజకవర్గ యువనాయకులు గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెనుసంచలనం లోకేష్‌బాబు పాదయాత్రలో జనబలం గర్జించిందన్నారు. ప్రజలు పడుతున్న కష్టాలను చెప్పేందుకు పాదయాత్రలో లోకేష్‌బాబుకు జననీరాజనం పట్టారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలు వినేందుకు వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రారంభమైన పాదయాత్రలో అశేష జనవాహిని పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. వైసీపీ పాలనలో అంధకారంలోకి వెళ్లిపోయిన రాష్ట్రాన్ని మరలా వెలుగులోకి తెచ్చేందుకు లోకేష్‌బాబు ముందుకు కదులుతున్నారని వివరించారు. రాష్ట్ర చరిత్రలోనే ఈ పాదయాత్ర ఓ మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. లోకేష్‌బాబు పాదయాత్రతో వైసీపీ నాయకుల వెన్నులో వణుకుపుడుతుందన్నారు. లోకేష్‌బాబు పాదయాత్రతో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. యువగళం పాదయాత్రకు మద్దతుగా ఈనెల 25న శ్రీకాకుళంలో ఏడు రోడ్ల కూడలి నుంచి అరసవిల్లి జంక్షన్ వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహించామన్నారు. అనంతరం అరసవిల్లి ఆదిత్యుని ఆలయంలో యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు.

# ఘనంగా ఎలక్ట్రిషియన్ డే



ఆమదాలవలస, జనవరి 27 ప్రభాతవార్త

ఆమదాలవలస ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్ట్రీషియన్ డే జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం జనవరి 27న ఎలక్ట్రిషియన్ డే పండగలా జరుపుకోవాలని కరోనా ప్రభావం వల్ల ఎలక్ట్రిషియన్‌లకు ఆర్థికంగా చాలా దెబ్బ తగిలింది కావున లేబర్ ఆఫీసు ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ఎలక్ట్రిషియన్ కార్మికులకు ప్రభుత్వం తరపున వచ్చే పథకాలు అందించవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాసరావు తెలిపారు. సంఘం సభ్యులు ఎ.చంద్రశేఖర్, కె.హరి, డివిజి రమణ, వి.రవి, తేజ పాల్గొన్నారు.

# వంద రోజుల పని దినాలపై ప్రత్యేక దృష్టి సారించండి

ఆమదాలవలస, జనవరి 27 ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో వందరోజుల పని దినాలపై సిబ్బంది ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవీ చిట్టిరాజు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం శ్రీకాకుళం మండల పరిధిలోని మోపసుబందరు గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సిబ్బంది గరిష్ట వేతనం పొందేందుకుగాను సమయపాలన పాటిస్తూ రెండు పూటలా పనులు చేయాలని కోరారు. చేస్తున్న పనిని మీ సొంత పనులుగా భావించాలని, నాణ్యతతో పనులు చేపట్టాలని అన్నారు. కూలీలకు గరిష్ట వేతనం పొందేందుకు అవసరమైన సాంకేతిక సలహాలను సిబ్బంది ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. సగటు వేతనం రూ.250 రావడమే ధ్యేయంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో పీడీ వెంట ఎపిఓ సీతారాం, జెఈ పి.బాల, ముకుందబాబు, టి.ఎ.రవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్ ప్రారంభం

సరుబుజ్జిలి, జనవరి 27 ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) నేడు తమ నూతన ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్‌ను ప్రారంభించింది. 2005లో ఇన్నోవాను పరిచయం చేసిన నాటి నుంచి ఈ వాహనం భారతీయ మార్కెట్‌లో ఇంటిపేరుగా మారిపోయిందని టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ చెప్పారు. దీని యొక్క సౌకర్యం, భద్రత, విశ్వసనీయత, విలాసం శక్తిపరంగా ఇది ప్రశంసలను పొందిందన్నారు. ఈ నూతన ఇన్నోవా క్రిస్టా ఇప్పుడు వృద్ధి చేయబడిన ఫ్రంట్ ఫాసియాతో వస్తుందని, దీనిని రగ్డ్ ధృడమైన ప్రదర్శనను దృష్టిలో ఉంచుకుని తీర్చిదిద్దారన్నారు. తద్వారా భారతీయ కుటుంబాలు, వ్యాపారవేత్తలు, కార్పొరేట్స్ మరియు ఫ్లీట్ యజమానుల అవసరాలను తీర్చనుందన్నారు. ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్‌కి అసాధారణ స్పందన లభించిందని చెప్పారు.

# శరవేగంగా ముగింపు దశకు చేరిన కల్వర్టు మట్టిపనులు

కొత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త



బత్తిలి-అలికాం ప్రధానరహదారి మార్గంలోని కొత్తూరు మండలం పారాపురం గ్రామశివారున సందెమ్మతల్లి గుడి వద్దనున్న కల్వర్టును గత కొన్నేళ్ల క్రితం ప్రధాన రహదారి రోడ్డు మార్గం వెడల్పు చేయడంలో భాగంగా కల్వర్టును కూల్చివేసిన సంగతి అందరికీ తెల్సిందే. ఎన్నో ఏళ్లుగా ప్రయాణీకులు పడుతున్న అవస్థలను పరిగణనలోకి తీసుకున్న ఆర్అండ్‌బి అధికారులు గుత్తేదారు ఇన్నాళ్లకు కూల్చివేసిన కల్వర్టు గుంతలో జెసిబి సాయంతో శరవేగంగా మట్టిని నింపి పనులు ముగింపు దశకు చేరుకోవడంతో ప్రయాణీకుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఇదిలా ఉండగా మరో రెండు నెలల వరకు కల్వర్టు మీదుగా వాహనాలు నడపరాదని సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు చెబుతున్నారు. శరవేగంగా పనులు ముగించడం పట్ల ప్రజలు అధికారుల తీరుకు అభినందనలు తెలియజేయడం విశేషం.

# కొత్తూరులో యధేచ్ఛగా బాలల బిక్షాటనలు... చోద్యం చూస్తున్న అధికారులు

కొత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త



మండలం ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులో యధేచ్ఛగా బాలలు బిక్షాటనలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు ప్రయాణీకుల నుంచి బాహాటంగానే వినపడుతున్నాయి. ప్రధానంగా నాలుగు రోడ్ల కూడలిలో ఆర్టీసీ సముదాయ ప్రాంగణంలో రోజువారీ జరిగే నిరంతర ప్రక్రియగానే జరుగుతున్నా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారులు, బాలల సంరక్షణ అధికారులు మాత్రం చోద్యం చూస్తుండడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలల చట్టాలు, హక్కులు పట్ల అవగాహన కల్పించాల్సిన చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సిబ్బంది ఎక్కడ? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. బాలల సంబంధిత కార్యక్రమాలపై ప్రజల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన చైల్డ్‌లైన్ సిబ్బంది జాడే లేకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తూరులో యధేచ్ఛగా బాల బిక్షాటనలు జరుగుతున్నా పట్టించుకోకపోవడానికి గల ప్రధాన కారణం అవగాహన కల్పించాల్సిన అధికారుల అలసత్వమే బాలల నిండు జీవితం బలైపోవడానికి ప్రధాన కారణమని పలువురు గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధానంగా బాలల తల్లిదండ్రులకు బాలల చట్టాల పట్ల సరైన అవగాహన లేకపోవడమే ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఇప్పటికైనా బాలల సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అన్ని స్థాయిలో అవగాహనలు కల్పించి బిక్షాటన చేస్తున్న బాలల జీవితాలలో వెలుగులు నింపాలని ప్రజలు ప్రయాణీకులు ప్రజాసంఘాలతో పాటు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాధికారులకు కోరుతున్నాయి.

# రైతులను మోసం చేస్తున్న దగాకోరు ప్రభుత్వం



రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ రైతులను మోసం చేసిన విషయంలో దగా కోరు పార్టీ అని టీడీపీ నాయకులు చెప్పారు. తెలుగుదేశం పార్టీ కంచిలి మండల నాయకుల ఆధ్వర్యంలో రైతులతో కలిసి మఠం కంచిలి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై సరైన స్పష్టత లేనందున కల్లాల్లోనే రైతుల ధాన్యం ఉండిపోయాయని దీని వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు అంతా కాదని అన్నారు. ప్రభుత్వం విధించిన టార్గెట్ దగ్గర పడడంతో రైతు గుండెల్లో గుబులు పడుతుందని అన్నారు. మండలంలో ఎక్కడ పడితే అక్కడ ధాన్యం నిల్వలు ఉన్నాయని, కొంత మంది దళారులు ఏర్పడి రైతన్నకు మోసం చేస్తున్నారని సరైన పత్రాలు లేవనే నెపంతో 1100కు ధాన్యం అమ్మాలని కొంత మంది దళారులు ఒత్తిడి తెస్తున్నారు. అలాగే కొన్ని మిల్లులు తప్పుడు పత్రాలతో ధాన్యాన్ని ఒరిస్సా నుంచి తీసుకు వస్తున్నారని చెప్పారు. దీనిలో కంచిలి మండలంలో రైతుల ధాన్యం కుప్పలుగా పేరుకుపోతున్నాయని అన్నారు. వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ కృష్ణమూర్తికి అందజేశారు. కార్యక్రమంలో బంగారు కురయ్య, బుడ్డెపు కామేష్‌రెడ్డి, మాదిన రామారావు, బొడ్డ హరిబాబు, మర్రిపాటి పూర్ణ, బొడ్డు అప్పారావు, పిలక చినబాబు, గున్న జగ్గారావు, సిద్దు, పైల సూర్యనారాయణరెడ్డి, పైల పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ప్రభుత్వంలో అభివృద్ధి

కంచిలి, జనవరి 27 ప్రభాతవార్త

వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరుగుతుందని ఎంపిపి పైల దేవదాసురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కంచిలి మండలం తలతంపర పంచాయతీ లండపుట్టుగ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నాలుగు లక్షల వ్యయంతో 110 మీటర్ల సీసీ రోడ్డుకు ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, సర్పంచ్ జగబందు దోళాయి చేతుల మీదుగా జరిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ మృత్యుం జయం, సచివాలయం కన్వీనర్ మోహన్‌మజ్జి, సంతోష్‌కుమార్, గ్రామపెద్దలు,మ హిళలు పాల్గొన్నారు.


# యువగళం రాష్ట్రంలో ప్రభంజనం



కంచిలి, జనవరి 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుందని శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు, బుడ్డెపుకామేష్‌రెడ్డి, బంగారు కురయ్య పేర్కొన్నారు. శుక్రవారం మఠంకంచిలి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి లోకేష్ చేపట్టిన యాత్రకు శుభం కలగాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం తప్పదని చెప్పారు. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న యాత్రలకు, పాదయాత్రలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వణికిపోతున్నారని ఎలాగైనా అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో చీకటి జీఓలు తెస్తున్నారని అన్నారు. ఎన్ని చీకటి జీఓలు వచ్చినా తెలుగుదేశం ప్రభంజనాన్నిఅడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డ హరిబాబు, మర్రిపాటి పూర్ణ, బొడ్డు అప్పారావు, పిలక చినబాబు, గున్న జగ్గారావు, సిద్దు, పైల సూర్యనారాయణరెడ్డి, పైల పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పశువైద్యం అందుతుంది



కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త

డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ ద్వారా నాణ్యమైన పశువైద్యం అందుతుందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాల ఆవరణలో మొబైల్ వెటర్నరీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాహనం ద్వారా మన రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న పశుపోషకులకు సైతం ఇంటి వద్దనే సత్వర ఖచ్చితమైన మరియు నాణ్యమైన పశువైద్యం అందుతుందన్నారు. గతంలో నియోజకవర్గానికి ఒక వాహనాన్ని కేటాయించగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చొరవతో రెండు వాహనాలు అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నూక సత్యరాజు, జె.ఎస్.ఇ కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్‌రాజుభాయ్, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, అక్కయ్యవలస పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు, డిడి డాక్టర్ జయరాజు, ఎడి మంద లోకనాధం, కురుదు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, డాక్టర్ కె.అప్పలసూరి, తదితర మండలాలకు చెందిన పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# భారతదేశ దిక్సూచి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్:ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త



భారతదేశ దిక్సూచి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా కొత్తూరు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో కొత్తూరు విశ్రాంత ఎంఈఓ, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు తన తండ్రి ఆలోచనల మేరకు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి భర్త స్వర్గీయ రెడ్డి నాగభూషణరావు జ్ఞాపకార్థం ఆరున్నర అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి హాజరై మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, చదువుల రారాజు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశంలోనే అత్యున్నత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. ప్రధానంగా దేశంలో స్త్రీల హక్కులు రిజర్వేషన్లు కోసం పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మాత్రమేనని నొక్కి వక్కాణించారు. ప్రపంచంలో భారతదేశ రాజ్యాంగానికి ప్రత్యేక స్థానముండాలన్న ఆకాంక్షతో ప్రతినిత్యం కష్టించి పని చేసి దూరదృష్టితో ఆలోచించి నేటికి ఎవరి నుంచి ఎటువంటి విమర్శలు లేని రాజ్యాంగం తయారీలో ముఖ్య భూమిక పోషించిన ఘనత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కే దక్కుతుందని ఈ సందర్భంగా కొనియాడారు. ఆనాడు అంబేద్కర్ స్త్రీల కోసం పోరాడి తెచ్చిన ఫలితంలో భాగంగా నేడునేను మీ ఎమ్మెల్యేగా మీ ముందున్నానన్నారు. నాతో పాటు దేశంలో అన్ని రంగాల్లో ఎంతో మంది మహిళలు సముచిత స్థానంలో ఉన్నారంటే కేవలం అంబేద్కర్ చేసిన కృషి ఫలితమేనన్నారు. యావత్తు స్త్రీజాతి అంబేద్కర్‌ను ఎప్పటికీ మర్చిపోరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతకంటే ముందు పలువురు వక్తలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పారు. దీనిక కంటే ముందు ఎమ్మెల్యే రెడ్డి శాంతి భర్త స్వర్గీయ రెడ్డి నాగభూషన్ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి కార్యకర్తలు నడము ఆయనకు ఘన నివాళ్లు అర్పించారు. ఇంతటి మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన విశ్రాంత ఎంఈఓ జెడ్పీటిసి ప్రతినిధి, వైకాపా నేత కామక త్రినాధరావు మాస్టార్‌కు ఎమ్మెల్యే రెడ్డి శాంతితో పాటు పలువురు అభినందనలు తెలపడం విశేషం. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఏసిఎస్ ఛైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జెడ్పీటిసి కామక భాగ్యవతి, ఎఎంసి ఛైర్మన్ గోగుల మాధవి, సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, కుంచాల రత్నాలు, యర్లంకి ధర్మారావు, శేపాన అశోక్‌కుమార్, బోర సింహాద్రినాయుడు, సనపల కోటేశ్వరరావు, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గర్భాక రామారావు, బొడ్డేపల్లి రామకృష్ణ, తిర్లంగి కృష్ణమోహన్, వైకాపా నేతలు వరాహలింగంలతో పాటు కొత్తూరు తహశీల్దార్ పి.బాల, మండల పరిషత్ ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు, డిప్యూటీ తహశీల్దార్ కొప్పల బాలకృష్ణ, బొడ్డేపల్లి కృష్ణ, తహశీల్దార్ కార్యాలయ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వైకాపా నేతలు,పార్టీ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి 73 ఏళ్లు పూర్తి

కొత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త



మండలంలో అతిపెద్ద రెండో కూడలైన మెట్టూరులో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి నేటికి 73 ఏళ్లు పూర్తయ్యాయని అన్నారు. అనంతరం స్థానిక గ్రామ సర్పంచ్ ఎం.రుక్మిణమ్మ చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సక్రమమైన మార్గంలో వినియోగించుకోవాలని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగ గ్రంథకర్త అని అపర మేధావని అటువంటి మహోన్నత వ్యక్తుల అడుగుజాడల్లో ప్రతిఒక్కరు అడుగులు వేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ యం.చక్రపాణి, జెడ్‌పిహెచ్‌స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యం.మయూరిమణి, ఎస్‌సి మరియు ఎస్‌టి మండల కన్వీనర్ నౌపడ జగజీవనరావు అలికాన తిరుపతిరావు (ఆర్టీ), అలికాన లక్ష్మణదాసు, జి.దేవదాసులతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గురండి సర్పంచ్ చేతుల మీదుగా జాతీయ జెండా ఎగురవేత

కొత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని గురండి గ్రామంలో 74వ గణతంత్ర వేడుకల్లో భాగంగా స్థానిక సర్పంచ్ బోర సింహాద్రినాయుడు గ్రామస్తులు విద్యార్థుల సమక్షంలో ఘనంగా గణతంత్ర వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు గ్రామస్తులకు గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని చాటిచెప్పారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరించారు. వారి త్యాగ ఫలాలే మనకు శ్రీరామ రక్షన్నారు. కావున మనమంతా వారందరినీ స్మరించుకుని యేటా ఘన నివాలులు అర్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తొగిరి రవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యాకమిటీ ఛైర్మన్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమాలు

కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలం లకందిడ్డిగ్రామంలో ఏర్పాటు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ఎంత లబ్ధి చేకూరుతుంది అన్నది లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బమ్మిడిగణపతి స్వామి, జెఎస్‌సి కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, అక్కయ్యవలస సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు, కురుదు ఎంపిటిసి చుక్క లోకనాధం తదితరులు పాల్గొన్నారు.

# ఆటలు వలన మానసిక ఉల్లాసం




సోంపేట, జనవరి 27 ప్రభాతవార్త


మండలం గొల్లవూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభోత్సవం చేసిన సోంపేట ఎంపీపీ నిమ్మన దాసు. ఈ కార్యక్రమంలో దాసు మాట్లాడుతూ ఆటలు వలన శారీరక మానసిక ఉల్లాసం ఉంటుందని, ఈ ఆటలు వలన కూడా మనం ఉన్నతస్థాయికి ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో పాటు ఎంపిటీసీ ప్రతినిధి పిన్నింటి రేఖారావు, సర్పంచ్ పిన్నింటి ఈశ్వరరావు, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు రమేష్, ఉప్పలాం సర్పంచ్ బట్టి మాధవరావు, దున్న మాధవరావు, వెదుళ్ల జయరాం, పండు, కమిటీ మెంబర్స్, గ్రామపెద్దలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువగళం విజయవంతం కావాలని పూజలు

ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ కుప్పంలో యువగళం పేరుతో మొదలు పెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని తెలుగుదేశం నాయకులు గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4వేల కిలోమీటర్లు చేపడుతున్న పాదయాత్ర మొదటి రోజు సందర్భంగా సంఘీభావం తెలుపుతూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, కౌన్సిలర్ ఆశి లీలారాణి, తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్, సాడి సహదేవరెడ్డి, పత్రి తవిటయ్య, సుభాష్ రౌళో, జన్నెల సంతోష్, గిలాని, కృష్ణయ్య, కాళ్ల దిలీప్‌యాదవ్, బోర ప్రసాద్, కాళ్ల అర్జున్, సదానంద పండా, గణపతి, మోహన్, గోపి, జానకిరావు, లోహిదాసు, ఢిల్లీ, వైకుంఠరావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి స్కూల్‌లో పరీక్షాపే చర్చ

ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త

ఎంతోటూరు సత్యసాయి స్కూల్‌లో పరీక్షాపే చర్చ ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాన్ని విద్యార్థులకు వీడియో ద్వారా ప్రదర్శించారు. పరీక్షలపై భయాందోళన పోగొట్టాలని స్కూల్ ఛైర్మన్ సాహుకారి కృష్ణమూర్తి, బిజెపి పట్టణ కార్యదర్శి లక్ష్మి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కిరణ్‌కుమార్ లిమాయి, సాలిన ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

# లొద్దపుట్టిలో ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్

ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త



లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మాక్‌పార్లమెంట్ నిర్వహించారు. స్పీకర్‌గా పదవ తరగతి విద్యార్థిని ప్రవల్లిక, ప్రధానమంత్రిగా మనోజ్, రైల్వే మంత్రిగా అనూ, ఆర్థికమంత్రిగా నిఖిత, విదేశీ వ్యవహారాల మంత్రిగా వెన్నెల, సమాచార శాఖకు రంజిత్, తదితరులు వ్యవహరించారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా దీక్షిత, గిరిజ, ధనలక్ష్మి, యోగి, జ్యోతి, అఖిల వ్యవహరించారు. సోషల్ ఉపాధ్యాయులు పిల్లి మురళీధర్ పార్లమెంటు సభ నిర్వహణ తీరు తదితర అంశాలపై కళ్లకు కట్టే విధంగా ఆలోచింపజేసి ఆకట్టుకునే విధంగా సభను తీర్చిదిద్దారు. హెచ్‌ఎం తిరుమలరావు, ఉపాధ్యాయులు లక్ష్మిభాయి, హేమంతరావు, సబిత, ధర్మసాహు, సుధాకర్, వాహిని తదితరులు పాల్గొన్నారు

28-01Pg10exHMNWJQE:Layout 1 1/28/23 12:29 AM Page 1




# తొలి టి-20లో భారత్ ఓటమి



## 21 పరుగుల తేడాతో కివీస్ గెలుపు

## వాషింగ్టన్ సుందర్ ఒంటరిపోరాటం వృధా

**రాంచి:** న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన ఉత్సాహంతో ఉన్న టీమిండియా తొలి టి-20లో బోల్తాపడింది. సూర్యకుమార్‌యాదవ్, వాషింగ్టన్ సుందర్ మినహా ఏ ఒక్కరూ చెప్పుకోదగిన విధంగా ఆడలేకపోయారు. అటు బౌలర్లుకూడా భారీగా పరుగులు సమర్పించుకున్నారు. దీనితో కివీస్‌జట్టు చేతిలోభారత్ 21 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. 30 బంతుల్లో 59 పరుగులు చేసి న్యూజిలాండ్ విజయంలో కీలకపాత్రపోషించిన డారెల్ మిచెల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వచ్చాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 176 పరుగులు చేసింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆదిలోనే మూడు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. ఇషాన్‌కిషన్ నాలుగు పరుగులుచేసి ఐదు బంతుల్లోనే ఔట్ అయ్యాడు. రాహుల్‌త్రిపాఠి ఆరు బంతుల్లో ఒక్కరన్ తీయలేకపోయాడు. శుభమన్‌గిల్ ఆరుబంతుల్లో ఏడుపరుగులేచేసి పేలవప్రదర్శన చూపించాడు. తక్కువస్కోరుకే వీరంతా పెవిలియన్‌చేరారు. దీనితో భారత్ 3 ఓవర్లలో 15పరుగులకే మూడువికెట్లను నష్టపోయింది. అనంతరం క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్‌యాదవ్ తాను ఎదుర్కొన్న తొలిబంతినే బౌండరీ దాటించి తన ఉద్దేశం చాటిచెప్పాడు. తనదైన శైలిలో మైదానం నలువైపులా షాట్లు ఆడి భారత శిబిరంలో ఉత్సాహం నింపాడు. కెప్టెన్ హార్దిక్‌పాండ్యానుంచి ఆతడికి మంచి సహకారం అందింది. ఇద్దరూ కలిసి భారత ఇన్నింగ్స్ నిర్మించేపనిచేసారు. ఈ క్రమంలో సూర్యకుమార్‌యాదవ్ 34 బంతుల్లో 47 పరుగులు, ఆరుఫోర్లు రెండుసిక్స్‌లు చేసాడు. ఇదే ఊపులో భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించి ఇష్‌సోదీ బౌలింగ్‌లో ఫిన్ అలెన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌చేరాడు. తర్వాత కాసేపటికే హార్దిక్ పాండ్యా కూడా ఔట్ అయ్యాడు. 20బంతుల్లో 21 పరుగులు చేసి బ్రాస్‌వెల్ బౌలింగ్‌లో రిటర్న్‌క్యాచ్ ఇచ్చి ఔట్‌అయ్యాడు. చివరిలో యువఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ భారత శిబిరంలో ఆశలు రేపాడు. కేవలం 25 బంతుల్లోనే టి20ల్లో తొలి అర్థసెంచరీ నమోదుచేసాడు. అయితే అప్పటికే చేయాల్సిన పరుగులు ఎక్కువగా ఉండటం రన్‌రేట్‌పెరగడంతో ఆతడు పోరాడినా ఫలితం దక్కలేదు. చివరి ఓవర్‌లో భారత విజయానికి 33 పరుగులు కావాల్సి ఉండగా 11 పరుగులుమాత్రమే వచ్చాయి. అర్థసెంచరీ తర్వాత మరో మూడు బంతులు ఎదుర్కొన్న వాషింగ్టన్ సుందర్ అదనంగా పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరాడు. అటు బంతితోనూ రాణించిన వాషింగ్టన్ సుందర్ కీలక సమయంలో ఒకేఓవర్‌లో రెండు వికెట్లను పడగొట్టి కివీస్ జోరుకు కళ్లెంవేసాడు. నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 155పరుగులు చేసిన భారత్ 21పరుగుల తేడాతో ఓడిపోయింది. భారత బౌలర్ అర్షదీప్‌సింగ్ చివరి ఓవర్‌లో 27 పరుగులు సమర్పించుకున్నాడు. కివీస్ విజయంలో ఈపరుగులే కీలకమయ్యాయి. న్యూజిలాండ్ బౌలర్లలో బ్రాస్‌వెల్ రెండు, మిచెల్‌శాంట్నర్ రెండు, ఫెర్గుసన్ రెండు వికెట్లు తీయగా జాకోబ్, ఇష్‌సోదీలు తలోవికెట్ తీసారు. భారతబౌలర్లలో వాషింగ్టన్‌సుందర్ రెండు వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్ అర్షదీప్‌సింగ్, శివమ్‌మావి తలోవికెట్ తీసారు.





## ఇక్కడే మొదలు.. ఇదే నాకు వీడ్కోలు!

### చివరి గ్రాండ్‌స్లామ్ ఓటమి తర్వాత సానియా మీర్జా

**మెల్‌బోర్న్:** భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా తన చివరిగ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌నోటమితో ముగించింది. ఆస్ట్రేలియా ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్‌చేరిన సానియా తుదిమ్యాచ్‌లో మాత్రం ఓటమి పాలయింది. రోహన్ బోపన్నతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్స్‌చేరుకున్న సానియా బ్రెజిల్‌కు చెందిన లూసియా స్టెఫాని రఫెల్ మాటోస్ చేతిలో 6:7, 2:6 తేడాతో ఓటమి చవిచూసింది. తన కుమారుడు చూస్తుండగా చివరి గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ ఆడిన సానియా భావోద్వేగానికి లోనయింది. మెల్‌బోర్న్‌లోనే తన కెరీర్ ప్రారంభం అయిందన్న సానియా గ్రాండ్‌స్లామ్ కెరీర్‌ను ఇక్కడే ముగించానని సంతృప్తిని వ్యక్తంచేసింది. తన కొడుకు చూస్తుండగా గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడతానని తానెప్పుడూ ఊహించలేదంటూ హైదరాబాదీ టెన్నిస్‌ప్లేయర్‌ఉద్వేగానికి గురైంది. సానియా మాట్లాడిన విడియోను ఆస్ట్రేలియా ఓపెన్ ట్వీట్‌చేసింది. 18 ఏళ్లక్రితం మెల్‌బోర్న్‌లో సానియా తొలిసారి గ్రాండ్‌స్లామ్ బరిలోకి దిగింది. 2005లో జరిగిన ఆస్ట్రేలియా ఓపనెన్ సింగిల్స్ థర్డ్‌రౌండ్‌లో తాను సెరీనా విలియమ్స్‌చేతిలో ఓడిన అంశాన్ని సానియా గుర్తుచేసుకుంది. సానియాతో కలిసి ఆడటం తనకెంతో ప్రత్యేకమని రోహన్ బోపన్న తెలిపాడు. దురదృష్టవశాత్తూ మేం టైటిల్ గెలవలేకపోయాం కానీ భారత టెన్నిస్‌కు నువుచేసిన సేవలకు ధన్యవాదాలు అంటూ తన సహచరప్లేయర్‌కు బోపన్న వీడ్కోలుపలికాడు. ఆరవ ఏటనే టెన్నిస్ ప్రారంభించిన సానియా 2003లో వింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్ బాలికల డబుల్స్ టైటిల్‌ను గెలిచింది. 2004లో హైదరాబాద్ ఓపెన్ డబుల్స్ టైటిల్‌నునెగ్గింది. 2013లో ఆమె సింగిల్స్‌నుంచి రిటైర్ అయింది. 20 ఏళ్లపాటు టెన్నిస్ ఆడిన సినాయా ఇటీవలే టెన్నిస్‌కు పూర్తిగా రిటైర్మెంట్‌ప్రకటించింది. ఆస్ట్రేలియా ఓపెన్, దుబాయిఓపెన్ తర్వాత ఆటనుంచి తప్పుకుంటానని చెప్పింది. వచ్చేనెలలో దుబాయ్ ఓపెన్‌తర్వాత సానియా ఆటకుపూర్తిగా విరామం ప్రకటిస్తున్నది. సానియా కెరీర్‌లో ఆరు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు, 43 డబుల్స్‌టైటిళ్లు గెలిచింది. తొలిమిక్స్‌డ్ డబుల్స్ భాగస్వామి కూడా రోహన్ బోపన్న కావడం గమనార్హం. పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్‌మాలిక్‌ను సానియా వివాహమాడింది.

## ఇంటివాడయిన అక్షర్‌పటేల్



**ముంబయి:** భారత క్రికెటర్ అక్షర్‌పటేల్ ఇంటివాడయ్యాడు. వదోదరలో మేహా పటేల్‌ను పెళ్లాడాడు. వివాహంకోసమే అక్షర్ న్యూజిలాండ్ వన్డేసిరీస్‌కు దూరంగా ఉన్నాడు. తన పెళ్లికి సంబంధించిన ఫోటోలు విడియోలను పటేల్‌షేర్‌చేయలేదు. ఆతడి ఫ్యాన్స్‌మాత్రం ట్విట్టర్‌లో ఫోటోలు, విడియోలను షేర్‌చేసారు. మేహా డైటీషియన్ న్యూట్రీషియనిస్టుగా పనిచేస్తున్నారు. డిటీ మేహాపేరిట ఓ సొంతవెంచర్‌కూడా ప్రారంబించింది. అక్షర్‌మేహా చాలాకాలంగాస్నేహితులు ఇద్దరూ తర్వాతప్రేమలోపడ్డారు. 2022 జనవరి 20న అక్షర్ తన పుట్టినరోజున ఇద్దరి నిశ్చితార్థం జరిగింది. మేహా పటేల్‌పరంగాచూస్తే సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది. ఇన్‌స్టాలో రీల్స్‌పోస్టుచేయడమంటే ఇష్టం. ఆమె తన చేతిపై అక్ష్ అనే అక్షరాలు టాటూ వేయించుకున్నారు. శ్రీలంకతో ముగిసిన టి20 వన్డే సిరీస్‌లలో అక్షర్ అద్భుతంగా రాణించాడు. శ్రీలంకతో జరిగిన రెండో టి20లో సూర్యకంటే బాగా ఆడిన అక్షర్ 31 బంతుల్లో 65 పరుగులుచేసి జట్టును గెలిపించ ే యత్నంచేసాడు. సంగీత్‌ఫంక్షన్‌లో కూడా అక్షర్‌మేహా దంపతులు డ్యాన్స్‌చేయగా బంతిని బ్యాట్‌తోకొట్టినట్లు తర్వాత క్యాచ్ అందుకున్నట్లు అక్షర్ స్టెప్పులేసాడు. క్రికెటర్లు జయదేవ్ ఉనద్కత్, మహ్మద్‌కైఫ్ తదితరులు వీరి పెళ్లికి హాజరయ్యారు.

## పెళ్లయిన వెంటనే క్రికెట్‌పై రాహుల్ ఫోకస్!

**ముంబయి:** బాలివుడ్ తార అతియాశెట్టిని పెళ్లిచేసుకున్న క్రికెటర్ ఓపెనర్ కెఎల్‌రాహుల్ వెనువెంటనేక్రికెట్‌పై ఫోకస్ పెట్టేసాడు. ఫిబ్రవరిలో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుండటంతో ఇప్పటినుంచే జిమ్‌లో కసరత్తులు ప్రారంభించాడు. జిమ్‌లో చెమటచిందిస్తున్న విడియోను క్రికెటర్‌ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. పెళ్లికారణంగా న్యూజిలాండ్‌తోసిరీస్‌కు దూరం అయిన రాహుల్ ఫిబ్రవరి రెండున జట్టుతో కలుస్తున్నాడు. నాగ్‌పూర్‌వేదికగా భారత్‌ఆస్ట్రేలియామధ్య తొలిటెస్టుజరుగుతుంది. అంతకుముందు ముంబయిలో భారత క్రికెటర్లు సన్నాహక శిబిరం నిర్వహిస్తారు. ఈక్యాంప్‌లో రాహుల్ ఇతర క్రికెటర్లతోకలిసి రెడ్‌బాల్ క్రికెట్ ప్రాక్టీస్‌చేస్తాడు. సొంతగడ్డమీద పదినెలలక్రితమే టెస్టు మ్యాచ్ ఆడటంతో ఈ క్యాంప్ అత్యంత కీలకంగా మారింది. ప్రమాదానికిలోనయిన రిషబ్‌పంత్ బోర్డర్‌గావస్కర్ ట్రోఫీకి దూరం కావడంతో టెస్టుల్లోనూ రాహుల్ వికెట్‌కీపర్‌గా వ్యవహరించాల్సి రావచ్చు. బంగ్లాదేశ్ సిరీస్‌లో రాహుల్ బ్యాట్‌తోపెద్దగా రాణించలేదు. కానీ ఆసీస్‌తో టెస్టుసిరీస్‌లో రాహుల్ రాణించగలడని అభిమానులు ధీమాగా ఉన్నారు.



## కీలకపదవిలో బ్రియాన్‌లారా

**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ బ్రియాన్ లారాకు కీలకపదవి లభించింది. దశ దిశలేకుండా ఉన్న జట్టును గాడినపెట్టేందుకు లారాను పర్‌ఫార్మెన్స్ మెంటార్‌గా బాధ్యతలుఅప్పగించింది. కొన్నాళ్లుగా విండీస్ జట్టు ప్రదర్శన నాసిరకంగా తయారైంది. చిన్నజట్లచేతిలోనూ అనూహ్యంగా పరాజయాలు చవిచూస్తున్నది. విండీస్‌ను గాడినపెట్టేందుకే లారాను ఈ పదవికి ఎంపికచేసినట్లు క్రికెట్ వెస్టిండీస్‌ప్రకటించింది. మూడు ఫార్మాటకలలో జాతీయ జట్టు బోర్డు అకాడమీ కోసం పనిచేస్తాడు. వ్యూహాత్మక సలహాలతోపాటు గేమ్‌సెన్స్‌ను మెరుపరిచేందుకు ప్రధాన కోచ్‌లకు ఆతడు సాయం చేస్తాడు. ఆటగాళ్లు, కోచ్‌లతో గడిపానని, క్రికెట్ వెస్టిండీస్‌తో చర్చించానని, గేమ్‌పరంగా ఆటగాళ్లకు సహకరించగలని విశ్వసిస్తున్నట్లు తెలిపాడు.

## ఫైనల్స్‌కు చేరిన అండర్19 ఉమన్ ఇండియా!


### కివీస్ జట్టుపై 8 వికెట్లతేడాతో ఘనవిజయం



**న్యూఢిల్లీ:** భారత్ అమ్మాయిలు రికార్డు కొట్టేసారు. అండర్ 19 మహిళల టి20ప్రపంచకప్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లారు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలిసెమిఫైనల్‌లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అంతకుముందు ద్వైపాక్షిక సిరీస్‌లో కివీస్‌ను 5:0తో చిత్తుచేసిన భారత మహిళలు మెగా టోర్నీ నాకౌట్ మ్యాచ్‌లోనూ అదేజోరు చూపించారు. ఎనిమిది వికెట్ల తేడాతో 34 బంతులు మిగిలి ఉండగానే విజయంసాధించారు. ముందు బ్యాటింగ్ ప్రారంభించిన న్యూజిలాండ్ తొమ్మిది వికెట్లనష్టానికి 107 పరుగులు చేయగా భారత్ జట్టు లక్ష్యఛేదనలో రెండు వికెట్లనష్టానికి 110 పరుగులుచేసి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ముందుగా బౌలర్లు ప్రత్యర్థిని తక్కువస్కోరుకే పరిమితం చేయగా అద్భుత ఫామ్‌లో ఉన్న ఓపెనర్ శ్వేత అజయ్ అర్థసెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చింది. సెమీస్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ షఫాలీ వర్మ 10 పరుగులవద్దనేఔట్ అయింది. కానీ టోర్నీ ప్రారంభంనుంచి నిలకడగా రాణించిన శ్వేతా సంజయ్‌షెరావత్ 45 బంతుల్లో 61 పరుగులుచేసి నాటౌట్‌గానిలిచింది. విజయానికి 15 పరుగుల దూరంలో సౌమ్య ఔట్‌అయినా తెలుగు అమ్మాయి గొంగడి త్రిష ఐదుపరుగులతో కలిసి శ్వేత లాంఛనంగా మ్యాచ్‌ముగించింది. ఇక అమ్మాయిల అండర్19 టి20 ప్రపంచకప్ నిర్వహిస్తుండటం ఇదేతొలిసారి. కాగా ఈటోర్నీలో ఫైనల్‌చేరిన తొలిజట్టుగా టీమిండియా రికార్డుసాధించింది.

# 11 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

## సెన్సెక్స్, నిఫ్టీల భారీ పతనం



**ముంబై, జనవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. కీలక సూచీలు రెండు శాతానికిపైగా కుంగి ఇన్వెస్టర్లను కోలుకోలేని దెబ్బకొట్టాయి. క్రితం సెషన్‌లోనూ సూచీలు భారీ నష్టాలను చవిచూసిన విషయం విదితమే. రెండు రోజుల వరుస నష్టాలతో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.10లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అదానీ గ్రూప్ షేర్ల పతనం కూడా మార్కెట్లపై ప్రభావం చూపాయి. హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో అదానీ టోటల్ గ్యాస్ షేర్ 20శాతం వరకు క్షీణించింది. తర్వాత అదాని ఎంటర్‌ప్రైజెస్ 18శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 16శాతం వరకు నష్టపోయాయి. దీనికి బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు కూడా తోడయ్యాయి. చివరికి సెన్సెక్స్ 874.16 పాయింట్లు క్షీణించి 59,330.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 287.60 పాయింట్లు నష్టపోయి 17,604.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.49 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకు, కోటక్‌మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.


## విమాన ప్రయాణికులకు ఊరట..

**న్యూఢిల్లీ, జనవరి 27:** విమాన ప్రయాణికులు తరచుగా ఎదుర్కొనే సమస్య విమానాల రద్దు, టిక్కెట్ల రద్దు లాంటివి. అయితే ఇలాంటి వారు వీటి ప్రకారం బోర్డింగ్ తిరస్కరించబడినా లేక రద్దు, విమానాలు ఆలస్యం అయినప్పుడు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను సవరించబడ్డాయి. వీటి ప్రకారం ఇప్పుడు దేశీయ విమాన టిక్కెట్ల ధరలో గరిష్టంగా 75శాతం మొత్తాన్ని ప్రయాణికులకు రీయింబర్స్ చేయాలని విమానయాన సంస్థలను ఆదేశించింది. విదేశీ ప్రయాణాలు చేసేటప్పుడు ఇదే సమస్య ఎదురైతే డౌన్‌గ్రేడ్ చేయబడిన అంతర్జాతీయ ఫ్లైయర్‌లకోసం దూరాన్ని బట్టి రీయింబర్స్‌మెంట్ మొత్తం మారుతుందని డిజిసిఎ వెల్లడించింది. 1500 కిలోమీటర్లలోపు ప్రయాణించే విమానానికి 30శాతం, 1500-3000 కి.మీ మధ్య ప్రయాణించే విమానానికి 50 శాతం, 3500 కి.మీ కంటే ఎక్కువ ప్రయాణించే విమానాల విషయంలో 75 శాతం తిరిగి చెల్లించబడుతుందని డిజిసిఎ ప్రకటించింది. తాజాగా సవరించిన రూల్స్ ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తాయని తెలుస్తోంది. రిఫండ్ అమౌంట్ పన్నులతో సహా టిక్కెట్ ధర ఆధారంగా ఉంటుంది. ఇటీవల బెంగళూరు నుంచి గో ఫస్ట్ విమానం బోర్డింగ్ కోసం వేచి ఉన్న 50 మంది ప్రయాణికులను విడిచి వెళ్లిపోయింది. ఇలాంటి సందర్భంలో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతారు. అందుకే భారత పౌర విమానయాన రంగం పేలవమైన సేవలపై పరిశీలనలో ఉంది. ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) తాజా మార్గదర్శకాలను అందుబాటులోకి తెచ్చింది. విమాన ప్రయాణికుల కోసం డిజిసిఎ కొత్త నియమాలను తెస్తోంది.




## ఆతిథ్య రంగానికి ఇన్‌ఫ్రా హోదా

**ముంబై, జనవరి 27:** ఆతిథ్య రంగం తమకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీనివల్ల ఆర్‌బిఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లెండింగ్ నిబంధనల కింద దీర్ఘకాలానికి నిధులను పొందే వెసులుబాటు లభిస్తుందని పేర్కొంది. పర్యాటకం, హాస్పిటాలిటీకి పరిశ్రమ హోదాను పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించినప్పటికీ, కావాల్సిన ప్రోత్సాహకాలు, అధికారులు ఈ రంగానికి రావడం లేదని ఫెడరేషన్ ఆఫ్ హోటల్‌అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌హెచ్‌ఆర్‌ఎఐ) ఆవేదన వ్యక్తంచేసింది. ఆర్‌బిఐ నిబంధనల కింద దీర్ఘకాలిక రుణాలు పొందేందుకు పరిశ్రమకు భారత ప్రభుత్వం ద్వారా మౌలిక రంగం హోదా కావాలని ఎఫ్‌హెచ్‌ఆర్‌ఎఐ సెక్రటరీ జనరల్ జైసన్ చాకో పేర్కొన్నారు. దీనివల్ల నాణ్యమైన వసతి సదుపాయాల సరఫరా పెరుగుతుందని, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల డిమాండ్‌ను పెంచుతుందని చాకో అభిప్రాయపడ్డారు. పర్యాటకాన్ని జాతీయ ఏజెండాగా మార్చేందుకు రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో ఆతిథ్యాన్ని చేర్చాలని పరిశ్రమ కోరింది. దేశంలో ఆతిథ్య పరిశ్రమ సమగ్రాభివృద్ధికి వీలుగా ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు అమలుకుగాను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని అభిప్రాయపడింది. వచ్చే బడ్జెట్‌లో కనీస ప్రత్యామ్నాయ పన్ను విషయంలో 2023 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వెసులుబాటు కల్పించాలని పశ్చిమ భారత్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రదీప్ షెట్టీ డిమాండ్ చేశారు.



# వాణిజ్యం


## భారీ ఎత్తున ఎగిసి'పడిన' అదానీ

**ముంబై, జనవరి 27:** అమెరికా సంస్థ నివేదికతో గౌతమ్ అదానీ సంపద వేగంగా ఆవిరవుతోంది. గతంలో ప్రపంచ కుబేరుల్లో మూడోస్థానాన్ని అధిరోహించిన అదానీ తాజా పరిణామాలతో ఢమాలుమని కింది స్థానానికి దిగజారారు. 2023 భారత పారిశ్రామికవేత్తలకు అస్సలు కలిసిరావడం లేదని చెప్పుకోవచ్చు. హిండెన్‌బర్గ్ రిపోర్టు ప్రభావం అదానీ సంపదపై భారీగా పడిందని చెప్పుకోవాలి. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ కేవలం రెండు రోజుల్లో ఏకంగా రూ.2.37 లక్షల కోట్లు తగ్గింది. దీంతో ఆయన నికర విలువ డాలర్లలో 100.4 బిలియన్లకు చేరుకుంది. బిలియనీర్ బిజినెస్‌మెన్ అదానీ సంపద తగ్గటంతో ఆయన ఫోర్బ్స్ రియల్ టైమ్ జాబితా ప్రకారం ఏడో స్థానానికి దిగజారారు. దీనికి ముందు ఐదవ స్థానంలో అమెరికా ఇన్వెస్టర్ వారెన్ బఫెట్, ఆరవ స్థానంలో బిల్ గేట్స్ ఉన్నారు. ఇక ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ 83.1 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానానికి పరిమితమయ్యారు. టాప్ బిలియనీర్ల జాబితాలో మార్పుల తర్వాత ఫ్రెంచ్ బిలియనీర్ బెర్నార్డ్ ఆర్నల్ట్ 215 బిలియన్ డాలర్ల సంపదతో అగ్రస్థానంలో నిలిచారు. ఇక టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ఈ జాబితాలో రెండో స్థానంలో నిలుస్తూ 170.1 బిలియన్ డాలర్ల సంపదను కలిగి ఉన్నారు. ఇక మూడోస్థానంలో అమెజాన్ సహవ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 122.4 బిలియన్ డాలర్ల సంపదతో మూడో స్థానంలో నిలిచారు. రెండు రోజులు గడచినప్పటికీ అదానీ షేర్ల విక్రయాల వెల్లువ అసలు తగ్గలేదు. ఈ రోజు కూడా రెండంక్కెల్లో అదానీ స్టాక్స్ నష్టాన్ని నమోదు చేశాయి. గ్రూప్ కంపెనీలైన ఎసిసి సిమెంట్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ విల్మర్, అంబుజా సిమెంట్స్ కంపెనీల షేర్లు అత్యధికంగా 20 శాతం వరకు నష్టపోయాయి. కొన్ని కంపెనీలు సర్క్యూట్ బేకర్లను తాకాయి. అదానీ కంపెనీలపై రీసెర్చ్ సంస్థ హిండెన్ బెర్గ్ ఇచ్చిన రిపోర్టును సెబి స్టడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. రిపోర్టులో ఇచ్చిన వివరాలు అదానీ గ్రూప్ ఆఫ్ షోర్ ఫండ్స్ బదలాయింపు వ్యవహారాల దర్యాప్తులో వినియోగించుకోవచ్చని తెలుస్తోంది. ఇటీవల అదానీ గ్రూప్ చేస్తున్న డీల్స్ వ్యవహారాలను మార్కెట్ రెగ్యులేటరీ చాలా నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది.




## ఎఫ్‌అండ్‌ఒలో రిటైలర్లకు నష్టాలే

**న్యూఢిల్లీ, జనవరి 27:** గత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్లు చేపట్టిన ఈక్విటీ డెరివేటివ్ (ఎఫ్‌అండ్‌ఒ) లావాదేవీలలో 89శాతం మందికి నష్టాలే మిగిలినట్లు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థసెబి నివేదిక తాజాగా వెల్లడించింది. ప్రతీ 10 మంది రిటైల్ ఇన్వెస్టర్లలో 9మంది ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ లావాదేవీలలో నష్టపోయినట్లు పేర్కొంది. దీంతో అటు స్టాక్ ఎక్ఛేంజీలు, ఇటు బ్రోకర్లు అదనపు రిస్కులపై సమాచారాన్ని అందించేలా త్వరలో మార్గదర్శకాలు జారీచేయనున్నట్లు తెలియచేసింది. 2019-22 మధ్యకాలంలో టాప్-10 స్టాక్ బ్రోకర్ల వద్ద నమోదైన రిటైల్ ఇన్వెస్టర్ల గతేడాది ఎఫ్‌అండ్‌ఒ టర్నోవర్ ఆధారంగా అధ్యయనం చేపట్టింది. మొత్తం రిటైల్ క్లయింట్ల టర్నోవర్‌లో ఇది 67శాతం వాటా కాగా, 89 శాతం మందికి నష్టాలే మిగిలినట్లు వెల్లడించింది. అంటే ప్రతీ 10 మందిలో 9 మంది ఎఫ్‌అండ్‌ఒ లావాదేవీల ద్వారా సగటున రూ.1.1 లక్షలు నష్టపోయినట్లు తెలియచేసింది. 90శాతం యాక్టివ్ ట్రేడర్లను పరిగణిస్తే ఈ నష్టం రూ.1.25 లక్షలుగా నమోదైనట్లు వెల్లడించింది. వెరసి డెరివేటివ్ విభాగంలో 11శాతం మంది రిటైలర్లు మాత్రమే లాభాలు ఆర్జించారు. సగటున రూ.1.5 లక్షల లాభం నమోదైంది.




## ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌దే మార్కెట్!

**న్యూఢిల్లీ, జనవరి 27:** గతేడాది దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో అమ్మకాలు 9శాతం క్షీణించాయని పరిశోధనా సంస్థ కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ వెల్లడించింది. ముఖ్యంగా ప్రీమియం స్మార్ట్‌ఫోన్ విభాగం విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంట్రీ-లెవల్ విభాగంలో గిరాకీ దెబ్బతిన్నది. సగటు అమ్మకపు ధర పెరుగుదలతో పాటు ప్రీమియం స్మార్ట్‌ఫక్షన్ విభాం రెండంకెల వాటాను కైవసం చేసుకోవడంతో 2022లో మొత్తం 15.2 కోట్ల యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. 2020లో కరోనా మహమ్మారి కారణంగా ఈ యేడాది క్షీణతను చూసిన స్మార్ట్‌ఫోన్ పరిశ్రమ గతేడాది రెండవసారి అమ్మకాలు పడిపోయాయి. ఇక గతేడాది మొత్తానికి 20శాతం వాటాతో షావోమీ 20శాతం వాటాతోమొదటిస్థానంలో ఉండగా, శాంసంగ్ 19 శాతంతో రెండోస్థానం, వీవో 16శాతంతో మూడోస్థానంలో ఉన్నాయి. అయితే అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో మాత్రం శాంసంగ్ 20శాతం వాటాతో అగ్రస్థానంలో నిలవగా, వీవో 18శాతంతో రెండవ స్థానం, షావోమీ 18శాతం వాటాతో మూడో స్థానంలో ఉన్నాయి. అమ్మకాలు తగ్గినప్పటికీ, ప్రీమియం విభాగంలో ఆపిల్ సంస్థ 2021లో 4వ స్థానం నుంచి గతేడాది రెండోస్థానానికి చేరుకుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.